జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

https://prajapalana.com/epaper.php



చదవండి... చదివించండి... చందాదారులుగా చేరండి...

జాతీయ తెలుగు దినపత్రిక

ప్రజాపాలన

న్యూస్ ఈజ్ రైట్

6-2-29/3/12, 3వ అంతస్థు,
దౌలత్ ప్లాజా, లక్డీకాపూల్, హైదరాబాద్ - 004

వివరాలకు సంప్రదించండి : 8886022523



సంపుటి 14 సంచిక 333 విశాఖపట్నం బుధవారం 18 ఆగష్టు 2021 8 పేజీలు వెల : 5.00


### ప్రభుత్వాస్పత్రుల్లో 90 రోజుల్లోగా..

# రిక్రూట్‌మెంట్ పూర్తి చేయాలి: జగన్



తాడేపల్లి,ఆగష్టు 17, ప్రజాపాలన ప్రతినిధి: స్కూళ్లల్లో కోవిడ్ ప్రోటోకాల్స్ పాటించేలా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. ఎవరికైనా కరోనా లక్షణాలు కనిపిస్తే వెంటనే పరీక్షలు చేయాలని సూచించారు. సీఎం వైఎస్ జగన్ మంగళవారం కోవిడ్ నివారణ చర్యలపై తాడేపల్లి క్యాంప్ కార్యాలయంలో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. వ్యాక్సినేషన్‌లో గ్రామ, వార్డు సచివాలయాన్ని యూనిట్‌గా తీసుకోవాలని తెలిపారు. ప్రాధాన్యతా క్రమంలో వ్యాక్సిన్ వేసుకుంటూ వెళ్లాలని సూచించారు.

ఈ సందర్భంగా సీఎం వైఎస్ జగన్ ఏమన్నారంటే..

స్కూళ్లు తెరిచినందున అక్కడ కోవిడ్ ప్రోటోకాల్స్ సమర్థవంతంగా పాటించేలా చర్యలు తీసుకోవాలి.. అధికారులకు స్పష్టం చేసిన సీఎం జగన్

వైద్య ఆరోగ్య శాఖ మార్గదర్శకాలను పాటించేలా అధికారులు దృష్టిపెట్టాలన్న సీఎం

దీనిపై ఆరోగ్యశాఖ అధికారులు ప్రత్యేక శ్రద్ధ పెట్టాలన్న సీఎం

మాస్క్‌లు ధరించేలా, భౌతిక దూరం పాటించేలా చర్యలు తీసుకోవాలన్న సీఎం

స్కూళ్లలో టెస్టింగ్‌కు కూడా చర్యలు తీసుకోవాలన్న సీఎం

ఒకవేళ ఎవరికైనా లక్షణాలు కనిపిస్తే వెంటనే పరీక్షలు చేసేలా చూడాలన్న సీఎం

**థర్డ్‌వేవ్ నేపథ్యంలో ముందస్తుగా తీసుకోవాల్సిన చర్యలపైనా సీఎం సమీక్ష**

వ్యాక్సినేషన్‌లో గ్రామ, వార్డు సచివాలయాన్ని ఒక యూనిట్‌గా తీసుకోవాలన్న సీఎం

ప్రాధాన్యతా క్రమంలో వ్యాక్సిన్ ఇచ్చుకుంటూ వెళ్లాలన్న సీఎం

ఉదయం 6 గంటలనుంచి రాత్రి 11 గంటలవరకూ కర్ఫ్యూ సడలింపులు

తెల్లవారు జామున పెళ్లిళ్లు ఉంటే... ముందస్తుగా అనుమతి తీసుకోవాలి

పెళ్లిళ్లలో 150 మందికే అనుమతి

కోవిడ్ ప్రోటోకాల్స్ పాటించేలా అధికారులు స్వయంగా పర్యవేక్షించాలన్న సీఎం

ఉల్లంఘించేవారిపై చర్యలు తీసుకోవాలని సీఎం ఆదేశం

కోవిడ్ నివారణ, నియంత్రణ చర్యలతో పాటు వ్యాక్సినేషన్ పై సీఎంకు వివరాలందించిన అధికారులు

యాక్టివ్ కేసులు 17,218

రికవరీ రేటు 98.45 శాతం

పాజిటివిటీ రేటు 1.94 శాతం

3 శాతం కంటే తక్కువ పాజిటివిటీ రేటు నమోదైన జిల్లాలు 10

3 నుంచి 6 శాతంలోపు పాజిటివిటీ నమోదైన జిల్లాలు 3

నెట్‌వర్క్ ఆస్పత్రుల్లో ఆరోగ్యశ్రీ కింద చికిత్స పొందుతున్న బెడ్లు 93.98శాతం

ప్రైవేటు ఆస్పత్రుల్లో ఆరోగ్యశ్రీ కింద చికిత్స (మిగతా 2లో..)

# మోదీ కీలక సమావేశం



న్యూఢిల్లీ,ఆగష్టు 17, ప్రజాపాలన ప్రతినిధి: ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ మంగళవారం భద్రతా వ్యవహారాలపై కేబినెట్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఆఫ్ఘనిస్థాన్ ప్రభుత్వాన్ని తాలిబన్లు స్వాధీనం చేసుకున్న నేపథ్యంలో అక్కడి పరిస్థితులపై చర్చించారు. ఈ సమావేశంలో కేంద్ర హోం మంత్రి అమిత్ షా, జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్, రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్, విదేశాంగ శాఖ కార్యదర్శి హర్షవర్ధన్ శృంగ్ల సహా సీనియర్ మంత్రులు, ఉన్నతాధికారులు, ఆఫ్ఘనిస్థాన్‌లో భారత రాయబారి రుద్రేంద్ర టాండన్ పాల్గొన్నారు. ఆఫ్ఘనిస్థాన్ ప్రభుత్వాన్ని తాలిబన్లు స్వాధీనం చేసుకోవడంతో అక్కడి భారతీయులను అత్యవసరంగా మన దేశానికి రప్పించిన సంగతి తెలిసిందే. రుద్రేంద్ర టాండన్ కూడా కాబూల్ నుంచి వచ్చి, ప్రధాని మోదీ నివాసంలో జరిగిన భద్రతా వ్యవహారాలపై కేబినెట్ కమిటీ సమావేశంలో పాల్గొన్నారు. ఇదిలావుండగా, కాబూల్ నుంచి భారతీయులను రప్పించడానికి తీసుకుంటున్న అన్ని చర్యలను ప్రధాని మోదీ సోమవారం రాత్రి వరకు నిరంతరం సమీక్షించారు. కాబూల్‌లోని ఇండియన్ ఎంబసీ సిబ్బందితో విమానం బయల్దేరే వరకు మోదీ నిరంతరం సమీక్షించారు. గుజరాత్‌లోని జామ్‌నగర్‌లో భోజనం ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. వీరు ప్రయాణించిన విమానం జామ్‌నగర్‌లో కాసేపు ఆగి, న్యూఢిల్లీకి మంగళవారం ఉదయం చేరుకుంది.



## ఆ కేసులను జగన్ నీరు గార్చారు: లోకేష్

కర్నూలు,ఆగష్టు 17, ప్రజాపాలన ప్రతినిధి: గతంలో అయేశా కేసును వైఎస్సార్, ప్రస్తుతం హాజీరాభీ కేసును సీఎం జగన్ నీరుగార్చారని తెలుగుదేశం జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ మండిపడ్డారు. మంగళవారం లోకేష్ కర్నూలులో పర్యటించారు. ఈసందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. హాజీరాభీ హత్యకు గురై ఏడాది అయిందని వైసీపీ ప్రభుత్వం ఇప్పుడు ఏమీ చేస్తుందని ప్రశ్నించారు. హాజీరాభీ కుటుంబానికి పదిలక్షలు ఇచ్చి ప్రభుత్వం చేతులు దులుపుకోవాలని చూస్తుందన్నారు. వైసీపీ అధికారంలోకి వచ్చాక ఐదు వందల మంది మహిళలపై దాడులు జరిగాయన్నారు.

(మిగతా 2లో..)

## లోకేష్ విచక్షణ కోల్పోయి మాట్లాడుతున్నారు: మంత్రి అవంతి



విశాఖపట్నం,ఆగష్టు 17, ప్రజాపాలన ప్రతినిధి: గుంటూరులో విద్యార్థిని రమ్య హత్యను పనిలేని టీడీపీ నాయకులు రాజకీయం చేస్తున్నారని మంత్రి అవంతి శ్రీనివాసరావు మండిపడ్డారు. లోకేష్ బరువుతో పాటు విచక్షణ కోల్పోయారని ఎద్దేవా చేశారు. గ్రామస్థాయి నాయకులు కంటే లోకేష్ భాష అధ్వానంగా ఉందని దుయ్యబట్టారు. సీఎం వైఎస్ జగన్‌పై వ్యక్తిగత దూషణలకు లోకేష్ దిగడం సరికాదన్నారు. పోలీసు స్టేషన్ నుంచి విడుదలైన లోకేష్ ఏదో విజయం సాధించినట్టు ప్రవర్తించడం అతని అవివేకమని విమర్శించారు. దళితుల గురించి మాట్లాడే నైతిక హక్కు టీడీపీ నేతలకు లేదని ధ్వజమెత్తారు. విద్యార్థిని రమ్య హత్య బాధాకరమని, అపదలో ఉన్న యువతులు దిశ యాప్ వినియోగించుకోవాలని మంత్రి అవంతి సూచించారు. తమ ప్రభుత్వ హయాంలో యువతులు, మహిళల హక్కులు భంగం కలిగిస్తే సీఎం వైఎస్ జగన్ ఉపేక్షించరని గుర్తుచేశారు. పోలీసులు సకాలంలో నిందితుడ్ని అరెస్ట్ చేశారని తెలిపారు. సీఎం జగన్ రమ్య తల్లిదండ్రులకు బాసటగా నిలిచే క్రమంలో ఆర్థిక సహాయం అందించారని తెలిపారు.

## మహిళల రక్షణే మా ప్రథమ కర్తవ్యం: సుచరిత



అమరావతి,ఆగష్టు 17, ప్రజాపాలన ప్రతినిధి: మహిళల రక్షణే మా ప్రథమ కర్తవ్యమని హోంమంత్రి సుచరిత అన్నారు. మంగళవారం ఆమె మీడియా సమావేశంలో మాట్లాడుతూ, మహిళల భద్రతపై తక్షణం చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. దిశ చట్టాన్ని ఇతర రాష్ట్రాలు ఆదర్శంగా తీసుకున్నాయన్నారు. దిశ చట్టం కఠినంగా అమలు చేస్తున్నామని.. దిశ చట్టం కింద 7 రోజుల్లోనే ఛార్జ్‌షీట్ నమోదు చేస్తున్నామని తెలిపారు. 1645 కేసులపై ఏడు రోజుల్లో ఛార్జ్‌షీట్ దాఖలు చేశామని వెల్లడించారు. రమ్య హత్య కేసు నిందితుడిని గంటల వ్యవధిలో అరెస్ట్ చేశామన్నారు. ఆసుపత్రి వద్ద లోకేష్ వ్యవహరించిన తీరు సరికాదన్నారు. సీఎం జగన్ మానవత్వంతో బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం చేశారన్నారు. "చంద్రబాబు పాలనలో మహిళలపై ఎన్నో దాడులు జరిగాయి. ఎమ్మార్వో వనజాక్షి, రిషితేశ్వరికి ఎలాంటి భద్రత కల్పించారో చూశాం. గతంతో పోలిస్తే నాలుగు రెట్లు మహిళలపై అఘాయిత్యాలు తగ్గాయి. సీఎం జగన్ పాలనలో మహిళలకు భరోసా ఏర్పడింది. సీఎం జగన్ పాలనలో దళితులు గౌరవం పొందుతున్నారని" హోంమంత్రి సుచరిత అన్నారు.

## కొనసాగుతున్న అల్పపీడనం.. ఏపీలో భారీ వర్షాలు



విశాఖపట్నం,ఆగష్టు 17, ప్రజాపాలన ప్రతినిధి: : పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో అల్పపీడనం కొనసాగుతోంది. దీనికి అనుబంధంగా ఉపరితల ఆవర్తనం కొనసాగుతుంది. సముద్రమట్టనికి 7.6 కి.మీ ఎత్తులో కొనసాగుతోంది. అల్ప పీడనం ప్రభావంతో ఉత్తర కోస్తా, దక్షిణ కోస్తా, రాయల సీమలో వర్షాలు కురిసే అవకాశం అవకాశముందని వాతావ రణ కేంద్రం తెలిపింది. విజయనగరం, శ్రీకాకుళం, విశాఖ, తూర్పుగోదావరి, కర్నూలు జిల్లాల్లో కొన్ని చోట్ల భారీ వర్షాలు కురిసే అవకాశముందని విశాఖ వాతావరణ కేంద్రం వెల్లడించింది.




www.snehaclub.org
www.snehanews.com
www.ambedkartv.org
www.ambedkarrajaneethi.com

## స్నేహా గ్రూప్ ఆఫ్ ఆర్గనైజేషన్స్

మిత్రులారా !

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీ ఆర్ అంబేడ్కర్ గారి 1956 మార్చ్ 18 నాటి ఆగ్రా ప్రసంగం మరియు ఎకనమిక్ విజన్ స్ఫూర్తి తో, వారి ఆశయాల సాధనకు తన వంతు బాధ్యతగా 2001 లో డాక్టర్ కటికల శివ భాగ్యారావు IRS గారు ప్రభుత్వ ఉద్యోగం చేస్తూనే తన పే బ్యాక్ టు సొసైటీ దృక్పథంతో స్నేహా క్లబ్ ను మొదలు పెట్టి రెండు రాష్ట్రాల్లో ఉన్న సుమారు 2 లక్షల మంది బహుజనులు ఆచరణాత్మక అంబేడ్కరిజం వైపు నడిచే విధంగా ఉత్సాహపరిచారు. ఈ 20 సంవత్సరాల్లో సుమారు12 కోట్ల విరాళాలతో 17 లక్షల మందికి ప్రత్యక్షంగా విద్యాభివృద్ధికి సహాయ పడి 3 వేల మంది ఉద్యోగాలు పొందేలా కృషి చేసింది. 2001లో స్నేహా క్లబ్ తో మొదలై 2020 వరకు 16 సంస్థలు గా ఎదిగి పారదర్శకంగా దిగ్విజయంగా నడుస్తున్నాయి. బహుజనులఅభివృద్దే అంబేడ్కరిజం. అంబేడ్కరిజాన్ని కాంక్షించే ప్రతి ఒక్కరూ ఈ దిగువ తెలిపిన సంస్థల్లో స్వచ్ఛందంగా సభ్యులుగా గానీ సపోర్టర్స్ గా గానీ చేరడానికి ఇదే మా ఆహ్వానం.

1. స్నేహా క్లబ్: మనల్ని మనం గౌరవించుకుంటూ ఏ ఇతర కులాన్ని గానీ, మతాన్ని గానీ, వ్యక్తిని గానీ అగౌరవ పరచకుండా /కించపరచకుండా డాక్టర్ బీ ఆర్ అంబేడ్కర్ గారు చెప్పిన పే బ్యాక్ టు సొసైటీ కి కృషి చేయడం.
2. స్నేహా మ్యారేజ్ బ్యూరో: మానవ సంబంధాలు ఆర్థిక సంబంధాల మీదే ఆధారపడుతున్న ఈ సమాజంలో తక్కువ ఖర్చుతో స్నేహా సభ్యులకు మరియు ఇతరులకు వివాహ సంబంధ బాంధవ్యాలను పరిచయం చేయడం. వివాహం నిశ్చయము అయ్యాక ఆయా కుటుంబాలు హాస్టల్ విద్యార్థులకు / పేద విద్యార్థులకు పుస్తకాలు గానీ, మంచి ఆహారాన్ని అందించేలా చూడడం.
3. స్నేహా వాణి: స్నేహా క్లబ్ నిర్వహించే సేవా కార్యక్రమాలను మరియు సభ్యులకు సంబంధించిన కవితలు, గేయాలు ప్రచురించి సాహిత్యం వైపు, సేవ వైపు ప్రోత్సహించడం కోసం ప్రారంభించిన తెలుగు మాసపత్రిక.
4. స్నేహా మ్యాక్స్: ప్రజల నుంచి అధిక వడ్డీకి అంటే 12 % నుండి 16% వరకు డిపాజిట్లు సేకరించి పేద ప్రజలకు అదే వడ్డీ రేటుతో అప్పులు ఇచ్చి వారి ఆర్థిక అభివృద్ధికి సహకరించడం.
5. స్నేహా స్ఫూర్తి చిట్ ఫండ్స్ : సభ్యులకు ఇచ్చే లాభాలను సభ్యులకు ఇస్తూ కంపెనీకి వచ్చే లాభాలను సేవా కార్యక్రమాలకు వాడుతున్న ప్రపంచ ఏకైక సంస్థ.
6. స్నేహా టీవీ : వికేంద్రీకరణ పద్ధతిలో ప్రతి ఒక్కరినీ మీడియా అధిపతులుగా చేసి ప్రజల పక్షాన నిలుస్తున్న ఏకైక టీవీ ఛానల్.
7. ప్రజాపాలన: విలేకరులను ఆయా ప్రాంతాలలో వికేంద్రీకరణ పద్ధతిలో పత్రికాధిపతులుగా చేయాలనే సంకల్పంతో ప్రారంభించిన తెలుగు దిన పత్రిక.
8. అంబేడ్కర్ టీవీ ( మాస్టర్ కీ టీవీ ఛానల్) : ప్రపంచంలో మొట్టమొదటి సారిగ వికేంద్రీకరణ పద్ధతిలో ప్రత్యేకంగా బహుజనుల సమస్యల మీద ఏర్పాటు చేస్తూ ప్రతి బహుజనుడిని భాగస్వామిని చేస్తున్న ఏకైక మీడియా సంస్థ.
9. రైతు ఉత్పత్తి సంస్థ ( ఫార్మర్స్ ప్రొడక్ట్స్ కంపెనీ): చిన్న, సన్నకారు రైతులయిన బహుజనులకు నాణ్యమైన విత్తనాలను, ఎరువులను సరసమైన ధరలకే అందించి వారి ఉత్పత్తులను గిట్టుబాటు ధరలకే అందేలా చేయడం.
10. మెర్కాన్ ఇండియా: సభ్యులందరికి డిస్కౌంట్ ధరలకే మెడిసిన్స్, ఇతర వైద్య సేవలను వారి ఇంటివద్దకే ( డోర్ స్టెప్ ) అందించడం.
11. 9స్టార్ ప్రొడక్ట్స్: నాణ్యమైన పచ్చళ్ళు మరియు ఇతర ఆహార ఉత్పత్తులను ఆన్ లైన్ లో బుక్ చేసుకుంటే సరసమైన ధరలకే అందించబడును.
12. మై డాక్టర్ ఛాయిస్: తెలుగు రాష్ట్రాలలో గల డాక్టర్లను అందరినీ వారి వారి విభాగాల వారిగా ఆయా ప్రాంతాల వారిగా డాక్టర్స్ వివరాలను వెబ్ సైట్ లో పొందుపరచడం.
13. స్నేహా హౌసింగ్: సభ్యులందరికీ మార్కెట్ ధరకంటే తక్కువ ధరకే ఇళ్లను (హౌసెస్) , ఇళ్ల స్థలాల ( హౌసింగ్ ప్లాట్స్)ను అందించడం.
14. అంబేడ్కర్ రాజనీతి మూవ్ మెంట్: బహుజన సమస్యలను డిమాండ్స్ రూపంలో మండల, అసెంబ్లీ, జిల్లా స్థాయిల్లో చర్చా కార్యక్రమాలు నిర్వహించి బహుజనుల్లో అవగాహన కల్పించడం. ఈ డిమాండ్స్ ను ఒప్పుకునే వారిని సభ్యులుగా చేర్చుకుని డిమాండ్స్ సాధన కోసం ప్రభుత్వం మీద ప్రెజర్ గ్రూప్‌గా తయారు కావడం.
15. బహుజన బిజినెస్ పేజెస్ (ఎల్లో పేజెస్): బహుజన సాహిత్యం మీద రచయితలు రాసిన, ముద్రించిన పుస్తకాలు, బహుజనులు తయారు చేసిన వస్తువులు, బహుజనుల హీరోల , బహుజన డాక్టర్స్, లాయర్స్, బిల్డర్స్, ఆర్కిటెక్ట్, ఆర్టిస్ట్స్ సేవల వివరాలు, ఎన్జీవోలు, ప్రభుత్వ జీవో లు తదితర అంశాలను వెబ్ సైట్ లో పొందుపరచడం.
16. బహుజన బజార్: బహుజన సాహిత్యాన్ని కోరుకునే ప్రతి ఒక్కరికి వారి ఇంటికే చేర్చాలనే సంకల్పంతో అమెజాన్, ఫ్లిప్ కార్ట్ లాగా బహుజన సాహిత్యాన్ని ఆన్ లైన్ లో బుక్ చేసుకుంటే వారికి చేర్చడం. అదే విధంగా బహుజనులు తయారు చేసే ప్రొడక్ట్స్ ను బహుజనులు సపోర్ట్ చేసుకుంటే బహుజన వ్యాపారుల అభివృద్ధితో పాటు బహుజనుల ఐక్యత దేశాభివృద్ధి సాధించవచ్చు.

స్నేహా గ్రూప్ ఆఫ్ ఆర్గనైజేషన్స్

www.bahujanabusinesspages.com www.bahujanabazar.in

## ప్రభుత్వాస్పత్రుల్లో 90 రోజుల్లోగా..

# రిక్రూట్‌మెంట్ పూర్తి చేయాలి: జగన్

(మొదటిపేజీ తరువాయి)

పొందుతున్న బెడ్లు 74.82 శాతం

104 కాల్ సెంటర్‌కు వచ్చిన ఇన్ కమింగ్ కాల్స్ 571

**థర్డ్ వేవ్ సన్నద్ధత**

అందుబాటులో ఉన్న ఆక్సిజన్ కాన్సంట్రేటర్స్ 20,464

డి టైప్ ఆక్సిజన్ సిలిండర్లు 27,311

ఆగష్టు నెలాఖరునాటికి 104 చోట్ల ఆక్సిజన్ జనరేషన్ (పీఎస్ఏ) ప్లాంట్లు ఏర్పాటు పూర్తి

మరో 36 చోట్ల సెప్టెంబరు రెండోవారానికి పూర్తి చేయనున్నట్లు తెలిపిన అధికారులు

**వ్యాక్సినేషన్**

మొత్తం వాక్సినేషన్ తీసుకున్నవారు 1,82,00,284

సింగిల్ డోసు వ్యాక్సిన్ తీసుకున్నవారు 1,15,98,720

రెండు డోసుల వ్యాక్సిన్ పూర్తయిన వారు 66,01,563

ఉపయోగించిన మొత్తం వ్యాక్సిన్ 2,48,01,847 డోసులు

**ఔషధ నియంత్రణశాఖపైనా సీఎం సమీక్ష**

సమర్థవంతమైన ఔషధ నియంత్రణ, పరిపాలన కోసం వెబ్‌సైట్

ఔషధాల నాణ్యత, ప్రమాణాలను పాటించేలా చేయడంలో దోహదకారిగా కంప్యూటర్ ఎయిడెడ్ సెలక్షన్ ఆఫ్ ఇన్స్పెక్షన్ %--% 'సీఏఎస్ఐ' పేరిట నూతన వెబ్‌సైట్

వెబ్‌సైట్‌లోని అంశాలను సీఎంకు వివరించిన అధికారులు

తయారీ సంస్థలనుంచి రిటైల్ దుకాణాల వరకూ కూడా దీని పరిధిలోకి వస్తాయన్న అధికారులు

టెలిఫోన్, వాట్సాప్, మెయిల్.. ఇతరత్రా మార్గాల ద్వారా కూడా ఫిర్యాదులను స్వీకరిస్తామన్న అధికారులు

తనిఖీల్లో పారదర్శకత, నాణ్యత, నిరంతర ఫాలోఅప్ కోసమే కొత్త వెబ్‌సైట్ అని తెలిసిన అధికారులు

డ్రగ్స్ తనిఖీల్లో గుర్తించిన అంశాలపై ఫాలో అప్ ఉండాలన్న సీఎం

నిర్దేశిత సమయంలోగా ఇచ్చిన సూచనలు, ఆదేశాలను అమలు చేశారా లేదా అన్నదానిపై నిర్ణీత కాలం తర్వాత మళ్లీ తనిఖీలు చేయాలన్న సీఎం

వెబ్‌సైట్ నిర్వహణపై సిబ్బందికి శిక్షణ ఇవ్వాలన్న సీఎం

ప్రభుత్వ ఆస్పత్రుల్లోని మందుల పైనా కూడా నిరంతరం తనిఖీలు చేయాలన్న సీఎం

జీఎంపీ ప్రమాణాలు పాటిస్తున్నారా లేదా అన్నదానిపై నిరంతరం తనిఖీలు చేయాలన్న సీఎం

ప్రభుత్వ ఆస్పత్రుల్లోని డ్రగ్‌స్టోర్లను కచ్చితంగా తనిఖీలు చేయాలన్న సీఎం

మందులు నాణ్యతతో లేకపోతే ప్రభుత్వ ప్రతిష్ట దెబ్బతింటుందన్న సీఎం

ఔషధాల్లో కల్తీలను నివారించడానికి ప్రివెంటివ్ యాక్షన్ థ్రూ డ్రగ్ సర్వేలెన్స్ 'పీఏడీఎస్' (పాడ్స్) పేరిట మరొక వెబ్‌సైట్

డ్రగ్స్ తయారీ దారులు నుంచి పంపిణీదారుల వరకూ ట్రాకింగ్

ఏ కంపెనీ నుంచి డ్రగ్ తయారీ అవుతుంది, లైసెన్స్‌లు ఉన్నాయా లేవా తదితర అంశాలన్నింటిపైనా కూడా తనిఖీ ఉంటుందన్న అధికారులు

గతంలో అజిత్రోమైసిన్ మందును ఉత్తరాఖండ్ లో ఒక కంపెనీ తయారు చేసినట్టుగా చెప్పారని, ఆరా తీస్తే అలాంటి కంపెనీ ఏమీ లేదని, వారు తయారుచేసిన టాబ్లెట్లలో ఎలాంటి డ్రగ్‌లేదని తెలిపిన అధికారులు

ఇలాంటి వాటి నివారణకు ఈ వెబ్‌సైట్ ఉపకరిస్తుందని తెలిపిన అధికారులు

అంతేకాకుండా ప్రభుత్వం వద్ద ఔషధ కంపెనీల రిజిస్ట్రేషన్ అంశాన్ని కూడా పరిశీలించాలన్న సీఎం

క్రమం తప్పకుండా ఈ రిజిస్ట్రేషన్ ప్రక్రియ జరిగేలా చూసే అవకాశాన్ని పరిశీలించాలన్న సీఎం

దీనివల్ల వారి ఉత్పత్తులపై ఎప్పటికప్పుడు తనిఖీలు జరుగుతాయన్న సీఎం

డ్రగ్ డీలర్లు పంపిణీచేస్తున్న మందులకు సంబంధించి ఒక వెబ్‌సైట్‌ను అందుబాటులోకి తీసుకొచ్చామని, దీనివల్ల ట్రాకింగ్ సులభం అవుతుందని తెలిపిన అధికారులు

పిల్లల్లో న్యుమోనియా మరణాల నివారణకు వ్యాక్సినేషన్‌పై సీఎం సమీక్ష

న్యుమోనియా నివారణకు ఇకపై న్యూమోకోకల్ కాంజ్యుగట్ వ్యాక్సిన్‌ను (పీసీవీ) ఇవ్వనున్నట్లు తెలిపిన అధికారులు

పిల్లలకు ఈ వ్యాక్సిన్ ఇచ్చేందుకు తీసుకుంటున్న చర్యలను సీఎంకు వివరించిన అధికారులు

ఇప్పటివరకు పిల్లలకు 9 రకాల వ్యాక్సిన్లు అందిస్తున్న ప్రభుత్వం

కొత్తగా ఇస్తున్న న్యూమోకోకల్‌తో కలిపి మొత్తంగా 10 రకాల వ్యాక్సిన్లు పిల్లలకు ఇవ్వనున్నట్టు తెలిపిన అధికారులు

వ్యాక్సినేషన్ కోసం గ్రామ, వార్డు సచివాలయాలను వినియోగించుకోవాలన్న సీఎం

విలేజీ, వార్డు క్లీనిక్‌లు ఏర్పాటైన తర్వాత అక్కడ నుంచి పిల్లలకు సమర్థవంతంగా వ్యాక్సినేషన్ అందించాలని సీఎం ఆదేశం

నిర్దేశించిన విధంగా ప్రభుత్వ ఆస్పత్రుల్లో రిక్రూట్‌మెంట్ పూర్తిచేయాలన్న సీఎం

వీహెచ్‌సీలు మొదలుకుని సీహెచ్‌సీలు బోధనాసుపత్రుల వరకు రిక్రూట్‌మెంట్ పూర్తిచేయాలన్న సీఎం

90 రోజుల్లోగా ఈ ప్రక్రియ పూర్తి చేయాలని అధికారులకు స్పష్టం చేసిన సీఎం

ఆతర్వాత ఎక్కడా కూడా సిబ్బంది లేరన్న మాట వినిపించకూడదన్న సీఎం

ప్రజలకు వైద్య సేవలు అందడంలో ఎలాంటి ఇబ్బందులు రాకూడదని స్పష్టంచేసిన సీఎం

ఆస్పత్రుల్లో నాడు – నేడు పనులను కూడా వేగంగా ముందుకు తీసుకెళ్లాలని సీఎం ఆదేశం

ఈ సమీక్షా సమావేశానికి ఉపముఖ్యమంత్రి ఆళ్ల కాళీ కృష్ణ శ్రీనివాస్ (నాని), సీఎస్ ఆదిత్యనాథ్ దాస్, డీజీపీ గౌతం సవాంగ్, కోవిడ్ టాస్క్‌ఫోర్స్ కమిటీ ఛైర్మన్ ఎం టీ కృష్ణబాబు, వైద్య ఆరోగ్యశాఖ ముఖ్య కార్యదర్శి అనిల్ కుమార్ సింఘాల్, వైద్య ఆరోగ్యశాఖ ముఖ్య కార్యదర్శి (కోవిడ్ మేనేజిమెంట్ అండ్ వ్యాక్సినేషన్) ఎం రవిచంద్ర, 104 కాల్ సెంటర్ ఇంఛార్జి ఎ బాబు, ఆరోగ్య కుటుంబ సంక్షేమశాఖ కమిషనర్ కాటమనేని భాస్కర్, ఆరోగ్యశ్రీ సీఈఓ వి వినయ్ చంద్, ఏపీఎంఎస్ఐడీసీ వీసీ అండ్ ఎండీ డి మురళీధర్ రెడ్డి, వైద్య ఆరోగ్యశాఖ డైరెక్టర్ (డ్రగ్స్) రవి శంకర్ ఇతర ఉన్నతాధికారులు హాజరయ్యారు.

# ట్రెండ్ మార్చిన లోకేష్..!

గుంటూరు, ఆగష్టు 17, ప్రజాపాలన ప్రతినిధి: తెలుగుదేశం పార్టీ భావి సారధిగా నారా లోకేష్ ను చేసేందుకు గట్టి శిక్షణే ఇస్తున్నారు ఆయన తండ్రి చంద్రబాబు. లోకేష్ నాయకత్వంపై పార్టీలో కొన్ని అనుమానాలు, అపనమ్మకాలు మెజారిటీ నేతల్లో ఉన్నాయి. ముఖ్యంగా టిడిపి ఆవిర్భావం నుంచి ఆ పార్టీ వెన్నంటి నడిచిన నేతల్లో ఈ అపనమ్మకం మరి ఎక్కువగా ఉంది. దీనికి ప్రధాన కారణం లోకేష్ మంత్రిగా కీలకమైన శాఖలు నిర్వహించినా అనుకున్న మైలేజ్ తెచ్చుకోలేకపోయారు. గతంలో జీహెచ్ఎంసి ఎన్నికల్లో టిడిపి ఘోర వైఫల్యాలను లోకేష్ నాయకత్వంలోనే పార్టీ చవి చూసింది. ఇక 2019 ఎన్నికల్లో స్వయంగా మంగళగిరి లో ఆయనే ఓటమి పాలయ్యారు. ఇక ట్విట్టర్ వేదికగా విజృంభించడం తప్ప క్షేత్ర స్థాయిలో ఆయన దూసుకె?ళ్లలేకపోతున్నారు అనేవి టిడిపి యువరాజు నాయకత్వంపై అపనమ్మకాన్ని ప్రధాన కారణాలుగా విశ్లేషిస్తారు. ఎన్టీఆర్ టిడిపి వ్యవస్థాపకుడు. ఆయనకు వెన్నుపోటు పొడిచి పార్టీని కైవసం చేసుకున్నారనే అపవాదును చంద్రబాబు భరిస్తున్నా పార్టీకి దిక్కుమొక్కుగా నిలిచి పసుపు దళాధిపతిగా పాతికేళ్ళుగా సమర్ధంగా ప్రస్థానం సాగిస్తున్నారు. ఈ ప్రయాణంలో ఎన్నో ఆటుపోట్లను చంద్రబాబు సమర్ధంగా ఎదుర్కోవడమే కాదు. ప్రతిపక్షంలో ఉన్నా అధికారపక్షానికి చుక్కలు చూపించడంలో బాబు చాణక్య రాజకీయాలు దేశవ్యాప్తంగా ఒక ట్రెండ్ అనే చెప్పొచ్చు. ఇప్పుడు అలాంటి చాణుక్యుడి వారసుడిగా లోకేష్ సిద్ధం అవుతున్నా, సమర్ధత లేకుండా ఆయనకు పార్టీ పగ్గాలు అప్పగిస్తే ఇక ఇంతే సంగతి అన్న సందేహాలు చాలామంది సీనియర్లను వేధిస్తున్నాయి. దీంతో గత కొంతకాలంగా లోకేష్ పూర్తిస్థాయిలో ట్రెండ్ మార్చేశారు. అలా బాబు తయారు చేసుకుంటున్నారు అనడం వాస్తవం అని చెప్పాలి. పార్టీలో ముఖ్య నేతలకు సంబంధించి మంచి చెడుల్లో నే ఉన్నా అంటూ ప్రతి ఒక్కరిని కలిసే ప్రయత్నం మొదలు పెట్టారు నారా లోకేష్. కార్యకర్తలతోను సోషల్ మీడియా ద్వారా టచ్ లో ఉండేందుకు నిత్యం ప్రయత్నం చేస్తున్నారు. గతంలో పార్టీ పెట్టినప్పుడు కానీ ప్రధాన విపక్ష నేతగా ఉన్నప్పుడు వైసిపి అధినేత వైఎస్ జగన్ 9 ఏళ్ళపాటు ప్రజల్లోనే ఉండేవారు. అసెంబ్లీకి సైతం డుమ్మా కొట్టి మరీ ఆయన జనంతో మమేకం అయ్యేవారు. ఓదార్పు యాత్ర మొదలు జగన్ తన పాదయాత్ర వరకు ప్రజలను నేరుగా కలిసేవారు. దాంతో లీడర్ గా ఆయన తిరుగులేకుండా ఎదిగారు. అంతేకాదు తన పార్టీని అఖండ మెజారిటీని తెచ్చిపెట్టారు. ఇప్పుడు ఇదే ఫార్ములాలో లోకేష్ ముందుగా వివిధ జిల్లాల పర్యటనకు వెళుతూ పార్టీ క్యాడర్ ను ఆకళింపు చేసుకోవడం మొదలు పెట్టారు. తాత ఎన్టీఆర్ విగ్రహాల ఏర్పాటుచేయించి వాటిని తానె ప్రారంభించి నారా నందమూరి మధ్య గ్యాప్ లేదనే సందేశాన్ని తీసుకువెళుతున్నారు. ఇక ప్రజలతో నేరుగా టచ్ లోకి వెళ్లేందుకు కరోనా బాగా తగ్గాకా ఆయనకోసం కార్యాచరణ సిద్ధం చేస్తున్నట్లు తెలుస్తుంది. ఈ వ్యూహాలన్నీ లోకేష్ కు టిడిపికి ఏ మేరకు మైలేజ్ తెస్తాయో వేచి చూడాలి.

# ఉపాధి బిల్లుల టెన్షన్..!

విజయవాడ,ఆగష్టు 17, ప్రజాపాలన ప్రతినిధి: వైసీపీ తరుపున ఎంపీగా గెలిచి..అదే పార్టీకి వ్యతిరేకంగా మాట్లాడుతున్న ఎంపీ రఘురామకృష్ణం రాజు మరొకసారి జగన్ ప్రభుత్వాన్ని బుక్ చేసినట్లే కనిపిస్తోంది. ఇప్పటికే ఢిల్లీలో కూర్చుని తనదైన శైలిలో రాజకీయం చేస్తూ, జగన్ ప్రభుత్వాన్ని ఇరుకున పెడుతున్న రఘురామ, టీడీపీకి బెనిఫిట్ అయ్యేలా వైసీపీని బుక్ చేశారు. ఇప్పటికే రఘురామ, చంద్రబాబులు కలిసి తమ ప్రభుత్వంపై కుట్ర చేస్తున్నారని వైసీపీ ఎంపీలు..రఘురామపై అనర్హత వేటు వేయించడానికి నానా కష్టాలు పడుతున్నారు.ఢిల్లీ పెద్దల సపోర్ట్ ఉండటంతో రఘురామపై వేటు పడటం లేదు. పైగా ఆయన ఢిల్లీలో ఉంటూ వైసీపీ ప్రభుత్వాన్ని ఆడేసుకుంటున్నారు. తాజాగా ఉపాధి హామీ నిధుల విషయంలో కేంద్రం, జగన్ ప్రభుత్వానికి షాక్ ఇచ్చేలా చేశారు. గత టీడీపీ ప్రభుత్వ హయాంలో పెండింగ్‌లో ఉన్న ఉపాధి హామీ బిల్లులని జగన్ ప్రభుత్వం చెల్లించకుండా తాత్సారం చేస్తున్న విషయం తెలిసిందే. దీనిపై టీడీపీ కోర్టుకు కూడా వెళ్లింది. హైకోర్టు సైతం ఉపాధి బిల్లులని వెంటనే చెల్లించాలని జగన్ ప్రభుత్వాన్ని ఆదేశించింది. అయినా సరే ప్రభుత్వం మాత్రం బిల్లులని చెల్లించలేదు. అంటే గత ప్రభుత్వంలో టీడీపీ నేతలు కాంట్రాక్టులు తీసుకుని ఉపాధి పనులు చేయించారని జగన్ ప్రభుత్వం బిల్లులు చెల్లించడం లేదు. ఈ అంశంపై టీడీపీ గట్టిగానే పోరాడుతున్నారు. ఇక టీడీపీ పోరాటానికి రఘురామ మద్ధతుగా వచ్చి, ఉపాధి హామీ పనులకు విడుదలవుతున్న నిధుల్ని జగన్ ప్రభుత్వం చెల్లించడం లేదంటూ కేంద్రమంత్రి గిరిరాజ్ సింగ్‌కు రఘురామ లేఖ రాశారు. ఆ నిధులు వెనక్కి తీసుకోవాలంటూ కేంద్రమంత్రిని కోరారు. ఈ క్రమంలోనే కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి లేఖ రాసింది. రఘురామ లేఖపై సమగ్ర వివరణ పంపాలంటూ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరింది. దీంతో జగన్ ప్రభుత్వం ఇరుకున పడ్డట్లు అయింది. రాష్ట్రం సరైన వివరణ ఇవ్వకపోతే ఉపాధి నిధుల విషయంలో కేంద్రం సీరియస్ అయ్యేలా కనిపిస్తోంది. అసలే అప్పులుతో ఇబ్బందులు పడుతున్న జగన్ ప్రభుత్వాన్ని, రఘురామ గట్టిగా కోర్టులో 492 పిటీషన్లు పాధి హామీ పథకం పనుల పై హైకోర్టులో ఏకంగా 492 పిటిషన్లు దాఖలయ్యాయి. సోమవారం ఈ పిటిషన్ పై హైకోర్టులో విచారణ జరిగింది. అన్ని కేసులలో విజిలెన్స్ విచారణ వేశామని ప్రభుత్వం తరఫున న్యాయవాది తెలిపారు. కాగా అన్ని కేసులలో విజిలెన్స్ విచారణ వేయలేదని పిటిషనర్ల తరఫు న్యాయవాదులు తెలిపారు. 100 పిటిషన్ల విషయంలో డబ్బులు చెల్లించామని ప్రభుత్వం తరఫున న్యాయవాది స్పష్టం చేశారు. అయితే ఏ కేసులో ఎంత డబ్బు చెల్లించారో.. విజిలెన్స్ విచారణ ఎంతవరకు వచ్చింది..? పిటిషనర్ల సమక్షంలోనే విచారణ చేస్తున్నారా.. విచారణ ఎప్పుడు చేశారు లాంటి వివరాలను ఇవ్వాలని హైకోర్టు ఆదేశించింది. విచారణ పూర్తయిన 20 శాతం మినహాయించి బిల్లులు చెల్లిస్తున్నామని ప్రభుత్వం తరఫు న్యాయవాది తెలిపారు. దాంతో పూర్తి వివరాలు అందించాలని హైకోర్టు ఆదేశాలు ఇస్తూ కేసు విచారణను వాయిదా వేసింది.

## ఆ కేసులను జగన్ నీరు గార్చారు: లోకేష్

(మొదటిపేజీ తరువాయి)


జగన్‌కు టీడీపీ నేతలను చూస్తే భయమేసి అక్రమ కేసులు పెడుతున్నారని చెప్పారు. వైఎస్ షర్మిలతో పాదయాత్ర చేయించుకొని తెలంగాణకు పంపించేశాడు, ఇంకో చెల్లిని కన్నీళ్లు మిగిల్చాడని లోకేష్ దుయ్యబట్టారు. జగన్ పాలనలో తాడేపల్లి పరిధిలోని మహిళలకు రక్షణ లేదని చెప్పారు. 'మీ కూతుళ్లకు ఇలాగే జరిగితే జగన్‌రెడ్డి ఊరుకుంటారా' అని ప్రశ్నించారు. రాబోయే రోజుల్లో తాడేపల్లి తలుపులు తట్టే రోజులు రానున్నాయన్నారు. నంద్యాల అబ్దుల్ సలాం ఆత్మహత్య ఉదాంతంపై సీబీఐ విచారణ చేస్తామని హెూంమంత్రి సుచరిత చెప్పారు.. ఏమైంది ఆ విచారణ అని నిలదీశారు. 21 రోజుల్లో హాజీరాభీ హత్యకు పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. దిశా చట్టంతో మహిళలకు రక్షణ లేదని, కానీ సాక్షి టీవీ పత్రికకు కాసుల పంట పండుతోందన్నారు. మహిళలపై దాడులు జరిగితే గన్ కంటే ముందొస్తానన్న జగన్ ఇప్పుడు ఎందుకు రావడం లేదని నారా లోకేష్ ప్రశ్నించారు.

# అంతర్మధనంలో శిద్దా

ఒంగోలు, ఆగష్టు 17, ప్రజాపాలన ప్రతినిధి: అవును? ఆ మాజీ మంత్రి గురించి రాజకీయ వర్గాల్లో జరుగుతున్న చర్చ ఇదే అంశంపై ఉండడం గమనార్హం. ఎవరైనా నాయకుడు పార్టీ మారితే.. దానివల్ల మరింత మెరుగైన పాలిటిక్స్ చేస్తారని అందరూ అనుకుంటారు. సహజంగా అదే జరుగుతుంది. అందులోనూ ప్రతిపక్ష పార్టీ నుంచి అధికారపక్షంలోకి వస్తే ఓ రేంజ్‌లో చక్రం తిప్పవచ్చు. ఇక గతంలో టీడీపీ నుంచి పార్టీ మారిన వైసీపీ నాయకులకు కూడా పదవులు దక్కాయి. నిధులు కూడా దక్కాయనే పేరుంది. అదేవిధంగా ఇటీవల టీడీపీ నుంచి వైసీపీలోకి వచ్చిన తోట త్రిమూర్తులు సహా పలువురికి మంచి పదవులు దక్కాయి. అయితే..మాజీ మంత్రి.. శిద్దా రాఘవరావు విషయంలో మాత్రం పరిస్థితి యూటర్న్ తీసుకుందనే వాదన వినిపిస్తోంది. టీడీపీ హయాంలో మంత్రిగా వ్యవహరించిన శిద్దా రాఘవరావు సర్కారులో బాగానే చక్రం తిప్పారు. ఐదేళ్లపాటు మంత్రి గా ఉన్నారు. అయితే.. గత ఎన్నికల సమయంలో ప్రకాశం జిల్లా దర్శి నుంచి కాకుండా.. చంద్రబాబు ఆదేశాల మేరకు ఆయన ఒంగోలు ఎంపీగా పోటీ చేసి పరాజయం పాలయ్యారు. అనంతరం ఆయన వ్యాపారాలపై వరుస ఎటాక్‌ల నేపథ్యంలో ఆయన కుమారుడు సుధీర్‌తో కలిసి వైసీపీ తీర్థం పుచ్చుకున్నారు. అయితే.. పార్టీ మారిన నాయకులు పుంజుకుంటారనే వాదన మన కు శిద్దా రాఘవ రావు.. విషయంలో కనిపించడం లేదు. కేవలం వ్యాపారాల కోసమే.. ఆయన పార్టీ మారారనే వాదన ఇప్పటికీ వినిపిస్తోంది. నిజానికి రాజకీయాల పరంగా చూసుకుంటే.. శిద్దా రాఘవరావు తోపాటు ఆయన తనయుడుకు కూడా మంచి ఫ్యూచర్ ఉండాల్సి ఉంది. అదే టీడీపీలో ఉండి ఉంటే పరిస్థితి మరోలా ఉండేది. కానీ, ఇప్పుడు వైసీపీలో ఉండడంతో రాజకీయంగా ప్రకాశం జిల్లాలో ఎక్కడా ఏ నియోజకవర్గంలోనూ శిద్దా రాఘవరావుకు కానీ, ఆయన కుమారుడికి కానీ.. అవకాశం ఇచ్చే ఛాన్స్ కనిపించడం లేదు. పోనీ..నామినేటెడ్ పదవులు అయినా ..దక్కుతాయా ? అంటే.. ఇప్పటికే చాలా మంది ఈ వరుసలోనూ ఉన్నారు. ప్రకాశం జిల్లాలోనే వైవి, గొట్టిపాటి భరత్, బూచేపల్లి శివప్రసాద్, తూమాటి మాధవరావు లాంటి నేతలు చాలా మందే ఉన్నారు. దీంతో శిద్దా రాఘవరావు తోపాటు ఆయన కుమారుడు కూడా రాజకీయంగా ఎక్కడా దూకుడు చూపించలేక పోవడం గమనార్హం. మరోవైపు.. సీనియర్ నాయకుడు, మాజీ మంత్రి అయిన శిద్దా రాఘవరావు సేవలను వినియోగించుకునేందుకు వైసీపీ నేతలు కూడా చొరవ చూపించడం లేదు. వెరసి.. శిద్దా రాజకీయంగా అడకత్తెరలో పడినట్టేనని అంటున్నారు పరిశీలకులు.

# కన్నబాబు స్థానంలోకి.. జక్కంపూడి..?

కాకినాడ, ఆగష్టు 17, ప్రజాపాలన ప్రతినిధి: మరికొంతకాలంలో జగన్ క్యాబినెట్ పదవీకాలం రెండున్నరేళ్ళు పూర్తి చేసుకోబోతుంది. తన టర్మ్ లో మంత్రుల కాలపరిమితి సగమే అన్నది ప్రమాణ స్వీకారం నాడే వైసిపి అధినేత ముఖ్యమంత్రి జగన్ స్పష్టం చేసేశారు. దాంతో పార్టీలో మంత్రి పదవులపై ఆశలు పెట్టుకున్నవారి ఆశలు ఇంకా సజీవంగానే ఉన్నాయి. ఈ నేపథ్యంలో వైఎస్ జగన్ తొలి క్యాబినెట్ లో స్థానం సంపాదించుకున్న కురసాల కన్నబాబు ప్రస్తుతం వ్యవసాయ మంత్రిగా కీలక బాధ్యతలు వహిస్తున్నారు. ప్రస్తుతానికి ఆయనపై జగన్ దగ్గర మంచి మార్కులే తప్ప రిమార్కు లు లేవు. దానికి తోడు పార్టీ వ్యవహారాల్లోనూ ప్రభుత్వ కార్యకలాపాల్లో కన్నబాబు ముఖ్యమంత్రికి సన్నిహితంగా ఉండటంతో బాటు అటు విజయసాయి, సజ్జల రామకృష్ణ రెడ్డి, వైవి సుబ్బారెడ్డి వంటి కోటరీ తో కూడా సఖ్యతగానే ఉంటూ వస్తున్నారు. ఈ నేపథ్యంలో క్యాబినెట్ మార్పు అంశం లో జగన్ అన్నమాటకే నిలబడితే కన్నబాబు స్థానం ఉంటుందా లేకా మార్పు జరుగుతుందా అన్న చర్చ ఇప్పటినుంచే తూర్పుగోదావరి జిల్లాలో జోరుగా సాగుతుంది. సామాజిక వర్గం కోటాలో కురసాల కన్నబాబు కి జగన్ కీలకమైన క్యాబినెట్ పదవి కట్టబెట్టారు. ఆయన్ను మార్చాలిసి వస్తే అదే జిల్లా నుంచి అదే సామాజికవర్గం నుంచి మరొకరికి ఇవ్వాలిసి ఉంటుంది. ఆ అంశానికి వస్తే ప్రస్తుతం వైసిపి స్థాపించాకా రెండోసారి కూడా యనమల కోటలో పాగా వేసిన ప్రస్తుత చీఫ్ విప్ దాడిశెట్టి రాజా ముందు వరుసలో ఉంటారు. రెండు సార్లు వరుసగా ఫ్యాన్ పార్టీ గుర్తుపై గెలిచిన రాజా జగన్ అధికారంలోకి వచ్చాకా మంత్రి పదవి గ్యారంటీ అనుకున్నారు. కానీ అనూహ్యంగా కన్నబాబు కి మంత్రి పదవి ఇచ్చి రాజా కు విప్ తో సరిపెట్టారు జగన్. దాంతో ఈసారి ఆయనకు కన్నబాబు ను మారిస్తే దాడిశెట్టికి లాటరీ తగిలే అవకాశాలు మెండుగా ఉన్నాయని ఆయన అనుచరుల్లో బలంగా వినిపిస్తున్న మాట. కుటుంబంతో పాటు తొలి నుంచి ప్రయాణం చేస్తున్న వారిలో మాజీమంత్రి జక్కంపూడి రామ్మోహన రావు కుటుంబం తూర్పుగోదావరి జిల్లాల్లో ముందు వరుసలోనే ఉంది. ఈ నేపథ్యంలో ఆయన తనయుడు రాజానగరం ఎమ్మెల్యే, రాష్ట్ర కాపు కార్పొరేషన్ ఛైర్మెన్ జక్కంపూడి రాజా కు ముఖ్యమంత్రి జగన్ టిక్ పెట్టె అవకాశాలు కొట్టిపారేయలేమని అంటున్నారు. వైఎస్ కుటుంబం పట్ల జక్కంపూడి కుటుంబం చూపే విధేయత రాజా కు కలిసివచ్చే అవకాశాలు ఉన్నాయంటున్నారు. రామ్మోహన రావు ప్రాతినిధ్యం వహించిన నియోజకవర్గం నుంచి రాజానగరం నియోజకవర్గానికి



టికెట్ మార్చినా రాజా మంచి మెజారిటీ తో గెలుపొంది యువ బృందంతో సాగిపోతున్నారు. అయితే రాజమండ్రి రాజకీయాల్లో జోక్యం కారణంగా ఎంపి భరత్ రామ్ తో సఖ్యత లేదన్న మైనస్ తప్ప రాజా పట్ల అధిష్టానం సానుకూలమే అన్నది తెలుస్తుంది. మరోపక్క యువకుడు కావడంతో భవిష్యత్తు ఉందన్న ఆలోచనతో జగన్ మరోసారి అంటూ రాజా కు నో చెప్పే అవకాశాలు లేకపోలేదని ప్రచారం ఉంది. దాడిశెట్టి రాజా రెండుసార్లు ఎమ్మెల్యే గా గెలుపొందగా జక్కంపూడి రాజా మాత్రం తొలిసారి ఎమ్మెల్యే కావడం వల్ల వచ్చేసారి అనే అవకాశాలే ఉన్నాయంటున్నారు. చూడాలి జగన్ కన్న బాబును కొనసాగిస్తారా? లేక మరొకరికి చోటు కల్పిస్తారా? అనేది.



## ఘనవ్యర్థాల నిర్వహణతోనే.. స్వచ్ఛత: ఎమ్మెల్యే అంబటి రాంబాబు

సత్తెనపల్లి,ఆగష్టు 17, ప్రజాపాలన ప్రతినిధి: ఘనవ్యర్థాల నిర్వహణతోనే పంచాయతీలలో స్వచ్ఛత సాకారమవుతుందని ఎమ్మెల్యే అంబటి రాంబాబు గారు అన్నారు. మంగళవారం మండలంలోని నందిగామ ఎస్ డబ్ల్యూ పిసి లో పిడుగురాళ్ల, కారంపూడి, మాచవరం మండలాల సర్పంచులు, పంచాయతీ కార్యదర్శిలకు చెత్త సేకరణ, ఘన వ్యర్థాల నిర్వహణపై జరిగిన అవగాహన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఐటీసీ ఆధ్వర్యంలో జరిగిన శిక్షణా కార్యక్రమంలో అంబటి మాట్లాడుతూ వ్యర్థాలను వేరుచేసి సేంద్రీయ ఎరువు ఉత్పత్తి చేయడం, ప్లాస్టిక్ బాటిల్ లు ,అట్టలు సేకరించి వాటిని బల్క్ గా విక్రయించడం ఆదాయం మెరుగుపరచుకోవచ్చన్నారు. తద్వారా పంచాయతీలలో పారిశు ధ్యం మెరుగు పడటమే కాకుండా ఆహ్లాదం ఆరోగ్యం, ఆదాయం, హరిత రాయబారులకు వేతనం లభిస్తుందన్నారు. పంచాయతి నిధులతో సంబంధం లేకుండానే కేంద్రాలను నిర్వహించుకోవడానికి ప్రజా ప్రతినిధులు, కార్యదర్శులు, నాయకులు పని చేయాలన్నారు. ఐటీసి సంస్థ సహకారంతో నియోజకవర్గంలోని నందిగామ ఉత్తమ రీతిలో పనిచేస్తుందన్నారు. దీని స్ఫూర్తితో పంచాయతీలన్నీ స్వశక్తితో ముందుకు సాగాలని అన్నారు.మున్సిపల్ నాయకులు చల్లంచర్ల సాంబశివరావు గారు , కౌన్సిలర్ అచ్యుత శివప్రసాద్ గారు,హరి గారు, కార్యదర్శి శ్రీనివారరావు గారు, ఐటీసీ ప్రతినిధులు కృష్ణ గారు, కోటేశ్వరరావు గారు,రీసోర్స్ పర్సన్ బుల్లయ్య గారు ,ప్రజా ప్రతినిధులు తదితరులు ఉన్నారు.

## డ్రాయింగ్ టీచర్ శ్రీను కుటుంబాన్ని పరామర్శించిన చిర్ల జగ్గరెడ్డి

**రూ 50,000 ఆర్థిక సహాయం**



కొత్తపేట ప్రజా పాలన ప్రతినిధి: మండలం లోని అవిడి చప్పిడివారిపాలెం జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాలలో కాంట్రాక్టు డ్రాయింగ్ టీచర్ గా పనిచేస్తున్న మాగాపు శ్రీనుబాబు గుండెపోటుతో మరణించారు. శాసనసభ్యులు మరియు పి యు సి చైర్మన్ చిర్ల జగ్గిరెడ్డి వారి కుటుంబాన్ని పరామర్శించి ఆయన రూ 50 వేల రూపాయలు ఆర్థికసహాయన్ని అందించారు.ఈ విషయం ప్రభుత్వం దుష్టికి తీసుకెళ్ళి వారికి ప్రభుత్వ సహాయం అందేలా చూస్తానని హామీ ఇచ్చారు.

## పంచాయతీ రాజ్ అధికారులతో ఎమ్మెల్యే ఎర్రకోట చెన్నకేశవరెడ్డి సమీక్ష



ఎమ్మిగనూరు ఆగష్టు 17, ప్రజాపాలన ప్రతినిధి: ఎమ్మిగనూరు పట్టణంలోని ఎమ్మెల్యే "ఎర్రకోట చెన్నకేశవరెడ్డి" గారి అధ్యక్షతన వారి స్వగృహంలో పంచాయతీ రాజ్ అధికారులతో సమీక్ష నిర్వహించడం జరిగింది.ఈసందర్భంగా ఎమ్మెల్యే "ఎర్రకోట చెన్నకేశవరెడ్డి" గారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి గారు సంక్షేమ కార్యక్రమాలతో పాటు అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు. కావున అధికారులు నియోజకవర్గ పరిధిలోని అన్ని గ్రామాల్లో రైతుభరోసా కేంద్రాలు, సచివాలయలు, వైఎస్సార్ విలేజ్ క్లినిక్ లకు స్థలాలు కేటాయించి, పనులు చేప్పట్టేందుకు కృషి చేయాలని అధికారులను కోరారు. రాష్ట్రంలో ఆర్థిక లోటు ఉన్న, అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్న ఘనత జగన్ గారికె దక్కిందన్నారు. దేశానికే మన ముఖ్యమంత్రి జగనన్న దిక్సూచి అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ రాజ్ ఇఇ కెవికె వరప్రసాద్ గారు, డీఈఈ చంద్రశేఖర్ గారు, నందవరం మండల వైసీపీ సీనియర్ నాయకులు కెఆర్ లక్ష్మికాంత్ రెడ్డి గారు, నియోజకవర్గ బిసి సెల్ అధ్యక్షులు, ముగతి గ్రామ సర్పంచు ముగతి విరుపాక్షిరెడ్డి గారు, ఏఇలు జయన్న గారు, శివశంకర్ తదితరులు పాల్గొన్నారు.

### 75వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా ఉత్త మ ప్రతిభ పురస్కారాలు అందుకున్నవారిని సన్మా నించిన:ఉదయభాను

జగ్గయ్యపేటఆగష్టు17ప్రజాపాలనప్రతినిధి:75వ స్వా తంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా జగ్గయ్యపేట ఉత్తమ మున్సిపల్ కమిషనర్ గా సుభాష్ చంద్రబోస్ ఉత్తమ జగ్గయ్యపేట ఎస్సై గా రామారావు, ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను ప్రభుత్వ వ్యక్తిగత స హాయకులు సుధాకర్ కి ఉత్తమ ప్రతిభ పురస్కారాలు అందుకున్న సందర్భంగా వారికి జగ్గయ్యపేట పట్ట ణంలోని మున్సిపల్ కార్యాలయంలో శాలువతో ఘ నంగా సన్మానించిన రాష్ట్ర ప్రభుత్వ విప్, జగ్గయ్యపే ట శాసనసభ్యులు సామినేని ఉదయభాను




# గుడివాడ డివిజన్‌లో 1,162 మందికి కరోనా నిర్ధారణ పరీక్షలు

**– 1.20 శాతానికి తగ్గిన కోవిడ్ –19 పాజిటివిటీ**

**– రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి కొడాలి నాని**

గుడివాడ, ప్రజాపాలన ప్రతినిధి ఆగస్టు 17: గుడివాడ డివిజన్‌లో మంగళవారం ఒక్కరోజే 1,162 మందికి కరోనా వైరస్ నిర్ధారణ పరీక్షలు నిర్వహించినట్టు రాష్ట్ర పౌరసరఫరాలు, వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి కొడాలి శ్రీవెంకటేశ్వరరావు (నాని) చెప్పారు. కృష్ణాజిల్లా గుడివాడ డివిజన్ లో కరోనా నిర్ధారణ పరీక్షలు, పాజిటివ్ కేసులు , పాజిటివిటీ శాతంపై మంత్రి కొడాలి నాని సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి కొడాలి నాని మాట్లాడుతూ గుడివాడ రూరల్ మండలంలో 42 మందికి కరోనా వైరస్ నిర్ధారణ పరీక్షలు నిర్వహించగా ఇద్దరికి వైరస్ సోకిందని తెలిపారు. గుడివాడ పట్టణంలో 171 మందికి పరీక్షలు నిర్వహించగా నలుగురికి కరోనా వైరస్ సోకిందన్నారు. ముదినేపల్లి మండలంలో 55 మందికి కరోనా నిర్ధారణ పరీక్షలు నిర్వహించగా ఒకరికి కరోనా వైరస్ సోకిందన్నారు. పామర్రు మండలంలో 248 మందికి కరోనా నిర్ధారణ పరీక్షలు నిర్వహించగా నలుగురికి వైరస్ సోకిందన్నారు. కైకలూరు మండలంలో 91 మందికి పరీక్షలు నిర్వహించగా ఒకరికి వైరస్ సోకిందన్నారు. పెదపారు పూడి మండలంలో 310 మందికి కరోనా నిర్ధారణ పరీక్షలు నిర్వహించగా ఇద్దరికి వైరస్ సోకినట్టు చెప్పారు. గుడ్లవల్లేరు మండలంలో 34 మందికి, కలిదిండి మండలంలో 120 మందికి, మండవల్లి మండలంలో 55 మందికి, నందివాడ మండలంలో 36 మందికి పరీక్షలు నిర్వహించగా ఏ ఒక్కరికీ వైరస్ సోకలేదని చెప్పారు. డివిజన్లో కరోనా పాజిటివిటీ రేటు 1.20 శాతానికి తగ్గిందని మంత్రి కొడాలి నాని తెలిపారు.



## సమాచార శాఖ కక్షసాధింపు ధోరణి మారాలి




జగ్గయ్యపేటఆగష్టు17(ప్రజాపాలనప్రతినిధి):చరిత్రలో ఎప్పుడూ జర్నలిస్టు ఆవేదన చెందలేదని కానీ నే డుఆంధ్ర ప్రదేశ్ సమాచార శాఖ కక్ష సాధింపు చర్యలు వెంటనే మానుకోవాలని జగ్గయ్యపేట ప్రెస్ క్లబ్ ప్ర భు త్వానికి విజ్ఞాపన అందజేసింది .అనేక ఏళ్ల నుండి వి లేకరిగా పనిచేసే వారికి కూడా అక్రిడేషన్ అందలేదు ఈ తప్పును ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మో హన్రెడ్డి దృష్టికి తీసుకెళ్లేందుకు జర్నలిస్టుల సమస్య లను పరిష్కరించేందుకు కృషి చేయవలసిందిగా మా నవీయ కోణంలో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మో హన్రెడ్డి వెంటనే చర్యలు లు తీసుకోవాలని మంగళ వారం స్థానిక శాసనసభ్యులు సామినేని ఉదయభా నుకు జగ్గయ్యపేట ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో విజ్ఞాపన పత్రం అందజేయడం జరిగింది విజ్ఞాపన పత్రంలో కొ న్ని డిమాండ్లను ప్రభుత్వం ముందు ఉంచినది. ప్రభు త్వం వద్ద ఇప్పటికే పెండింగ్లో ఉన్నటువంటి ఇళ్ల స్థ లా ల సమస్యలు పరిష్కరించాలని పనిచేసే జర్నలిస్టు లందరికీ అక్రిడేషన్ కార్డులు ఇవ్వాలని గ్రామీణ జర్న లిస్టులకు నెలకు మూడు వేల రూపాయలు గౌరవ భృ తి ఇవ్వాలని మీడియా సంస్థలు ఇచ్చే ఐడి కార్డు పై సంపూర్ణ వైద్యం చేయించాలని జర్నలిస్టులందరికీ 2 50 చదరపు గజాలు ఒక రూపాయికే రిజిస్ట్రేషన్ అ మలు చేయాలని జివిస్టి షరతును తొలగించాలని క రోనా వల్ల మృతి చెందిన అల్లూరి శ్రీనివాసరావు కు టుంబానికి తక్షణమే ఆర్థిక సహాయం అందజేయాల ని ఏపీ సమాచార కమిషనర్ తీరు మారాలని ఈ ఎస్ ఐ పిఎఫ్ భీమా కలిగించాలని స్థానిక శాసనసభ్యులు సామినేని ఉదయభాను కు మెమోరాండం అందజే యడం జరిగినది ఈ కార్యక్రమంలోజాతీయమీడియా సభ్యులు ముత్యాల సర్వేశ్వరరావు ఎలదండి. శ్రీని వాస రావు, వల్లాపురపు వెంకట బాబుచింతా శ్రీనివా సరావు, అంబోజి శివాజీ, అన్న పాగ శ్రీనివాసరావు, శే ష నజీర్ మీర,సత్యనారాయణ అయ్యన్న తదితర పాత్రికేయులు పాల్గొన్నారు.

## మాజీ అధ్యక్షులు వంగవీటి రంగ ఆశీస్సులతో పట్టణ భారతీయ జనతా పార్టీ టౌన్ నూతన అధ్యక్షునీగా గోలి రాఘవ నియామకం



జగ్గయ్యపేటఆగష్టు(17ప్రజాపాలనప్రతినిధి)విజయవాడ పార్లమెంట్ జగ్గయ్యపేట పట్టణ భారతీయ జన తా పార్టీ అధ్యక్షుడిగా గోలి రాఘవ ను నియమిస్తున్న ట్లు విజయవాడ పార్లమెంట్ జిల్లా భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు బబ్బురి శ్రీరాం తెలియజేశారు ఎం తో కాలంగా భారతీయ జనతా పార్టీలో కార్యకర్తగా పట్టణ ప్రధాన కార్యదర్శి గా పని చేసిన గోలి రాఘవ కు గౌరవ ప్రదమైన పదవి దక్కిందని పలువురు మే ధావులు హర్షం వ్యక్తం చేస్తున్నారు ఈ నేపథ్యంలో ప ట్టణ అధ్యక్షులు గోలి రాఘవ మాట్లాడుతూ తనపై నమ్మకంతో తనను పట్టణ అధ్యక్షునిగా నియమిం చి నందుకు భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు బ బ్బురి శ్రీ రామ్ కి జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రపుల్ల శ్రీకాం త్ కి సీనియర్ నాయకులు మన్నె శ్రీనివాసరావు కి కీసర రాంబాబు కి సమావంతుల జలయ్య కి జగ్గ య్యపేట పట్టణ మాజీ అధ్యక్షులు వంగవీటి రంగా కి మరియు భారతీయ జనతా పార్టీ నియోజకవర్గ నా యకులు అందరికీ పేరుపేరునా హృదయపూర్వక ధ న్యవాదాలు తెలియజేశారు.

## చెత్త సమస్యను చిత్తు చేసేలా జగనన్న స్వచ్ఛ సంకల్పం: ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను



జగ్గయ్యపేట, ఆగష్టు 17 (ప్రజాపాలన ప్రతి నిధి) ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పట్ట ణాలు, గ్రామాల్లో పేరుకుపోతున్న చెత్త సమస్యను చిత్తు చేసేలా రాష్ట్ర ప్రభుత్వం చర్య లు చేపట్టడం జరిగిందని రాష్ట్ర ప్రభుత్వ విప్, జగ్గ య్యపేట శాసనసభ్యులు సామినేని ఉదయభాను అ న్నారు. మంగళవారం జగ్గయ్యపేట పట్టణంలోని ము న్సిపల్ కార్యాలయంలో జగనన్న స్వచ్ఛ సంకల్పం కా ర్యక్రమంలో భాగంగా 3 డస్ట్ బిన్స్ ద్వారా చెత్తను వే రు చేయు నూతన పారిశుద్ధ్య విధానానికి శ్రీకారం చు ట్టారు. ఈ సందర్భంగా పట్టణంలోని3వసచివాలయం పరిధిలోని 3,5 వార్డు ప్రజలకు డస్ట్ బిన్ లను పంపిణీ చేశారు. అనంతరం మున్సిపల్ కార్యాలయపారిశు ధ్య కార్మికుల చెత్త సేకరణ కోసం ఏర్పాటు చేసిన తో పుడు బండ్లను ఉదయభా ను ప్రారంభించారు. ముం దుగా జగనన్న స్వచ్ఛ సంకల్పం కార్యక్రమంలో భాగం గా ఆకుపచ్చ, నీలిరంగు, ఎరుపు డస్ట్ బిన్స్ ద్వారా చె త్తను వేరు చేయు నూతన పారిశుద్ధ్య విధానానికి సం బంధించిన కరపత్రాన్ని ఆయన ఆవిష్కరించారు

## చనిపోయిన కుటుంబ సభ్యుల్ని పరామర్శించే వీలు కూడా రాజారెడ్డి రాజ్యాంగంలో లేదు

**జీవీ ఆంజనేయులు నరసరావుపేట పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు**



నరసరావుపేట, ఆగష్టు 17, ప్రజాపాలన ప్రతినిధి: ప్రజల ప్రాణాలకు భద్రత ఏలాగు కల్పించలేరు..., ఎవరైనా పరామర్శిస్తే కనీసం అవకాశం కూడా ఇవ్వరా అని తెలుగుదేశం నరసరావుపేట పార్లమెంట్ ఇంచార్జి మాజీ ఎమ్మెల్యే జి.వి.ఆంజనేయులు అన్నారు.సోమవారం విలేకరులతో మాట్లాడుతూ సొంత చెల్లికే రక్షణ ఇవ్వలేని ముఖ్యమంత్రి రాష్ట్రంలో ఉ న్నాడ,పక్క రాష్ట్రంలో యువతి హత్య జరిగితే దిశ చట్టం తెచ్చిన ముఖ్యమంత్రి మీరు ముఖ్యమంత్రిగా ఉన్న రాష్ట్రంలో మహిళలపై జరుగుతున్న దాడులు, హత్యలపై ఎందుకు నోరు మెదపరు.. దళిత మహిళా హెూంమంత్రిగా ఉన్న రాష్టంలో మహిళలపై హత్యలు, అత్యాచారాలు జరగడం సిగ్గుచేటు అని అన్నారు వైసీపీ పాలనలో మహిళలకు భద్రత కరువైందని,స్వాతంత్ర్య దినోత్సవం నాడే.. దళిత విద్యార్థిని రమ్య హత్య జరగడం అత్యంత దారుణం అని జి వి అన్నారు వైసీపీ ప్రభుత్వం దిశ పేరుతో ప్రచారం చేసుకోవటం తప్ప మహిళలకు రక్షణ కల్పించలేకపోతోంది. ఎహిళలకు రక్షణ కల్పించలేని మీకు ముఖ్యమంత్రి, మంత్రి పదవులు ఎందుకు?మహిళలపై జరుగున్న దాడులపై ముఖ్యమంత్రి స్పందించకపోతే భవిష్యత్తులో భారీ మూల్యం చెల్లించక తప్పదు.జీవీ ఆంజనేయులు తెలియజేశారు.


PAY BACK TO SOCIETY SNEHA CLUB

స్నేహ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ సొసైటి లిమిటెడ్

SNEHA MACS

గత 20 సం॥లు గా సమాజ మార్పుకోసం కంపెనీకి వచ్చే లాభాలను పేదప్రజల కనీస అవసరాల కోసం ఖర్చు చేస్తూ సోషల్ ఇంజనీరింగ్ చేస్తున్నాం.

SCHEDULE OF INTEREST RATES ON FIXED & R.D. ACCOUNTS

| Term | General | Senior Citizens |
|---|---|---|
| 180 Days - 1 Year | 7% | 7.5% |
| 1 Year - 2 Years | 8% | 8.5% |
| 2 Years - 3 Years | 9% | 9.5% |
| 3 Years - 5 Years | 10% | 10.5% |
| Above 5 Years | 11% | 11.5% |
| Savings Bank A/c | 5% | 5% |
| Recurring Deposit | 6% | 6.5% |

J.B. RAJU, IIS, vrs Ambassador
Dr. B.M. Vinod Kumar IFS Retd
Nerella Koteswara Rao DGM vrs BSNL
Dr. Guduri Seethamaha Lakshmi
M. Padma Sarma D.E. vrs BSNL
G. Kenny Bob

Dr. N. Venkateswarlu Principal Retd, Govt. Dental College
P.M. Raju. Chief Engineer, Retd
A. Punna Rao Chief Manager, Retd, Canara Bank
Arepally Rajendar DGM vrs, NTPC
S. Rama Krishna

Chairman : Dr. K. Siva Bhagya Rao, IRS vrs

CONTACT :
Hyderabad 76600 27682, 7842106355
Visakhapatnam 0891-2791205, 9246663046, 7660027696, 7660027664
Vijayawada 76600 27670, 900062111
Tirupathi 94400 77239
Bapatla 94403 20562
Ponnur 99089 91763
Cherukupalli 79958 56068
Karlapalem 76600 27676

H.No. 6-29/3/12, 3rd Floor, Daulat Plaza, Lakdikapul, Hyderabad - 500 004
E-mail : snehamacsltd@gmail.com

ప్రజాపాలన

సంపాదకీయం

బుధవారం 18, ఆగష్టు 2021

# పాఠశాలల్లో కోవిడ్ జాగ్రత్తలేవీ ?

పాఠశాలల్లో రద్దీ నివారణకు రోజు విడిచి రోజుగానీ, ఉదయం-మధ్యాహ్నం షిఫ్టులలోగానీ తరగతులు నిర్వహించాలని ... విద్య, మహిళా శిశు సంక్షేమం, క్రీడలు, యువత వ్యవహారాల స్థాయీ సంఘం సూచించింది. విద్యార్థులందరూ విధిగా మాస్కులు ధరించాలి. హాజరు సమయంలో ఉష్ణోగ్రతలు పరీక్షించాలి. తరచూ చేతులు కడుక్కునే విధంగా చూడాలి. ఆర్థికంగా వెనకబడిన విద్యార్థులందరికీ శానిటైజర్లు, మాస్కులు అందించాలి. కోవిడ్ ప్రోటోకాల్‌ను చిత్తశుద్ధితో అమలు చేయకుండా పాఠశాలలు తెరవడం సరయిన చర్య కాదు. ఆంధ్రప్రదేశ్ లో నిన్నటి నుంచి పాఠశాలలు పునఃప్రారంభం అయ్యాయి. కరోనా రెండవ వేవ్ ఉధృతి తగ్గినా రోజుకు అటు ఇటుగా 1500 కోవిడ్ కేసులు వెలుగు చూస్తున్న సందర్భంలో పాఠశాలలు తెరవడం.... సన్నద్ధత లేకుండానే పూర్తిస్థాయిలో స్కూళ్లు పునఃప్రారంభించ డం సమంజసం కాదు. ఎయిమ్స్ డైరెక్టర్, ఐసిఎంఆర్ మరియు విద్యారంగంపై ఏర్పాటు చేసిన పార్లమెంటరీ స్థాయీ సంఘం కూడా పాఠశాలలు తెరిచే విషయమై పలు సూచనలు చేశాయి. దీర్ఘకాలంగా పాఠశాలలు భౌతికంగా నిర్వహించకపోవడంతో విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులలో మానసిక ఒత్తిడులు ఏర్పడుతున్నాయని కొన్ని అధ్యయనాలు తెలియజేస్తున్నాయి. దేశంలో ఇప్పటికే చాలా రాష్ట్రాల్లో పాఠశాలలు పునః ప్రారంభించారు. హర్యానా, నాగాలాండ్ జులై నెలలో పాఠశాలలు ప్రారంభిస్తే, పంజాబ్, ఉత్తరాఖండ్, హిమాచల్ ప్రదేశ్, పాండిచ్చేరి, లక్షద్వీప్ ఈ నెలలో ప్రారంభించాయి. ప్రపంచవ్యాప్తంగా 2020 మార్చి నెల తర్వాత 80 కోట్ల మంది పిల్లలు విలువైన బడి సమయాన్ని కోల్పోయారు. మన దేశంలో 15 లక్షలకు పైగా పాఠశాలలు మూతపడ్డాయి. 24.7 కోట్ల మంది పిల్లలపై ప్రత్యక్ష ప్రభావం పడింది. ఇటువంటి పరిస్థితులలో పాఠశాలలు ప్రారంభించడం ఆశించదగ్గ పరిణామమే. కానీ దానికి తగిన సంసిద్ధత ఏది? పాఠశాలలు ప్రారంభించనున్న నేపథ్యంలో ప్రభుత్వ, ప్రైవేటు ఉపాధ్యాయులందరూ, మధ్యాహ్న భోజన సిబ్బంది, శానిటరీ వర్కర్లు అందరూ తప్పని సరిగా కోవిడ్ వ్యాక్సినేషన్ వేయించుకోవాలని ఆదేశాలు జారీ చేశారు. ఇప్పటి వరకూ 90 శాతం మందికి వ్యాక్సినేషన్ పూర్తయిందని, మిగిలిన వారికి కూడా పూర్తిచేస్తామని ప్రభుత్వం కోర్టుకు సైతం తెలియజేసింది. నిజానికి వ్యాక్సినేషన్ పాఠశాల సిబ్బందికి మాత్రమే చేస్తే చాలా? విద్యార్థుల పరిస్థితి ఏమిటి? తల్లిదండ్రుల పరిస్థితి ఏమిటి? వారికి వ్యాక్సినేషన్ చేయకపోతే కరోనా ప్రభావం ఎక్కువగా ఉంటుంది కదా! దేశంలో ఇప్పటి వరకూ 50 కోట్ల మందికే వ్యాక్సినేషన్ పూర్తి చేశామంటున్న కేంద్ర రాష్ట్ర పభుత్వాలు అందరికీ టీకాలు వేయడానికి ఎంతకాలం పడుతుందో. కరోనా వైరస్ కారణంగా పాఠశాలలను ఇప్పటికీ మూసివేయడం సమంజసం కాదని ఇంకా పాఠశాలలు తెరవకపోతే అది విద్యార్థులపై ప్రతికూల ప్రభావం పడుతుందని పార్లమెంటరీ స్థాయీ సంఘం సిఫార్సు చేసింది. రాజ్యసభ సభ్యులు వినయ సహస్రబుద్దే అధ్యక్షతన గల విద్య, మహిళా శిశు సంక్షేమం, క్రీడలు, యువత వ్యవహారాల స్థాయీ సంఘం ఈ అంశంపై కేంద్ర ప్రభుత్వానికి నివేదిక సమర్పించింది. పాఠశాలల్లో రద్దీ నివారణకు రోజు విడిచి రోజుగానీ, ఉదయం-మధ్యాహ్నం షిఫ్టులలోగానీ తరగతులు నిర్వహించాలని సూచించింది. విద్యార్థులందరూ విధిగా మాస్కులు ధరించాలి. హాజరు సమయంలో ఉష్ణోగ్రతలు పరీక్షించాలి. తరచూ చేతులు కడుక్కునే విధంగా చూడాలి. ఆర్థికంగా వెనకబడిన విద్యార్థుందరికీ శానిటైజర్లు, మాస్కులు అందించాలి. కోవిడ్ ప్రోటోకాల్‌ను చిత్తశుద్ధితో అమలు చేయకుండా పాఠశాలలు తెరవడం సరయిన చర్య కాదు. ఇప్పటికే కర్నాటకలో 272 విద్యార్థులు, తమిళనాడు కేరళలో మరి కొంతమంది విద్యార్థులు కరోనా బారిన పడ్డారన్న వార్త తల్లిదండ్రులను, ఉపాధ్యాయులను కలవరానికి గురిచేస్తున్నది. కరోనా మూడో వేవ్ వచ్చేస్తుందన్న...పరిస్థితులలో డిజిటల్ ప్లాట్‌ఫారం ద్వారా విద్యా బోధనకు కొంతమంది ఆసక్తి కనబరుస్తున్నారు. గణాంకాలు చూస్తే దేశంలో సగటున 37 శాతం స్కూళ్ళ లోనే పని చేసే కంప్యూటర్లు వున్నాయి. 22 శాతం బడుల్లోనే ఇంటర్నెట్ వసతి ఉంది. ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలన్నీ కలిపితేనే ఈ లెక్క. ప్రభుత్వ స్కూళ్ళ లెక్క తీస్తే 11 శాతం బడుల్లోనే ఇంటర్నెట్, 28.5 శాతం విద్యాలయాల్లోనే కంప్యూటర్లు ఉన్నాయనేది చేదు నిజం. దేశంలోని దాదాపు 15 లక్షలకు పైగా పాఠశాలలు, 8.5 కోట్ల మంది అధ్యాపకులు, 26 కోట్ల మందికి పైగా బడి పిల్లల నుంచి సేకరించిన డేటా ఇది. కరోనా వేళ పాఠశాల ముఖం చూసే పరిస్థితి లేని దేశంలోని 26 కోట్ల మందికి పైగా బడి పిల్లలకు ఈ అరకొర ఆన్‌లైన్ చదువులే శరణ్యమయ్యాయి. ఇప్పటికీ కరోనా మూడో వేవ్ ఎప్పుడు మీద పడుతుందో తెలియని భయం. అందుకే, ప్రత్యక్ష తరగతులకు తోడు డిజిటల్ తరగతుల మిశ్రమ అధ్యయన, అభ్యసన విధానం అమలు చేయాలి. కానీ, సాంకేతిక వసతులు, భారతీయ భాషల్లో నాణ్యమైన డిజిటల్ పాఠాలు కొరవడిన ఈ బడులలో పాఠాలు చెప్పేదెలా? కంప్యూటర్లు, ఇంటర్నెట్ కాదు కదా కనీసం మొబైల్ ఫోన్లు కూడా కరవైన బడుగు పిల్లల చదువులు సాగేదెలా? కరోనా దెబ్బతో దేశంలోని డిజిటల్ అంతరం బట్టబయలైంది. కేవలం మూడో వంతు మంది పిల్లలే ఆన్‌లైన్‌లో చదువు కొనసాగించారని గత అక్టోబర్‌లో విడుదలైన వార్షిక స్థాయి విద్యా నివేదిక వెల్లడించిన పరిస్థితి. కానీ ఉపాధ్యాయులకు సైతం డిజిటల్ ప్లాట్‌ఫాం ద్వారా బోధనను అందించే మౌలిక వసతులు, సాంకేతిక జ్ఞానాన్ని అందించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకొన్న దాఖలాలు ఎక్కడా కనపడవు. ఇప్పటి వరకూ జరిగిన అభ్యాస నష్టాన్ని పూరించడానికి తీసుకొన్న చర్యలు మనకు కనిపించవు. ఏదేమైనా, ఒక రకంగా కరోనా మనకు ఓ మేలుకొలుపు. అనేక ప్రాథమిక రంగాల్లో మన వ్యవస్థాగత లోపాలను అదినగంగా నిలబెట్టింది. విద్య, వైద్యం, ఆరోగ్యం లాంటి అనేక కీలక అంశాల్లో... మన అవసరాలకూ, అందుబాటులో ఉన్న వసతులకూ అగాధమంత లోటు ఉందని తేల్చిచెప్పింది. పాలకుల నిర్లక్ష్యాన్ని ఎత్తిచూపింది. ఇప్పుడిక ఈ ఉదాసీనతను వదిలించుకోవడమే మిగిలింది. కరోనా అనంతర కొత్త జీవితానికి అనుగుణంగా బోధనా విధానం మారాల్సిన పరిస్థితి ఏర్పడింది. దానికనుఇంగా ప్రభుత్వం చర్యలు తీసుకొన్నపుడే కోవిడ్ భయాన్ని వీడి బోధానాభ్యసనం సమర్ధవంతంగా సాగుతుంది.

# ప్రభుత్వ నిర్వహణ, ఇంటి నిర్వహణ ఒక లాంటివేనా ?

ప్రభుత్వం తనకు నచ్చిన విధంగా కార్పొరేట్ పన్నును గనుక పెంచితే అంతర్జాతీయ ద్రవ్య పెట్టుబడి కన్నెర్ర చేస్తుంది. వెంటనే ఈ దేశం నుండి తరలిపోతానని బెదిరిస్తుంది. ఒక గృహస్తు ఏ విధంగా అప్పు చేసే విషయంలో నిస్సహాయంగా నిలిచిపోతాడో, ప్రభుత్వం కూడా పన్ను విధించే విషయంలో గాని, అప్పు చేసే విషయంలో గాని అదే విధంగా నిస్సహాయంగా నిలిచిపోతున్నది. ఆ విధంగా నయా ఉదారవాదం ఒక సర్వసత్తాక ప్రభుత్వానికి, ప్రైవేటు వ్యక్తులకు మధ్య తప్పుడు సామ్యాన్ని తీసుకురావడానికే పరిమితం కాకుండా, ఆ తప్పుడు సామ్యాన్నే వాస్తవంగా మార్చడానికి పూనుకుంటుంది. ప్రభుత్వపు సార్వభౌమాధికారాన్ని దాని నుంచి దూరం చేస్తుంది. తాను నిర్దేశించిన పాత్రను మాత్రమే ప్రభుత్వం పోషించేలా నియంత్రిస్తుంది.

పైకి చాలా సరళంగా కనిపించే సామ్యాలు కొన్నిసార్లు మనల్ని తప్పుదోవ పట్టిస్తాయి. కొన్ని సామ్యాలు ప్రమాదకరమైనవి కూడా. ప్రభుత్వ నిర్వహణ గురించి చర్చించేటప్పుడు తరచూ దానిని ఇంటి నిర్వహణతో పోల్చి మాట్లాడడం ఇటువంటిదే. ఒక ఇంటికి వచ్చే ఆదాయానికి మించి ఖర్చులు చేయడం ఎంతో కాలం పాటు కొనసాగించడం సాధ్యం కాదని, ఏదో ఒక దశలో అప్పులవాళ్ళు కొత్త అప్పులు ఇవ్వడం మానేయడమే గాక, పాత బకాయిల కింద ఇంట్లో ఉన్న సామాన్లని కూడా స్వాధీనం చేసుకుంటారని అందరికీ తెలుసు. ఈ పరిస్థితితో ప్రభుత్వ నిర్వహణను పోల్చి ప్రభుత్వాలు ఎల్లకాలమూ అప్పులు చేస్తూ పోవడం సాధ్యం కాదని, అప్పులిచ్చినవాళ్ళు కొత్త అప్పులను ఇవ్వకపోవడమే గాక, ప్రభుత్వ ఆస్థులను పాత బకాయిల కింద జప్తు చేసే పరిస్థితి కూడా వస్తుందని చెప్తుంటారు.

ఈ విధమైన వాదనను మనం ఇప్పటికి చాలా సార్లు విన్నాం. అటు బ్రెట్టన్‌వుడ్ సంస్థలు ప్రపంచబ్యాంక్, ఐఎంఎఫ్ గాని, ఇటు బడ్జెట్ ప్రసంగాల సందర్భంగా మన ఆర్థిక మంత్రి గాని ద్రవ్యలోటును ఎందుకు పరిమితం చేయాలో వివరించేటప్పుడు ఇటువంటి వాదనలనే వినిపిస్తారు. ప్రభుత్వం తన స్తోమతకు మించి ఎంత మేరకు అప్పు చేస్తోంది అన్నది తెలియజెప్పే కొలమానం ఈ ద్రవ్యలోటు. కాబట్టి ద్రవ్యలోటు ఎక్కువగా ఉన్నది అంటే ప్రభుత్వం మరిన్ని కష్టాలను కొనితెచ్చుకుంటున్నది అని భావించాలి-ఇదీ ఆ వాదన సారాంశం. ఈ వాదనను సమర్ధించుకోడానికే ప్రభుత్వ నిర్వహణను ఒక ఇంటి ఆర్థిక నిర్వహణతో పోల్చి మాట్లాడతారు.

అయితే ఇక్కడ కొంత రాయితీ ఇస్తారు. దేశ జిడిపి వృద్ధి చెందుతున్నప్పుడు దాని పర్యవసానంగా ప్రభుత్వానికి వచ్చే పన్ను రాబడి కూడా వృద్ధి చెందుతూ వుంటుంది. కనుక జిడిపితో పోల్చినప్పుడు ఒకే స్థిర నిష్పత్తిలో గనుక ద్రవ్యలోటు కొనసాగుతున్నట్టయితే ఆ మేరకు ద్రవ్యలోటులో పెరుగుదల ఉన్నా దానిని అనుమతించవచ్చు (జిడిపి వృద్ధి రేటు పెరిగినప్పుడు ఆ మేరకు ద్రవ్య లోటును కూడా పెంచుకోవచ్చు). అప్పుడు జిడిపితో పోల్చి దేశానికి ఉన్న అప్పును చూస్తే అది ఒకే మోతాదులో కొనసాగుతుంది కనుక పరవాలేదన్నమాట. ఆ అప్పుకు చెల్లించే వడ్డీరేటు జిడిపి వృద్ధి రేటు కన్నా ఎక్కువ మాత్రం ఉండకూడదు. అప్పుడు అప్పుకు, ఆదాయానికి మధ్య నిష్పత్తి ఒకే విధంగా కొనసాగుతుంది గనుక సర్దుకోవచ్చు. అదే ఆ పరిమితికి మించి గనుక అప్పు చేసి ద్రవ్యలోటును పెంచితే దేశ ఆర్థిక నిర్వహణ అదుపు తప్పిపోతుంది. అందుకే జిడిపిలో ఒక నిర్దిష్ట శాతానికి మించకుండా ద్రవ్యలోటు ఉండాలని (మన దేశానికి 3 నుంచి 4 శాతం) పరిమితి విధిస్తారు. - ఇదే ఐఎంఎఫ్, ప్రపంచబ్యాంకు చేసే వాదన.

ఈ విధంగా ఒక ఇంటి నిర్వహణతో పోల్చి దేశ ఆర్థిక నిర్వహణను నిర్దేశించడం పూర్తిగా తప్పు. అంతేగాక ఇది ప్రమాదకరం కూడా. ఎట్టి పరిస్థితుల్లోనూ ద్రవ్యలోటు పరిమితికి మించి ఉండకూడదన్నదే ఈ వాదన సారాంశం. అందుకోసం ప్రభుత్వ వ్యయాన్ని పరిమితి దాటనివ్వకుండా చూస్తారు. దేశంలో స్థూల డిమాండ్ పడిపోయి, దాని ఫలితంగా భారీ స్థాయిలో నిరుద్యోగం పెరిగిపోయిన ప్రస్తుత పరిస్థితుల్లో కూడా ప్రభుత్వ వ్యయం పెరగకూడదనే ఆదేశిస్తారు. ఇంకో విధంగా చెప్పాలంటే, ఈ తప్పుడు సామ్యం ముందుకు తెచ్చి (ఇంటి నిర్వహణ కు ప్రభుత్వ నిర్వహణకు సామ్యం) లక్షలాదిమంది శ్రామికవర్గ ప్రజల జీవితాలను దానికి బలిచేస్తారు.

ప్రభుత్వం విదేశాలనుండి అప్పులు తెస్తే తప్ప మన దేశ ఆస్తులపై హక్కు కోల్పోవడం అన్న ప్రసక్తి తలెత్తదు. ఎప్పుడు అప్పులు విదేశాల నుండి తేవాల్సిన అగత్యం ఏర్పడుతుంది? మన ప్రభుత్వం తన వ్యయాన్ని పెంచినప్పుడు పెరిగిన డిమాండ్ ను దిగుమతుల ద్వారా అందుకోవడం అన్నది జరిగితే అప్పుడు సంపద బైటకు జారుకుంటుంది. దానిని భర్తీ చేయడానికి విదేశాల నుండి అప్పులు తేవలసిరావచ్చు. ఐతే అటువంటి పరిస్థితి రాకుండా దిగుమతులపై సుంకాలను పెంచడం, ఆంక్షలు విధించడం, ప్రభుత్వ వ్యయాన్ని తగిన పద్ధతిలో నియంత్రించి దిగుమతులు పెరిగే దిశగా డిమాండ్ పెరగకుండా చూసుకోవడం వంటి చర్యలను ప్రభుత్వం చేపట్టవచ్చు.

కనుక విదేశాల నుండి అప్పులు తెచ్చే సందర్భాన్ని పక్కన పెట్టవచ్చు. అప్పుడు ప్రభుత్వం తన వ్యయాన్ని పెంచుకోవడం కోసం అప్పులు చేయవలసివస్తే ఆ అప్పుల్ని ఈ దేశంలో ఉండే వ్యక్తుల నుండి, సంస్థల నుండి సేకరిస్తుంది. ఆ వ్యక్తులపైన గాని, సంస్థలపైన గాని పన్నులు విధించే సార్వభౌమాధికారం ఈ ప్రభుత్వానికి పూర్తిగా ఉంది కదా. ఒకవేళ ద్రవ్యలోటు బాగా పెరిగిపోతూ వుంటే, ప్రభుత్వం ఎప్పుడైనా పన్నుల రేట్లను పెంచి, తద్వారా ఆదాయాన్ని పెంచుకుని, అప్పు భారం పరిమితికి లోబడి వుండేలా చూసుకోవచ్చు.

ఇక ఇంటి నిర్వహణ విషయంలో ఈ విధంగా చేయడం సాధ్యపడుతుందా? అప్పు ఇచ్చేవారిపై మనకు సార్వభౌమాధికారం ఏమీ ఉండదు కదా. కాని ప్రభుత్వానికి ఉంటుంది. ఎప్పుడు అవసరం అయితే అప్పుడు పన్నులు పెంచవచ్చు. తద్వారా ఆర్థిక పరిస్థితి అదుపు తప్పిపోకుండా చూసుకోవచ్చు.

ప్రభుత్వం కోరినప్పుడల్లా అప్పులివ్వడానికి దేశంలో వ్యక్తుల వద్ద, సంస్థల వద్ద తగినంత నిల్వలు ఉండాలి కదా? వారికి మాత్రం ఏ విధంగా వస్తాయి? అన్న ప్రశ్న వస్తుంది. ఐతే ఈ ద్రవ్యలోటు ఏవిధమైన ప్రభావాన్ని కలిగిస్తుంది అన్నది ఇక్కడ చూడాలి. ద్రవ్యలోటు పెరగడం అంటే ప్రభుత్వ వ్యయం పెరగడం. పెరిగిన ఈ వ్యయాన్ని సక్రమంగా నియంత్రించితే ( దిగుమతుల వైపు దారి తప్పిపోకుండా చూసుకుంటే) వ్యయం పెరిగిన మేరకు అదనంగా స్థూల డిమాండ్ పెరుగుతుంది. దానిని అందుకోడానికి అదనంగా ఉత్పత్తి పెరుగుతుంది. దాంతో ఉపాధి కల్పన పెరుగుతుంది. దానివలన ప్రైవేటు వ్యక్తుల, సంస్థల వద్ద అదనంగా పొదుపు పోగుబడుతుంది. ద్రవ్యలోటు ఏ మోతాదులో ఉందో దానితో సమంగా అదనపు పొదుపు పోగుబడేవరకూ ఈ ప్రక్రియ కొనసాగుతుంది. అంటే, ప్రభుత్వం ప్రైవేటు వ్యక్తుల, సంస్థల వద్దనుంచి ఎంత అప్పు తెచ్చి ఖర్చు చేసిందో దానికి సమానమైన స్థాయిలో తిరిగి ప్రైవేటు వ్యక్తుల, సంస్థల వద్ద అదనపు పొదుపు సమకూరుతుంది. కాబట్టి ప్రభుత్వానికి అప్పివ్వడానికి తగిన నిల్వలు లేకపోవడమనే సమస్యే ఉత్పన్నం కాదు.

ప్రభుత్వం ద్రవ్యలోటు పెంచి అప్పు చేసి అదనంగా ఖర్చు చేయడమూ, ఇంటి ఖర్చులకోసం అప్పులు చేయడమూ ఒకటే తరహాకు చెందినవి కావని, రెండింటినీ ఒకే గాటన కట్టకూడదని చెప్పడమంటే దానర్థం ద్రవ్య లోటు పెంచి, అప్పులు చేసి ఖర్చు చేయడమే ఉత్తమమైన మార్గం అని చెప్పడం కాదు సుమా. పైన వివరించినట్టుగా ద్రవ్యలోటు పెంచి అప్పులు తెచ్చి ప్రభుత్వ వ్యయాన్ని పెంచడం వలన అది అంతిమంగా ప్రైవేటు వ్యక్తుల, సంస్థల వద్ద అదనపు పొదుపు పోగుబడడానికి దారి తీస్తుంది. అంటే ప్రైవేటు సంపద పెరగడానికి దారితీస్తుంది. పొదుపు చేయగలిగిన స్తోమత ఉన్నవారు ధనికులే గనుక సమాజంలో ఉన్న ధనికులు మరింత ధనికులు కావడానికి అది దోహదపడుతుంది. అందుచేత ద్రవ్యలోటును పెంచి అప్పులు చేసి ఖర్చు పెట్టే బదులు సంపన్నుల మీద పన్నులు పెంచి ఆ విధంగా సమకూరిన ధనంతో అదనపు వ్యయాన్ని ప్రభుత్వం చేపట్టవచ్చు. అప్పుడు సంపద అసమానతలు పెరగవు. ప్రైవేటు వ్యక్తుల వద్ద ఉండే సంపద ఏమీ తరిగిపోదు. వారి వద్ద నుండి పన్ను రూపంలో అదనంగా ఎంత వసూలైందో దానికి సమానమైన మొత్తం అదనపు పొదుపు రూపంలో తిరిగి వారి వద్దకు చేరుతుంది.

అందుచేత పన్నులు పెంచి ప్రభుత్వం అదనపు వ్యయాన్ని చేపట్టడం ద్రవ్యలోటు పెంచి అదనపు వ్యయాన్ని చేపట్టడం కన్నా మెరుగైనది. అదే సమయంలో ప్రభుత్వం ఎటువంటి అదనపు వ్యయాన్నీ చేపట్టకుండా ఉండడం కన్నా ద్రవ్యలోటు పెంచి అదనపు వ్యయాన్ని చేపట్టడం నయం కదా. ఆ విధంగా చేయడం వలన లక్షలాది మంది శ్రామిక ప్రజల జీవన పరిస్థితులు మెరుగుపడతాయి కదా.

ఇంటి ఖర్చుల కోసం అప్పు చేయడంతో పోల్చి ప్రభుత్వం ద్రవ్యలోటు పెంచడం తప్పు అని వాదించడం వెనుక అసలు ఉద్దేశ్యం ఏమిటి? ఈ విధమైన సామ్యం తీసుకురావడం తప్పు అని చెప్పి వాదించినంత మాత్రాన అంతర్జాతీయ ద్రవ్య పెట్టుబడి ద్రవ్యలోటు పెంచడానికి అంగీకరించదు. పెట్టుబడిదారుల ప్రత్యక్ష పాత్ర లేకుండా ప్రభుత్వమే నేరుగా స్థూల డిమాండ్ ను పెంచడానికి జోక్యం కల్పించుకోవడం వలన పెట్టుబడిదారీ విధానం చేతకానిదని ఒప్పుకున్నట్టు అవుతుంది. సమాజానికి ఇక ఈ పెట్టుబడిదారీ విధానం అవసరం లేదు అన్న వాస్తవాన్ని అంగీకరించవలసి వస్తుంది. అటువంటి పరిస్థితి నుండి తప్పించుకోడానికే ద్రవ్య పెట్టుబడి ఈ సామ్యాన్ని (ఇంటి నిర్వహణకు, ప్రభుత్వ నిర్వహణకు మధ్య), అది తప్పుడు సామ్యం అయినప్పటికీ, ముందుకు తెస్తుంది. తద్వారా ప్రభుత్వం ఆర్థిక రంగంలో జోక్యం చేసుకోకుండా నిశ్చేష్టంగా ఉండిపోయేలా చేస్తుంది.




అదొక్కటే కాదు. నయా ఉదారవాదం వాస్తవానికి ప్రభుత్వ పాత్రను ఒక ఇంటి నిర్వహణ వంటి [illegible] కుదించుకుపోయేలా చేయడానికి కావాలని ప్రయత్నిస్తుంది. ఆ విధంగా ఒక తప్పుడు సామ్యాన్ని వాస్తవంగా మార్చడానికి పూనుకుంటుంది. ఇది నయా ఉదారవాద విధానపు ప్రత్యేకమైన లక్షణం. ఒక ప్రభుత్వాన్ని కాస్తా ఏదో ఒక ప్రైవేటు సంస్థలాగా, ఒక వ్యక్తిగత గృహం లాగా వ్యవహరించే ఆర్థిక యూనిట్‌గా దిగజార్చడమే ఈ విధానపు ఉద్దేశ్యం.

ఇందులో భాగంగానే ప్రభుత్వ రంగాన్ని, ప్రైవేటు రంగాన్ని పోల్చి ఏది ఎక్కువ లాభసాటిగా నడుస్తోందో చూడండంటూ చర్చ లేవనెత్తుతారు. తద్వారా ప్రభుత్వ రంగం లాభసాటి కాదని, అందుచేత నిరుపయోగమని చిత్రీకరించడానికి ప్రయత్నిస్తారు. ప్రభుత్వ రంగం నిర్వహించే పాత్ర కూడా ప్రైవేటు సంస్థల వంటిదేనని ముందుగా ఒక నిర్ధారణకు వచ్చేసి ఆ తర్వాత చర్చ లేవనెత్తడమే ఇందులో కిటుకు. ప్రభుత్వ రంగం అంటే ప్రభుత్వంలో భాగం. అటువంటి ఒక భాగం నిర్వహించే పాత్ర కేవలం ఒక ప్రైవేటు సంస్థ నిర్వహించే పాత్ర మాదిరిగానే పరిమితంగా ఉండాలన్నదే దాని సారాంశం. దానికి అంగీకరించాక ఇక లాభాల ఆర్జనను పోల్చడమొక్కటే మిగులుతుంది. ప్రభుత్వ రంగం పోషించే సామాజిక పాత్ర అంతరించిపోతుంది. ఆ విధంగానే ప్రభుత్వ రంగ బ్యాంకులను ప్రైవేటు బ్యాంకులతో పోల్చడం మొదలుబెట్టాక, ఆ ప్రభుత్వ రంగ బ్యాంకులు తమ లాభాలను పెంచుకోవడం కోసం వ్యవసాయం వంటి ప్రాధాన్యతా రంగాలకు రుణాలివ్వడం నిలిపివేశాయి.

ఒక ఇంటికి, ప్రభుత్వానికి తేడా ప్రభుత్వానికి ఉన్న సార్వభౌమాధికారంలో ఉంది. ఆ అధికారంతోటే ప్రభుత్వం పన్నులు విధించగలుగుతుంది. ఇప్పుడు ప్రైవేటు రంగం విషయంలో ఆ సార్వభౌమాధికారాన్ని ప్రభుత్వం వినియోగించకుండా నిరోధించడం మీద అంతర్జాతీయ ద్రవ్య పెట్టుబడి గురిపెట్టింది. ప్రస్తుతం ప్రభుత్వం అదనపు వ్యయాన్ని చేపట్టాలంటే అందుకు కావలసిన ఆర్థిక వనరులను సమీకరించడానికి కార్పొరేట్ పన్ను పెంచవలసి వుంటుంది. కాని ప్రభుత్వం ఆ విధంగా తనకు నచ్చిన విధంగా కార్పొరేట్ పన్నును గనుక పెంచితే అంతర్జాతీయ ద్రవ్య పెట్టుబడి కన్నెర్ర చేస్తుంది. వెంటనే ఈ దేశం నుండి తరలిపోతానని బెదిరిస్తుంది. ఒక గృహస్తు ఏ విధంగా అప్పు చేసే విషయంలో నిస్సహాయంగా నిలిచిపోతాడో, ప్రభుత్వం కూడా పన్ను విధించే విషయంలో గాని, అప్పు చేసే విషయంలో గాని అదే విధంగా నిస్సహాయంగా నిలిచిపోతున్నది.

ఆ విధంగా నయా ఉదారవాదం ఒక సర్వసత్తాక ప్రభుత్వానికి, ప్రైవేటు వ్యక్తులకు మధ్య తప్పుడు సామ్యాన్ని తీసుకురావడానికే పరిమితం కాకుండా, ఆ తప్పుడు సామ్యాన్నే వాస్తవంగా మార్చడానికి పూనుకుంటుంది. ప్రభుత్వపు సార్వభౌమాధికారాన్ని దాని నుంచి దూరం చేస్తుంది. తాను నిర్దేశించిన పాత్రను మాత్రమే ప్రభుత్వం పోషించేలా నియంత్రిస్తుంది.

కనుక నయా ఉదారవాదం మీద పోరాటం చేయడం అంటే ఆ పోరాట ఎజెండాలో ప్రభుత్వ సార్వభౌమాధికారాన్ని తిరిగి పునరుద్ధరించడం అనే అంశం తప్పకుండా ఉండాలి. ఆ అంశం ఉండాలంటే ప్రభుత్వం వేరే వర్గ స్వభావంతో వ్యవహరించగలగాలి. అంతర్జాతీయ ద్రవ్య పెట్టుబడి ఆధిపత్యాన్ని తిరస్కరించి, కార్మిక-కర్షక ఐక్య సంఘటన మద్దతు మీద ఆధారపడి ప్రజల జీవన పరిస్థితులను మెరుగుపరచడం తన ప్రాధాన్యతగా వున్న ప్రభుత్వం రావాలి.

# శవ రాజకీయాలు చేయడంలో చంద్రబాబు ను మించిపోతున్న లోకేష్

### నరసరావుపేట ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి

నరసరావుపేట, ఆగష్టు 17, ప్రజాపాలన ప్రతినిధి: ఆంధ్రప్రదేశ్ లో శవరాజకీయాలు చేయటంలో చంద్రబాబు నుంచి పోతున్న లోకేష్ అని నరసరావుపేట శాసనసభ్యులు గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి ఘాటుగా విమర్శించారునరసరావుపేట మండలం యలమంద గ్రామం నందు అంగరంగ వైభవంగా రైతు భరోసా కేంద్రం , గ్రామ సచివాలయం, వైఎస్సార్ విలేజ్ హెల్త్ క్లినిక్ ల ప్రారంభోత్సవం.ముఖ్యఅతిధులుగా పాల్గొన్న నరసరావుపేట శాసనసభ్యులు డా.గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి , పార్లమెంట్ సభ్యులు లావు శ్రీకృష్ణ దేవరాయులు , పెదకూరపాడు శాసనసభ్యులు నంబూరు శంకరరావు , చిలకలూరిపేట మాజీ శాసనసభ్యులు మర్రి రాజశేఖర్ .ఈ సందర్భంగా ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో ఎక్కడా లేనివిధంగా ఒకే చోట మూడు ప్రభుత్వ కార్యాలయాలు సర్వాంగసుందరంగా నిర్మాణం చేశామని అన్నారు.ఆగస్ట్ 15 న ప్రకటించిన అవార్డుల్లో రాష్ట్ర స్థాయిలో ద్వితీయ స్థానం కైవసం చేసుకున్నాడని అన్నారు.40 లక్షల రూపాయలతో గ్రామ సచివాలయం, డా.వైఎస్సార్ విలేజ్ క్లినిక్ 17.5 లక్షల రూపాయలతో, 21.80 లక్షల రూపాయలతో రైతు భరోసా కేంద్రం మరియు 15 లక్షల రూపాయలతో సీసీ రోడ్,డ్రైన్స్ నిర్మాణం జరిగిందని అన్నారు.ఈ రెండేళ్ళలోనే ఈ గ్రామంలో దాదాపు 15 కోట్ల రూపాయలతో సంక్షేమ,అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేసామని అన్నారు.చంద్రబాబు కుటిల ప్రశ్నలకు చెంప పెట్టుగా రాష్ట్ర



వ్యాప్తంగా దాదాపు 2.60 లక్షల సచివాలయ ఉద్యోగాలు, 4 లక్షల వలంటీర్ల ఉద్యోగాలు ఇచ్చిన మొనగాడు జగన్మోహన్ రెడ్డి .రైతు భరోసా కేంద్రాలు రైతులకు అండగా నిలుస్తున్నాయని అన్నారు.చంద్రబాబు ఏనాడైన రైతుల దగ్గర నుండి ఒక్క గింజ కొనుగోలు చేశాడా?రైతులకు అండగా నిబడ్డాడా ?శవరాజకీయాలు చేయటంలో లోకేష్ బాబు చంద్రబాబు ని మించిపోతున్నాడు.నాడు వాళ్ళ హయాంలో ఎన్నో హత్యలు, ప్రమాదాలు జరిగాయి ఏనాడైనా లక్ష రూపాయలు ఎక్సగ్రేషియో ప్రకటించారా?నాడు దళిత ఎమ్మార్వో వనజాక్షిని నడిరోడ్డుపై జుట్టుపట్టుకుని లాగి కొట్టారు.....ఏం న్యాయం చేశారు మీరు?ఆంధ్రప్రదేశ్ ను అప్పుల ఊబిలోకి నెట్టేసి నేడు జగన్మోహన్ రెడ్డి ని విమరిస్తావా? అసలు నువ్వు మనిసివేనా చంద్రబాబు?



అని అన్నారు.ఇచ్చిన మాట కోసం సంక్షేమం, అభివృద్ధి తప్పితే వృధాగా ఒక్క రూపాయి ఖర్చు చేయలేదు జగన్మోహన్ రెడ్డి అని అన్నారు.ఈ రెండేళ్ళలో ముఖ్యమంత్రి మీద కానీ, మంత్రుల మీద కానీ ఒక్క అవినీతి మరక అయినా చూపించారా?వచ్చే ఎన్నికల్లో ఈ గడ్డపై వైసీపీ జెండా నిలబెడతాంఅని,ఇంతవరకు ఏ పథకం లో కూడా ఈ గ్రామంలో కుల,మత,ప్రాంత,పార్టీ బేధాలు చూపలేదని అన్నారు.అన్ని పథకాలు అందరికీ ఇస్తాం దైర్యంగా వచ్చి ఓట్లు అడుగుతాం, గెలిచి,నిలిచి చూపుతామని అన్నారు.

## సెప్టెంబర్ 11న జాతీయ లోక్ అదాలత్

పొన్నూరు, ఆగస్టు 17 ప్రజా పాలన ప్రతినిధి:స్థానిక కోర్టులో సెప్టెంబర్ మాసం 11వ తేదీన జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమం జరుగుతుందని పొన్నూరు మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ పొన్నూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఎం.సత్యకుమారి ఒక ప్రకటన లో తెలిపారు. పొన్నూరు మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో జరిగే ఈ కార్యక్రమంలో కక్షిదారులు తమ కేసులను వ్యయ ప్రయాస లకు తావులేకుండా పరిష్కారం పొందవచ్చని సూచించారు. సివిల్, క్రిమినల్, చెక్ బౌన్స్, ప్రిలిటిగేషన్ కేసులు పరిష్కరించ వచ్చని తెలిపారు. కక్షిదారులు నేరుగా గాని వర్చ్యువల్ గా గాని హాజరుకావాలని సూచించారు. కక్షిదారులు మండల న్యాయ సేవాధికార సంస్థ పొన్నూరు వారిని 9492662537 నెంబరుకు వాట్సాప్ ద్వారా సంప్రదించాలని విజ్ఞప్తి చేశారు.

## పోలీస్ భద్రత పథకం ద్వారా చెక్కుల పంపిణీ



గుంటూరు,ఆగష్టు 17, ప్రజాపాలన ప్రతినిధి: గుంటూరు రూరల్ ఎస్పీ విశాల్ గున్ని ఐపీఎస్ ఆదేశాల మేరకు రూరల్ జిల్లా పోలీస్ శాఖలోని వివిధ విభాగాలలో విధులు నిర్వహిస్తూ దురదృష్టవశాత్తు వివిధ కారణాల వలన మరణించిన పోలీసు సిబ్బంది యొక్క కుటుంబ సభ్యులకు పోలీస్ శాఖ తరపున లిభద్రత పథకంలి కింద లభించే నగదు చెక్కులను అందించిన రూరల్ జిల్లా అదనపు ఎస్పీ( అడ్మిన్) శ్రీ వై. రిశాంత్ రెడ్డి ఐపీఎస్ అందించారు.

## పొగాకు జీవితాలను నాశనం చేస్తుంది: డాక్టర్ శ్రీనివాసరావు




వేటపాలెం, ఆగష్టు17 (ప్రజాపాలన ప్రతినిధి): పొగాకు, గుట్కా మొదలైన మత్తు పదార్థాల వల్ల జీవితాలను నాశనం చేస్తుందని జనరల్ హాస్పిటల్ ఒంగోలులోని డీ ఎడిక్షన్ సెంటర్ సైకాలజిస్ట్ శ్రీనివాసరావు అన్నారు. మంగళవారం స్థానిక బండ్ల అద్దెమ్మ మెమోరియల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అధ్వర్యంలో పొగాకు నియంత్రణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ రోజు వేటపాలెం రావడానికి ప్రధాన కారణం డీ ఎడిక్షన్ పై ఆరోగ్య కేంద్ర సిబ్బందికి అవగాహన కల్పించడమన్నారు. 12 సంవత్సరాల తక్కువ వయస్సు నుంచే పిల్లలు గుట్కా, సిగిరెట్, పాన్ పరాగ్, గంజా మోదలైన వాటికి అలవాటు చేసుకొని వ్యసనపరులుగా మారుతున్నరన్నారు. ఈ వ్యసనమే ఒక వ్యాధిగా మారిందన్నారు. పొగతాగడం ఆరోగ్యానికి హానికరం ఇది కాన్సర్‌కు కారకం అని సినిమాల్లో, టీవీల్లో పెద్ద ఎత్తున ప్రచారం నిర్వహిస్తున్నా, పోలీసులు అక్రమంగా పొగాకు ఉత్పత్తులు అమ్మే వారిపై చర్యలు తీసుకుంటున్నప్పటికి వారిని కంట్రోల్ చేసుకోలేకపోతున్నారు. ప్రతి రోజు డీ ఎడిక్షన్ సెంటర్ కు డెంటల్ హాస్పిటల్స్ నుంచి రోగులు వస్తుంటారని వారికి దవడలు తీసివేసే పరిస్థితి ఏర్పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ప్రభాకర్, వైద్య ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## పట్టణంలోని పలు వార్డులలో అధికారులతో కలిసి విస్తృతంగా పర్యటించిన ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు

### దీర్ఘకాలిక సమస్యల పరిష్కారానికి కృషి : ఎమ్మెల్యే



నందిగామఆగష్టు17ప్రజాపాలనప్రతినిధి: పట్టణంలోని 1, 8 మరియు 19, 20 వార్డులలో శాసనసభ్యుడు డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావుమంగళవారం కౌన్సిల్ సభ్యులు ,పార్టీ నాయకులు మరియు నగర పంచాయతీ అధికారులతో కలిసి విస్తృతంగా పర్య టించారు.ఈ సందర్భంగా అనాసాగరంలోని జగనన్న హౌసింగ్ లేఔట్ కాలనీకి వెళ్లే ప్రధాన రహదారికి ప్ర త్యామ్నాయంగా జాతీయ రహదారి నుండి కాలనీ కి మరొక రహదారి ఏర్పాటుపై అధికారులతో కలిసి ఆ యా వార్డుల పరిధిలో స్థల పరిశీలన నిర్వహించారు ,అనంతరం స్థలం సేకరణపై ఆయా భూ యజమాను లతో మాట్లాడి అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.అనంతరం అనాసాగరం లోని 19 వ వార్డు కాలనీలో ఎన్నో ఏళ్లుగా పెండింగ్లో ఉన్న రోడ్డు మరియు డ్రైనేజ్ నిర్మాణానికి సంబంధిం చి మధ్యలో ప్రైవేట్ స్థలం సేకరించాల్సిన అవసరం ఏర్పడడంతో ఆ భూమి యజమానితో అధికారులతో కలిసి చర్చించారు ,ప్రజలకు ఉపయోగకరమైన అం శం కాబట్టి అనుకూలంగా స్పందించాలని ,దానికి అ వసరమైన చర్యలు కూడా చేపట్టేందుకు నగర పం చాయతీ కృషి చేస్తుందని తెలిపారు ,అనంతరం పట్ట ణంలోని 8 వ వార్డులో దీర్ఘకాలికంగా పెండింగ్లో ఉన్న డ్రైనేజీ పారుదలకు అడ్డంగా ఉన్న ప్రైవేటు స్థలం గో డకు సంబంధించిన విషయం పై అధికారులతో కలిసి పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశిం చా రు.ఈ కార్యక్రమంలో నగర పంచాయతీ కమిషనర్ ఎ గ్జిక్యూటివ్ ఇంజనీర్ ,ఎమ్మార్వో ,శానిటరీ ఇన్స్పె క్ట ర్ ,వైస్ చైర్మన్ లు ,కౌన్సిల్ మరియు కోఆప్షన్ సభ్యు లు ,వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నా రు.

# రైతు క్షేమమే.. రాష్ట్ర సంక్షేమం

### రైతు భరోసా రథం ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే మల్లాది విష్ణు



విజయవాడ ప్రజాపాలన ప్రతినిధి: దేశంలో ఎక్కడా లేని విధంగా రైతుల ప్రయోజనం కోసం ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఎన్నో సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేస్తున్నారని సెంట్రల్ నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ మల్లాది విష్ణు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం జిల్లాకు కేటాయించిన రైతు భరోసా రథాన్ని కుందావారి కండ్రికలోని రైతు భరోసా కేంద్రం వద్ద గౌరవ శాసనసభ్యులు జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రచార రథం ద్వారా ప్రదర్శించిన వీడియోని రైతన్నలతో కలిసి ఎమ్మెల్యే గారు తిలకించారు. అనంతరం మల్లాది విష్ణు గారు మాట్లాడుతూ.. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో జిల్లా వ్యవసాయానికి కేంద్ర బిందువుగా విరాజిల్లిందని చెప్పుకొచ్చారు. వైఎస్ ఆశయాలను కొనసాగిస్తూ.. నేడు జగన్మోహన్ రెడ్డి వ్యవసాయ, సాగునీటి ప్రాజెక్టులను అత్యంత ప్రాధాన్యతనిస్తున్నారని పేర్కొన్నారు. రైతు సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగుతున్నారన్నారు. అంతేకాకుండా రైతుల ముంగిటకే వ్యవసాయ పథకాలను తీసుకువచ్చిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. వైఎస్సార్ రైతు భరోసా, ఉచిత పంటల బీమా పథకం, రాయితీ విత్తనాలు, పురుగుమందులు, యాంత్రీకీకరణ పరికరాలు వంటి సంక్షేమ పథకాలతో జగనన్న ప్రభుత్వం రైతులను ఆదుకుంటోందని చెప్పుకొచ్చారు. ఇందులో భాగంగా 'రైతు భరోసా రథం' ద్వారా వ్యవసాయ పథకాలు, సాంకేతిక పరిజ్ఞానం వివరాలు, సస్యరక్షణ చర్యలపై నియోజకవర్గంలో ప్రచారం నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. డిజిటల్ స్క్రిన్ ఉన్న ఈ రథం ద్వారా తొలుత రైతు భరోసా చైతన్య యాత్రలు జరిగే ప్రాంతాల్లో అవగాహన కల్పిస్తున్నట్లు వివరించారు. కార్యక్రమంలో ప్రాథమిక వ్యవసాయ సొసైటీ బ్యాంకు చైర్మన్ మూలగోళ్ల రవీంద్రారెడ్డి, స్థానిక వైఎస్సార్ సీపీ నాయకులు యర్రగొర్ల శ్రీరాములు, గ్రామపెద్దలు దేవిరెడ్డి సాంబరెడ్డి, పిన్నిబోయిన కృష్ణ, వీరయ్య, దేవిరెడ్డి సంజీవరెడ్డి, సాదం శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## ఎం.కె.బేగ్ పాఠశాలలో దిశా యాప్ అవగాహన కార్యక్రమాలు



విజయవాడ,ప్రజాపాలన ప్రతినిధి : ఎం.కె.బేగ్ పాఠశాలలో అజిత్ సింగ్ నగర్ పోలీస్ స్టేషన్ వారి ఆధ్వర్యంలో దిశా యాప్ గురించి అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు.మంగళవారం అజిత్ సింగ్ నగర్ లోని ఎం.కె.బేగ్ పాఠశాలో అజిత్ సింగ్ నగర్ పోలీస్ స్టేషన్ వారి ఆధ్వర్యంలో పాఠశాలలోని సిబ్బందికి,పాఠశాల విద్యార్థినులకు దిశా యాప్ పట్ల అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా స్టేషన్ సిబ్బంది మాట్లాడుతూ డిజిపి గౌతమ్ సవాంగ్.పోలీస్ కమీషనర్ శ్రీనివాస్ ల ఆదేశలమేరకు పాఠశాల సిబ్బందికి,పిల్లలకు దిశా యాప్ పట్ల అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు.ప్రతి ఓక్క మహిళా,విద్యార్థునులు దిశా యాప్ డౌన్ లోడ్ చేసుకోవలసినదాగా కోరారు.



## ప్రజలకు ప్లాస్టిక్ డస్ట్ బిన్ లను పంపిణీ చేసిన ఎమ్మెల్యే డా"మొండితోక జగన్ మోహన్ రావు

నందిగామ. 17ఆగష్టుప్రజాపాలనప్రతినిధి: పట్టణంలోని 10 వ వార్డ్ లో జగనన్న స్వచ్ఛ సంకల్పం కార్యక్ర మంలో భాగంగా చెత్త సేకరణకు ప్రవేశపెట్టిన మూడు రకాల చెత్త డబ్బాలను శాసన సభ్యుడు డాక్టర్ మొం డితోక జగన్ మోహన్ రావు మంగళవారం ప్రజలకు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ పారిశుధ్ధ్య విధానంలో నూతన ఒరవడికి ము ఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి శ్రీకారం చుట్టా రని ,అందులో భాగంగానే జగనన్న స్వచ్ఛ సంకల్పం కార్యక్రమం పేరుతో నూతన పారిశుధ్ధ్య విధానంపై ప్ర జలకు అవగాహన కల్పించడంతో పాటు వారికి మూ డు రకాల చెత్త డబ్బాలను అందించడం జరుగుతుం దన్నారు చెత్తను ప్రజలు ఇష్టారీతిగా పడేయకుండా వారికి అందించిన 3 డబ్బాల్లో తడి, పొడి ,ప్రమాదకర చెత్త వేరువేరుగా వేయాలని ,వాటిని మునిసిపల్ చె త్త రిక్షాలు వచ్చినపుడు అందజేసి ,పరిసరాలు పరిశు భ్రంగా ఉంచుకొని రోగాలబారిన పడకుండా ఉండాల ని పేర్కొన్నారుఈ కార్యక్రమంలో నందిగామ నగర పంచాయతీ చైర్మన్ ,కమిషనర్ ,ఎగ్జిక్యూటివ్ ఇంజ నీ ర్ ,శానిటరీ ఇన్స్పెక్టర్ ,వైస్ చైర్మన్ లు ,కౌన్సిల్ మ రి యు కోఆప్షన్ సభ్యులు ,వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నా యకులు పాల్గొన్నారు.

## ఘనంగా తమిళనాడు తలైవా తిరుమావళన్ జన్మదిన వేడుకలు



కారుపూడి..ఆగ్ట్17...ప్రజాపాలన.. ప్రతినిధి : స్థానిక ఇందిరా గాంధీ బొమ్మ సెంటర్ లో అంబేద్కర్ కాలనీ లో తమిళనాడు పార్లమెంట్ సభ్యులు విముక్తి చిరుతల జాతీయ అధ్యక్షుడు తలైవా తిరుమావళన్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో బెజ్జం రాజా యర్రం సతీష్ ఇతరులు పాల్గొన్నారు.

## మైలవరంలో జర్నలిస్టుల సావదాన దినోత్సవం



మైలవరం ప్రజాపాలన ప్రతినిధి: ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్(ఏ.పి.యు.డబ్ల్యూ.జె) రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు కృష్ణాజిల్లా రూరల్ కమిటీ ఆధ్వర్యంలో జర్నలిస్టులకు అక్రిడిటేషన్లు, బస్ పాసులు, ఇళ్లస్థలాలు, పక్కా ఇళ్లు, హెల్త్ కార్డులు మంజూరు చేయకపోవడం, కరోనాతో చనిపోయిన జర్నలిస్టు కుటుంబాలకు ప్రభుత్వం ప్రకటించిన 5 లక్షల రూపాయలు నేటికి మంజూరు చేయకపోవడం వంటి సమస్యల పరిష్కారం కోరుతూ యూనియన్ కృష్ణాజిల్లా అధ్యక్షులు యు.వెంకట్రావు మరియు మైలవరం నియోజకవర్గ జర్నలిస్టులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేస్తూ నియోజకవర్గ శాసనసభ్యులు వసంత కృష్ణ ప్రసాదుకు మంగళవారం వినతి పత్రాన్ని అందజేశారు. రాష్ట్ర వ్యాప్తంగా కోవిడ్ భారిన పడి మరణించిన జర్నలిస్ట్ కుటుంబాలు ఎదుర్కొంటున్న సమస్యలని అధ్యక్షులు వెంకట్రావు ఎమ్మెల్యేకు వివరించారు. సమస్యలను సావధానంగా విన్న శాసనసభ్యులు వసంత కృష్ణ ప్రసాద్ సానుకూలంగా స్పందించారు. విషయాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళతానని ఈ సందర్భంగా ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏ.పి.యు.డబ్ల్యూ.జె జిల్లా అధ్యక్షులు యు.వెంకట్రావు, స్టేట్ కౌన్సిల్ సభ్యులు మన్నే శ్రీనివాసరావు, జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా ఉపాధ్యక్షులు చండీ నాగప్రసాద్, కార్యవర్గ సభ్యులు పజ్జూరు నాగరాజు, పగడాల శ్రీనివాస్, ఇబ్రహీంపట్నం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కొమ్మూరి వెంకట్రావు, సీనియర్ పాత్రికేయులు ప్రసాదురెడ్డి, రాజారెడ్డి, మురళి, జబ్బార్, బుద్ధారపు వెంకట్రావు తదితర జర్నలిస్ట్ మిత్రులు పాల్గొన్నారు.

## ఉత్తమ ఆర్టీసీ డిపోగా నరసరావుపేట డిపో



గుంటూరు., ఆగష్టు 17, ప్రజాపాలన ప్రతినిధి: ఏ పీ ఎస్ ఆర్ టి సీ నరసరావుపేట డిపో టైర్ల మైలేజీ లో (2.70లక్షలు) జోనల్ స్థాయిలో ఉత్తమ డిపో గా నిలిచిన సందర్భంగా మంగళవారం గుంటూరు నందు జరిగిన అభినందన సభలో జోనల్ ఈ .డి . గిడుగు వెంకటేశ్వరరావు అత్యధిక టైర్ మైలేజీ సాధించిన నరసరావుపేట డిపో మేనేజర్ ఎస్.కె అబ్దుల్ సలామ్ ని గ్యారేజీ ఇంచార్జ్ లావణ్య ని, టైర్ మెకానిక్ కోటేశ్వర రావు ని అభినందిస్తూ నరసరావుపేట డిపో ని ఆదర్శంగా తీసుకుని మిగతా డిపోలు కూడా అత్యధిక టైరు మైలేజి సాధించి రాష్ట్రస్థాయిలో విజయవాడ జోన్ ని ముందుంచాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గుంటూరు రీజినల్ మేనేజర్ రాఘవ కుమార్ , డిప్యూటీ సీఎంఈ శరత్ బాబు మరియు నరసరావుపేట డిప్యూటీ సీటీయమ్ రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# సీఎం జగన్మోహనరెడ్డి చేస్తున్న మంచి కార్యక్రమాలను చూసి తట్టుకోలేకపోతున్నారు

**చిల్లర రాజకీయాలకు ప్రజలు గట్టిగా బుద్ధి చెప్పండి**
**చంద్రబాబును గాలి ముఖ్యమంత్రి అని 23 సీట్లిచ్చారు**
**హత్య జరిగిన 12 గంటల్లో నిందితుడిని పట్టుకున్నాం**
**మంగళగిరిలో ఓడిన శుంఠ సీఎం జగన్‌కు ఛాలెంజా**
**పరామర్శకు ఎందుకు రాలేదని చంద్రబాబును అడగాలి**
**రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి కొడాలి నాని**



విజయవాడ(తాడేపల్లి) ప్రజాపాలన ప్రతినిధి , ఆగష్టు 17: రాష్ట్రంలో సీఎం జగన్మోహనరెడ్డి చేస్తున్న మంచి కార్యక్రమాలను చూసి తట్టుకోలేక చిల్లర రాజకీయాలు చేస్తున్న చంద్రబాబు, లోకేష్ కు ప్రజలు గట్టిగా బుద్ధి చెప్పాలని రాష్ట్ర పౌరసరఫరాలు, వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి కొడాలి శ్రీవెంకటేశ్వరరావు (నాని) పిలుపునిచ్చారు. మంగళవారం తాడేపల్లిలో మంత్రి కొడాలి నాని మీడియాతో మాట్లాడారు. కనీసం ఓటు హక్కు కూడా లేని పిల్లల కోసం రూ. 4 వేల కోట్లు ఖర్చు చేసి రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలలను జాతికి అంకితం చేసి, రెండవ ఫేజ్ పనులను కూడా సీఎం జగన్మోహనరెడ్డి ప్రారంభిస్తే 14 ఏళ్ళు ముఖ్యమంత్రిగా చేసిన చవట దద్దమ్మ చంద్రబాబునాయుడు చూడలేకపోతున్నాడన్నారు. బీటెక్ విద్యార్థినిని దుర్మార్గుడు హత్య చేయడం బాధాకరమన్నారు. అయితే ఈ హత్యను సీఎం జగన్మోహనరెడ్డికి, రాష్ట్ర ప్రభుత్వానికి చంద్రబాబు అంటగడుతూ నాడు - నేడు కార్యక్రమాన్ని కనుమరుగు చేయాలని ప్రయత్నిస్తున్నాడన్నారు. శవ రాజకీయాలు చేస్తున్న చంద్రబాబు, పప్పు నాయుడులను గోతిలో పాతిపెట్టాలన్నారు. రాష్ట్రంలో నడుస్తున్న ఇటువంటి రాజకీయాలను ప్రజలంతా గమనించాలన్నారు. బీటెక్ విద్యార్థిని హత్యకు గురైన 12 గంటల్లో నిందితుడిని పోలీసులు పట్టుకుని జైలుకు పంపారన్నారు. ఆనాడు ఎన్టీఆర్ కు వెన్నుపోటు పొడిచి ఆయన్ను చంపిన దుర్మార్గుడు చంద్రబాబు అని అన్నారు. ముఖ్యమంత్రి పదవిని, పార్టీని దొంగలించిన గజదొంగ చంద్రబాబుకు, హత్య చేసిన నిందితుడికి తేడా ఉందా అని ప్రశ్నించారు. ఇంట్లో కుటుంబ సభ్యులను చంపి గన్‌మెన్ల మధ్య గౌరవమైన స్థానంలో తిరుగుతుంటే ఇటువంటి నేరాలే జరుగుతుంటాయన్నారు. ఆ రోజుల్లో చంద్రబాబును జైలుకు పంపించి ఉంటే దుర్మార్గులు రోడ్లపై పేట్రేగిపోయి ఇటువంటి సంఘటనలకు పాల్పడి ఉండేవారు కాదన్నారు. పప్పు నాయుడు నోటికి వచ్చినట్టు మాట్లాడుతే ప్రజలు చూస్తూ ఊరుకోరని అన్నారు. చంద్రబాబు గాలి ముఖ్యమంత్రి అని భావించడం వల్లే గత ఎన్నికల్లో 23 సీట్లు ఇచ్చి ఇంటికి పరిమితం చేశారన్నారు. పదవి కోసం వేలాడే చంద్రబాబు కడుపున లోకేష్ లాంటి చవట దద్దమ్మ పుడతాడన్నారు. మంగళగిరిలో ఓడిన శుంఠ సీఎం జగన్మోహనరెడ్డికి ఛాలెంజ్ లు చేస్తున్నాడన్నారు. జ్ఞానం లేని వెధవల మాటలను పట్టించుకోవాల్సిన అవసరం లేదన్నారు. రాష్ట్రంలో ఏ మహిళ పై దాడులు జరగకూడదన్న ఉద్దేశ్యంతోనే ప్రభుత్వం దిశ చట్టం తీసుకు వచ్చిందన్నారు. దిశ యాప్ ను కూడా రూపొందించామన్నారు. చిన్న చిన్న లోపాలు ఉంటే వాటిని కూడా సరిచేసుకుంటూ ముందుకు పోతామన్నారు. రాష్ట్రంలో ఉన్న ఆడపడుచులు అందరినీ కాపాడే బాధ్యత ప్రభుత్వం తీసుకుంటుందన్నారు. లోకేష్ ఒక పనికిరాని వెధవ అని, వైసీపీ నా కొడుకులు అంటే పప్పు నా కొడక అని అంటారన్నారు. చంద్రబాబును కూడా ఒళ్ళంతా మచ్చలున్న గజ్జి కుక్క అంటారన్నారు. పరామర్శకు ముఖ్యమంత్రి రాలేదని అడుగుతున్న లోకేష్ ఖాళీగా ఉన్న చంద్రబాబు ఎందుకు రాలేదో అడిగితే బాగుంటుందని మంత్రి కొడాలి నాని సూచించారు.

# ధ్రువీకరణ లేని వారి ఆస్తులపై రీ సర్వే ద్వారా హక్కులు !!: కలెక్టర్ జె. నివాస్






మచిలీపట్నం, ప్రజాపాలన ప్రతినిధి: గ్రామంలోని ప్రతి నివాసాన్ని,ఇంటి స్థలాలను రోవర్లతో డిజిటల్ విధానంలో కొలతలు వేశారని, యజమాని వివరాలను కంప్యూటర్లలో నమోదు చేసి..ఇంటి హక్కుల టైటిల్స్ సిద్ధం చేసి ఏళ్లుగా నివాసం ఉంటున్నా ఎలాంటి ధ్రువీకరణలేని వారికీ రీ సర్వే ద్వారా సదరు ఆస్తులపై హక్కులు ఏర్పడతాయని కృష్ణాజిల్లా కలెక్టర్ జె. నివాస్ తెలిపారు. మంగళవారం మధ్యాహ్నం ఆయన మచిలీపట్నం మండల పరిధిలోని పొట్లపాలెం గ్రామాన్ని సందర్శించారు. గ్రామ పంచాయితీ కార్యాలయంలోని రైతుభరోసా కేంద్రం వద్ద 'వైఎస్సార్ జగనన్న శాశ్వత భూహక్కు-భూరక్ష' పథకం కింద జరుగుతున్న రీసర్వే కార్యక్రమం ఏ విధంగా అమలవుతుందనే విషయంపై కలెక్టర్ పలువురు అధికారులతో సమీక్షించారు. కేంద్ర బృందం గ్రామస్థాయిలో రీ సర్వే తీరును పరిశీలించేందుకు బుధవారం పొట్లపాలెం గ్రామాన్ని పర్యటించనుంది. ఈ నేపథ్యంలో జిల్లా కలెక్టర్ జె. నివాస్ వివిధ శాఖల అధికారులకు పలు సూచనలు చేశారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో డ్రోన్, రోవర్ల సహకారంతో భూసర్వే సమగ్ర సర్వే కోసం పంచాయతీ కార్యదర్శులు, డిజిటల్ అసిస్టెంట్లు, గ్రామ సర్వేయర్లు ఏ విధంగా మ్యాప్ ను రూపొందించారో జిల్లా కలెక్టర్ అడిగి తెలుసుకొన్నారు. ల్యాండ్ అండ్ రికార్డ్స్ , రెవిన్యూ , పంచాయితీ అధికారులతో రీ సర్వే కు సంబంధించిన పలు సూచనలు కలెక్టర్ తెలియచేశారు. రీ సర్వే ద్వారా భవిష్యత్తులో భూ వివాదాలకు చరమగీతం పడనుందని ఆయన అన్నారు. ఇళ్ళ, ఇంటి స్థలాలపై తమ పేరిట హక్కులు కల్పించడంపై పొట్లపాలెం గ్రామస్తులు పలువురు గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ప్రయోగాత్మక రీ-సర్వేతో పెరిగిన పొలాల్లో సర్వే నెంబర్లుపెరిగాయిని పొట్లపాలెం గ్రామంలో గతంలోని సర్వే నెంబర్ల కన్నా అధికంగా రీ-సర్వే తర్వాత వీటి సంఖ్య పెరిగిందని ,మొదటి నుంచి వస్తున్న సర్వే నెంబర్లకు అనుబంధంగా మ్యూటేషన్ చేయించుకున్న రైతులు... 1, 2, లేదా పేర్లతో పట్టాలు పొందారు. దీనివల్ల సర్వే నెంబర్లు పెరిగాయిని దీంతో పలు పంచాయితీలకు ఆదాయం పెరగనుందని కలెక్టర్ గ్రామస్థులకు తెలిపారు . కేంద్రబృందం పరిశీలనకు వచ్చినపుడు పొట్లపాలెం గ్రామంలో ఎవరైనా ఇంగ్లీష్ మాట్లాడగలవారెవరైనా ఉంటే వారిని రీ సర్వే గురించి మాట్లాడే అవకాశం ఇద్దామని కలెక్టర్ అధికారులకు చెప్పారు. ఎవరూ ముందుకు రాని పక్షంలో అనువాదం చేసి గ్రామస్తులకు అర్ధమయ్యేలా వివరించాలని ఆదేశించారు . ప్రస్తుత వాతావరణాన్ని దృష్టిలో వర్షంలో కేంద్ర బృందం ఇబ్బంది పడకుండా పొట్లపాలెం పంచాయితీ కార్యాలయం వద్ద వాటర్ ప్రూఫ్ షామియానాలు వేయాలని ఫోటో ఎగ్జిబిషన్ ను నూతనంగా నిర్మించిన రైతు భరోసా కేంద్రంలో ఏర్పాటుచేయాలని కలెక్టర్ జె. నివాస్ సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ డాక్టర్ కె. మాధవీలత, జిల్లా పంచాయితీ అధికారిణి ఏ.డి. జ్యోతి, మచిలీపట్నం రెవిన్యూ డివిజనల్ అధికారి ఎన్.ఎస్.కె. ఖాజావలి, డి ఎల్ పి ఓ. ఐ. జ్యోతిర్మయి, మచిలీపట్నం తహశీల్దార్ సునీల్ బాబు, ఆర్ ఐ యాకూబ్ తదితర అధికారులు పాల్గొన్నారు.

# అవినీతిని ఈ-రూపీ తగ్గిస్తుందా?

మనప్రజలను పీడిస్తున్న ప్రధాన వ్యాధులలో క్షయ ఒకటి. ఆ వ్యాధి చికిత్సకు తొమ్మిది నెలల పాటు ప్రతిరోజూ మందులను విధిగా తీసుకోవాలి. క్షయ నివారక మందులను రోగులకు చేరవేసేందుకు ప్రభుత్వం ఆరోగ్య సేవా కార్యకర్తలను నియమించడం ఒక ప్రశంసనీయమైన పని. ప్రభుత్వాధికారులు మందులను కొనుగోలు చేస్తారు. క్షేత్ర కార్యకర్తలు వాటిని రోగులకు అందజేస్తారు. ఈ ప్రక్రియ అవినీతికి అనేక అవకాశాలను కల్పిస్తోంది. దాంతో అవినీతిని అదుపు చేసి, ప్రభుత్వాధికారుల ప్రమేయం ఏ మాత్రం లేకుండా క్షయ రోగులకు నేరుగా మందులు అందజేసేందుకు కేంద్రప్రభుత్వం ఈ-రూపీ విధానాన్ని ప్రవేశపెట్టింది. ఈ విధానంలో ఒక ప్రత్యేక ఈ-రూపీ ఓచర్‌ను జారీ చేస్తున్నట్టు ప్రభుత్వం క్షయ రోగి, నిర్దిష్ట దుకాణదారులు, నియమిత బ్యాంకుకు ఏకకాలంలో తెలియజేస్తుంది. రోగికి, అతని మొబైల్‌ఫోన్ ద్వారా ఒక కోడ్ అందుతుంది. నిర్దిష్ట మందుల దుకాణాలలో ఏదో ఒక దానికి అతడు వెళ్లి ఆ కోడ్‌ను చూపించి మందులు తీసుకుంటాడు. ఆ దుకాణదారుడు ఆ కోడ్‌ను నియమిత బ్యాంక్‌కు పంపిస్తాడు. సదరు బ్యాంక్ ఆ మందుల ఖరీదును మందుల దుకాణం ఖాతాలో జమ చేస్తుంది. ఈ ప్రక్రియ వల్ల మందుల కొనుగోలులో ప్రభుత్వోద్యోగుల ప్రమేయానికి ఎలాంటి ఆస్కారం ఉండబోదు. కనుక అవినీతికి అవకాశాలు తక్కువ. ఈ-రూపీ వల్ల మరో ప్రయోజనం ఏమిటంటే రోగి తాను ఇష్టపడిన దుకాణంలో మందులు కొనుగోలు చేసుకోగలుగుతాడు. కనుక ఈ పథకం సంపూర్ణంగా స్వాగతించదగినది. అయితే ఈ పథకం కూడ భ్రష్టమార్గం పట్టేందుకు అవకాశాలు అనేకం ఉన్నాయి. ప్రజాపంపిణీ వ్యవస్థ కింద అందచేసే ఆహారధాన్యాల అక్రమవిక్రయాలను ఇందుకొక ఉదాహరణగా తీసుకోవచ్చు. ఈ అనియత మార్కెట్ చాలా గ్రామాలలో సువ్యవస్థితమై ఉంది. తమకు అందుతున్న ఉచిత ఆహారధాన్యాలను లబ్ధిదారులు విక్రయించుకుని నగదు చేసుకోవడం ఆనవాయితీగా ఉంది. వారు ఆ తిండిగింజలను మార్కెట్ ధర కంటే తక్కువ ధరకు విక్రయిస్తారు. ఇదే విధంగా రోగి, ప్రభుత్వం తనకు పంపిన కోడ్‌ను, నిర్దిష్ట మందుల కోసం కాకుండా ఏదో ఒక టానిక్ కొనుగోలుకో లేదా నగదు చేసుకోవడానికో ఉపయోగించుకోవచ్చు. మందుల దుకాణం యజమాని ఈ-ఓచర్‌పై ఆ రోగికి రూ. 70 చెల్లించి, బ్యాంకు నుంచి రూ. 100 పొందవచ్చు. మరో ముఖ్యమైన విషయమేమిటంటే ఈ-రూపీ విధానం ప్రజాస్వామ్య మౌలికభావనకు విరుద్ధమైనది. ప్రజలు స్వతంత్రులని మనం విశ్వసిస్తాం. ఏది మంచో ఏది చెడో వారు అవగతం చేసుకోగలుగుతారు. ఆ వివేచనతోనే సరైన నాయకుడిని తమ ప్రతినిధిగా చట్టసభకు పంపుతారు. ఈ ప్రకారం రసాయన ఎరువుల వాడకం, పౌష్టికాహారాన్ని తీసుకోవడం, క్షయ నివారణ మందులను నిరంతరం తీసుకోవడం మొదలైన అంశాలలోని మంచి చెడులను కూడా అర్థం చేసుకోగలుగుతారు. ఈ అవగాహనకు పరిమితులు కల్పించేది డబ్బు మాత్రమే. ప్రజలు స్వతంత్రులని విశ్వసించినప్పుడు డబ్బును ఎరువులు, ఆహారం, మందుల కొనుగోలుకు ఎలా ఉపయోగించాలో అన్న విషయమై కూడా నిర్ణయాలు తీసుకోగలరని భావించాలి. అలాంటప్పుడు ఎరువులు, ఆహార ధాన్యాలు, మందుల పంపిణీకి పథకాలు రూపొందించవలసిన అవసరమే లేదు. వాటికి బదులుగా ప్రజలకు నగదు రూపేణా ఆర్థిక సహాయమందించాలి. తద్వారా తాము కోరుకున్న దుకాణంలో మందుల కొనుగోలు చేసుకునేందుకే కాకుండా అసలు మందులు, ఎరువులు, ఆహారధాన్యాల కొనుగోలు విషయమై సొంత నిర్ణయం తీసుకునే సాధికారిత కల్పించాలి. వందల సంఖ్యలో ఉన్న సంక్షేమ పథకాలను విలీనం చేసి ప్రజలకు నేరుగా డబ్బు సమకూర్చవచ్చు. ప్రజలకు సమాచారం సమకూర్చడం ప్రభుత్వ బాధ్యతలలో ఒకటి. సంక్షేమ పథకాలను అమలుపరిచేందుకు అధికసంఖ్యలో ఉద్యోగులను నియమించవలసి ఉంది. ఇందుకు బదులుగా క్షయ వ్యాధి నివారణకు నెలల తరబడి మందులు విధిగా తీసుకోవలసిన అవసరం గురించి ప్రజలలో అవగాహన పెంపొందించేందుకు ఒక విస్తృత ప్రచార కార్యక్రమాన్ని ప్రారంభించాలి. ఎరువులు, ఆహార ధాన్యాల కొనుగోలుకు కూడా ఇది వర్తిస్తుంది. ఆ విధంగా సమాచార వ్యాప్తి, ప్రజల స్వతంత్ర నిర్ణయ శక్తికి తోడై మంచి ఫలితాలను సాధించగలుగుతుంది. అయితే ఇలా ప్రజాహిత సమాచార వ్యాప్తి బాధ్యతను నిర్వర్తించే విషయంలో ప్రభుత్వోద్యోగులు శ్రద్ధ చూపడం లేదు. దాని వల్ల తమకేమీ ప్రయోజనం సమకూరకపోవడమే అందుకు కారణం.



# మోదీ 'అమృత' ఎజెండా

స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఎర్రకోటపై నుంచి చేసిన ప్రసంగం భారతీయుల కళ్ల ముందు ఒక సుందర స్వప్నాన్ని ఆవిష్కరించిందనడంలో సందేహం లేదు. ప్రస్తుతం దేశంలో జరుగుతున్న అభివృద్ధిని మరింత వేగవంతం చేసేందుకు ఆయన 'గతి శక్తి' పేరిట ప్రజలముందుంచిన ఎజెండా కోట్లాది ప్రజల కలలను సాకారం చేసే భారీ బృహత్ ప్రణాళిక. వందలక్షల కోట్లకు పైగా నిధులతో చేపట్టే ఈ పథకం, మన యువతకు మన దేశంలోనే ఉపాధి అవకాశాలు లభించేలా చేసేందుకు ఆధునిక మౌలిక సదుపాయాలు, మౌలిక వసతుల నిర్మాణంలో మోదీ ప్రభుత్వం అనుసరిస్తున్న సమగ్ర సంపూర్ణ విధానంలో భాగమే. రానున్న పాతికేళ్లలో భారత దేశ ప్రజల సౌభాగ్యాన్ని సరికొత్త, సమున్నత శిఖరాలకు తీసుకు వెళ్లేందుకు, పట్టణాలకు- గ్రామాలకు మధ్య అంతరం లేని భారత దేశాన్ని సృష్టించేందుకు ప్రపంచంలో లభించే ప్రతి ఆధునిక సదుపాయం మనదేశంలో కూడా లభించేందుకు చేపట్టే కార్యాచరణ ప్రణాళికను మోదీ తన ప్రసంగంలో ఆవిష్కరించారు. ఈ రాబోయే పాతికేళ్ల కాలాన్ని ఆయన 'అమృత కాలం'గా అభివర్ణించారు. ఈ దేశంలో ఒక ఆరోగ్యకరమైన, అభివృద్ధితో కూడిన, నిర్మాణాత్మకమైన మార్పు గురించే మోదీ తపన చెందుతున్నట్లు ఆయన ప్రసంగంలో ప్రతి అక్షరం స్పష్టం చేసింది. వంద శాతం గృహ విద్యుత్ కనెక్షన్లు, వంద శాతం మరుగుదొడ్ల నిర్మాణం, గ్రామాలకు వంద శాతం రోడ్లు, వంద శాతం ప్రజలకు బ్యాంకు ఖాతాలు, ఆయుష్మాన్ భారత్ కార్డులు, వంద శాతం ప్రజలకు నివాసాల గురించి, ప్రతి ఇంటికీ కొళాయి నీరు గురించి ఆయన మాట్లాడారు. వీటిలో అనేక లక్ష్యాలు ప్రభుత్వం ఇప్పటికే పూర్తి చేసిందని, సాధ్యమైనంత త్వరలో మిగతావన్నీ పూర్తి చేస్తామని ఆయన ప్రకటించారు. గ్రామాలకు ఆప్టికల్ ఫైబర్ నెట్‌వర్క్ డేటా, ఇంటర్నెట్ గురించి చెప్పారు. సందుగొందుల్లో, వీధుల్లో ఇంటింటికీ వెళుతూ అరుస్తూ కూరగాయలు, వస్తువులు అమ్ముకునే వీధి వర్తకుల గురించి కూడా ఆయన తన ఎర్రకోట ప్రసంగంలో ప్రస్తావించారు. వీరందర్నీ బ్యాంకింగ్ వ్యవస్థతో అనుసంధానం చేయడం గురించి ఆయన మాట్లాడారు. వెనుకబడిన వర్గాలు, పౌష్టికాహారం సరఫరా, ఆదివాసీలు, దళితుల గురించి, సాధారణ ప్రజానీకంలోని పేదల గురించి ఆయన ప్రత్యేకంగా మాట్లాడారు. చిన్న రైతులకు పథకాల ద్వారా గరిష్ఠ లబ్ధి లభించడం గురించి, వారికివ్వాల్సిన రుణాల గురించి, గ్రామీణ జన జీవనంలో మార్పు గురించి ఆయన మాట్లాడారు. 12 లక్షల కోట్లను ఇంధనం దిగుమతికోసమే వెచ్చిస్తున్నామని, ఈ రంగంలో కూడా స్వయం సమృద్ధి సాధించాల్సిన అవసరం ఉన్నదని ఆయన చెప్పారు. ఎర్రకోటపై మోదీ చేసిన ఈ చరిత్రాత్మక ప్రసంగం ఆయన పాలనపై శ్వేతపత్రమే కాదు, రాబోయే కాలంలో ప్రభుత్వం చేయాలనుకున్న పనులకు ఒక లక్ష్య నిర్దేశిత పత్రం. ఈ దేశంలో మార్పు గురించి మన ప్రధానమంత్రి మాట్లాడితే మన ప్రతిపక్షాలు మాత్రం ఆ మార్పుకు అవరోధకులుగా మారుతూ అడుగడుగునా అడ్డుతగులుతున్నాయని ఇటీవల ముగిసిన పార్లమెంట్ వర్షాకాల సమావేశాలను చూసిన వారెవరికైనా అర్థమవుతుంది. మొత్తం సమావేశాలను ప్రతిపక్షాలు స్తంభింపచేశాయి. ప్లకార్డులు, నినాదాలతో ఉభయ సభల కార్యక్రమాలను అస్తవ్యస్తం చేశాయి. గతంలో కూడా ప్రతిపక్షాలు పార్లమెంట్ సమావేశాలను స్తంభింపచేశాయి. కాని ఇంత ఘోరంగా ఏ ప్రతిపక్షమూ ప్రవర్తించలేదు. పార్లమెంట్‌లో ప్రజలు మెజారిటీతో ఎన్నుకున్న పార్టీలకు బిల్లులను ప్రవేశపెట్టే అధికారం ఉంటుంది. ప్రతిపక్షానికి ఆ బిల్లుల్లో ఉన్న లొసుగులను వేలెత్తి చూపే అధికారమూ ఉంటుంది. దీని వల్ల ప్రజలకు కాని, బయటి ప్రపంచానికి కానీ బిల్లుల ప్రయోజనం గురించి తెలుసుకునే ఆస్కారం ఉంటుంది. కానీ సమావేశాలు ప్రారంభమైనప్పటి నుంచీ గందరగోళం సృష్టించడానికి ప్రతిపక్షాలు సిద్ధపడ్డ తర్వాత బిల్లులు చర్చ లేకుండా ఆమోదం పొందాల్సి వస్తే దానికి బాధ్యులు ఎవరు? అసలు ప్రధానమంత్రి తన మంత్రివర్గాన్ని కూడా సభకు పరిచయం చేయకుండా అడ్డుకున్న వారికి ఆయన చేపట్టే మార్పుల గురించి ఎందుకు ఆసక్తి ఉంటుంది? అందుకే ప్రధానమంత్రి ఎర్రకోటపై దేశ ప్రజలను ఉద్దేశించి దాదాపు 88 నిమిషాల పాటు చేసిన ప్రసంగంలో తన ఆశయాలను, ఆలోచనలను, భవిష్యత్ ప్రణాళికలను ప్రజలకు వివరించారు. పార్లమెంట్‌ను ప్రతిపక్షాలు అడ్డుకుంటే తన భావాలను చెప్పుకోవడానికి మోదీకి ఎన్నో వేదికలున్నాయి. వాటిలో అన్నిటికన్నా ముఖ్యమైన చరిత్రాత్మక వేదిక ఎర్రకోటపై స్వాతంత్ర్యదినోత్సవం సందర్భంగా చేసే ప్రసంగం. అసలు వారు ఎప్పుడైనా పార్లమెంట్‌లో కానీ, బయట కానీ మోదీని, బిజెపిని దుమ్మెత్తి పోయడమే కాని నిర్మాణాత్మకమైన, ఆరోగ్యకరమైన చర్చల్లో పాల్గొన్నారా? కంటోన్మెంట్ బోర్డులపై చర్చ జరగాల్సిన రక్షణ శాఖ కమిటీ సమావేశానికి వచ్చిన రాహుల్ గాంధీ సరిహద్దుల గురించి చర్చించాలని డిమాండ్ చేసి వాకౌట్ చేయడం హాస్యాస్పదం కాదా? సాగు చట్టాలపై చర్చకు డిమాండ్ చేసి చర్చ జరుగుతుంటే కాగితాలు చించేసి సభను అడ్డుకోవడం దుర్మార్గం కాదా? ప్రధానమంత్రి కూడా ప్రతిపక్షాలను వారి మానాన వారికి వదిలేసి నేరుగా ప్రజలతో సంభాషణను చేపట్టారు. గడచిన ఏడు సంవత్సరాల్లో తాను చేసిన పనుల గురించి వివరిస్తూనే రాబోయే పాతికేళ్లకోసం తన ఎజెండాను వివరించారు. ప్రతిపక్షాలు కూపస్త మండూకాల్లా వ్యవహరిస్తుంటే ఆయన భవిష్యత్‌లో వాస్తవం కాగలిగిన విశాల స్వప్నాలను ప్రజలకు ఆయన వివరించారు. ఆయన ఎప్పుడూ తనను ప్రజలకు నాయకుడుగా కాక ప్రధాన సేవకుడుగా భావించుకుంటారు. ఎర్రకోట ప్రసంగంలో కూడా ప్రజలే ప్రధానం అనే దృక్పథాన్ని అధికార యంత్రాంగంలో ప్రవేశపెట్టడం కోసం 'మిషన్ కర్మయోగి' అనే సామర్థ్య నిర్మాణ కార్యక్రమాన్ని ప్రారంభించామని ప్రకటించారు. మన దేశంలో ఇప్పుడు ఈ 'మిషన్ కర్మయోగి'కి సారథి మన ప్రధానమంత్రే. ఆయనే అసలు సిసలైన కర్మయోగి.

# అధికారుల వ్యవహారంతో తలనొప్పి

తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులకు ఇప్పుడిప్పుడే తెలిసి వస్తున్నట్టుంది. కొంతలో కొంత తెలంగాణ నయం. ఆంధ్రాలో అయితే అసలు ఉద్యోగస్థులు సచివాలయానికి వస్తారో,లేదో తెలియని స్థితి. నిన్నామొన్నటివరకూ కోవిడ్ వంక, అంతకుముందు మూడు రాజధానుల గొడవ. ఇంకా వెనుకకు వెళితే హైదరాబాద్ నుంచి తరలింపు. ఇలా రకరకాల కారణాలతో ఉద్యోగులైతే కార్యాలయాలకు చాలా కాలంగా డుమ్మా కొడుతున్నారు. నవ్యాంధ్ర ప్రదేశ్ కు సంబంధించి ప్రభుత్వోద్యోగులు పాలనను గాలికి వదిలేశారన్న విషయం ముఖ్యమంత్రి ఆవేదనతోనే తేటతెల్లమైంది. వారానికి అయిదే రోజులు పని. అందులోనూ సోమవారం మధ్యాహ్నం వరకూ సెక్రటేరియట్ లో ఉద్యోగులు కనిపించరు. శుక్రవారం మధ్యాహ్నం నుంచే మూటాముల్లె సర్దుకుని వెళ్లిపోతుంటారు. ఈ మధ్య కాలంలో అది కూడా సక్రమంగా జరగడం లేదు. ఎవరు ఎప్పుడు వస్తారో చెప్పలేకపోతున్నారు. ఈ సమస్య చాలా కాలం నుంచే ఉంది. ఇటీవలి కాలంలో మంత్రులు, ఎమ్మెల్యేలకు సైతం అధికారులు, ఉద్యోగులు అందుబాటులో లేకపోవడంతో ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి దృష్టికి వచ్చింది. దీనిపై ఆయన స్పందించారు. ప్రధాన కార్యదర్శిని కూడా స్పందింప చేశారు. కానీ దీంతోనే సమస్య తీరిపోతుందా? అంటే ఎవరూ చెప్పలేకపోతున్నారు. రాష్ట్రాల విభజన తర్వాత అత్యధికంగా ప్రయోజనాలు పొందింది ఉద్యోగ వర్గాలే. పోటీలు పడి మరీ రెండు రాష్ట్రాలు ఉద్యోగులకు ఫిట్ మెంటులు అందచేశాయి. వేతనాలు బారీగా పెరిగాయి. పదవీ విరమణ వయసును 58 నుంచి 61 వరకూ పెంచారు. మరోవైపు పదోన్నతులకు అవకాశం వచ్చింది. ఇన్నిరకాలుగా ప్రయోజనం పొందినప్పటికీ అలసత్వం నెలకొంటూనే ఉంది. ఆంధ్రప్రదేశ్ తన రాజధానిని అమరావతికి మార్చుకుంది. ఇందుకు గాను ఉద్యోగ వర్గాలను బతిమలాడుకోవాల్సిన పరిస్థితి వచ్చింది. హైదరాబాద్ లో సుదీర్ఘకాలంగా సెటిల్ అయిన ఉద్యోగులు అమరావతి వెళ్లడానికి ఇష్టపడలేదు. అయిదురోజుల పనిదినాలను ప్రవేశపెట్టారు. అనేక రకాల రాయితీలు, సదుపాయాలు, వసతులు కల్పించారు. తప్పని సరి పరిస్థితుల్లోనే ఉద్యోగులు కదిలారు. . అయినా కుటుంబ నివాసాలను చాలామంది హైదరాబాద్ లోనే ఉంచేసుకున్నారు. కేవలం ఉద్యోగం నిమిత్తం వెళ్లివచ్చేసేలా షటిల్ సర్వీసులను ఏర్పాటు చేసుకున్నారు . ప్రభుత్వానికి ఈ తతంగం అంతా తెలిసినప్పటికీ ఏం చేయలేని నిస్సహాయ స్థితిలో పడిపోయింది. గడచిన అయిదు సంవత్సరాలుగా ఇదే తంతు.ముఖ్యమంత్రి జగన్ ఉద్యోగులు, అధికారుల తీరుపై వస్తున్న ఫిర్యాదులను పరిశీలించి ఆగ్రహం వ్యక్తం చేశారు. కానీ ఉద్యోగులు ఇప్పటికే సర్వం సహా ఇష్టారాజ్యమైన వ్యవస్థను నెలకొల్పుకున్నారు. చంద్రబాబు నాయుడి హయాంలోనే మూడేళ్లు ఇలా గడిచిపోయింది. అమరావతి లో అరకొర వసతుల కారణాన్ని సాకుగా చెబుతూ వచ్చారు ఉద్యోగులు . వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే మూడు రాజధానుల పల్లవి అందుకోవడంతో వారికి మరింతగా కలిసి వచ్చింది. అనిశ్చిత పరిస్థితిలో వారిని పట్టించుకునే నాథుడు కరవు అయ్యాడు. విభాగాధిపతులు, కార్యదర్శులు చూసీచూడనట్లు వ్యవహరించసాగారు. అందులోనూ గడచిన ఏడాదిన్నర కాలంగా కరోనా పేరుతో ఎవరూ సరిగా కార్యాలయాలకు రావడం లేదు. హైదరాబాదులో కుటుంబాలు ఉన్నవారు సాకులు చెబుతూ అక్కడే గడుపుతున్నారు. బయోమెట్రిక్ విధానంలో అటెండెన్స్ కూడా నిలిపివేయడంతో వచ్చినా రాకపోయినా అడిగేవారు ఉండటం లేదు. పైపెచ్చు అంతా కలిసి సెలవులను పంచుకునే కొత్త పద్ధతిని పెట్టుకున్నారు. దీనివల్ల నామమాత్రంగానే విధులకు వస్తున్నప్పటికీ, అందరూ డ్యూటీలో ఉన్నట్లుగానే చూపించుకుంటున్నారు. పై అధికారులు పట్టించుకోవడం లేదు. ఇప్పటికే క్రమశిక్షణ రాహిత్యం నెలకొంది. ఉద్యోగులకు ముఖ్యమంత్రులు ఆదర్శంగా ఉండాలి. తెలంగాణ ముఖ్యమంత్రి సచివాలయానికి ఏనాడూ రాలేదు. ఇప్పుడైతే కొత్త సచివాలయం నిర్మాణం చేపట్టారు. మరో ఏడాది వరకూ అది సాగుతూనే ఉంటుంది. ఏపీలో కొత్తలో హడావిడి చేసిన ముఖ్యమంత్రి జగన్ కొంతకాలంగా సచివాలయానికి రావడం లేదు. క్యాంపు ఆఫీసు నుంచే పనులు చక్కబెడుతున్నారు. ఇవన్నీ ఉద్యోగుల్లో అలసత్వానికి కారణమవుతున్నాయి. ప్రత్యేకించి ఆంధ్రప్రదేశ్ లో ఆరేడు నెలలుగా జీతాలు ఆలస్యం అవుతున్నాయి. దాంతో ప్రభుత్వం ఒత్తిడికి గురవుతోంది. దీనిని ఆసరా చేసుకుంటూ ఉద్యోగులు నిర్లక్ష్యంగా ఉంటున్నట్లు ముఖ్యమంత్రికి ఫిర్యాదులు అందాయి. నిజానికి రెండు రాష్ట్రాల్లోనూ వేతనాల భారం భారీగా పెరిగిపోయింది. సగటున ప్రభుత్వానికి వస్తున్న ఆదాయంలో అరవై శాతం ఉద్యోగుల జీతభత్యాలు, పింఛన్లకే ఖర్చు పెట్టాల్సి వస్తోంది. ఇక మిగిలిన నిధులు సంక్షేమం పద్దులో పడుతున్నాయి. అభివృద్ధి చేయాలంటే అప్పులు తేవాల్సిందే. ఉద్యోగ సంఘాలు, అధికారులు అంతా ఒకే మాట, ఒకే బాటగా ప్రభుత్వం కళ్లు గప్పుతున్నారనే వాదన వినవస్తోంది. ఐఎఎస్ స్థాయి అధికారులు కూడా విధులను నిర్లక్ష్యం చేయడం ఇటీవలి కాలంలో సర్వసాధారణమై పోయిందని విమర్శలు వస్తున్నాయి. ఏదేమైనా ఇప్పటికైనా ముఖ్యమంత్రుల స్థాయిలో శ్రద్ధ పెట్టి శాఖలవారీ తనిఖీలు నిర్వహించడం అవసరం. అంతేకాకుండా సీఎంలు సెక్రటేరియట్ లకు హాజరవుతుంటే ఉద్యోగులు తప్పనిసరిగా వస్తారు. ముందుగా తాము ఆచరించి చూపించడమే సమస్యకు పరిష్కారం

# బంగారం... మరింత తగ్గుతుందా..?

ముంబై, ఆగష్టు 17, ప్రజాపాలన ప్రతినిధి: గోల్డ్ ధరలు నాలుగు నెలల కనిష్టాలకు పడిపోయాయి. బంగారం రేట్లు పడిన ప్రతీసారి ఇన్వెస్ట్ చేయడానికి ఇది సరియైన టైమా? అని ఆలోచనలో పడతారు ఇన్వెస్టర్లు. లాంగ్ టెర్మ్ కోసం చూసుకుంటే గోల్డ్ ను కొనుక్కోవడం బెటర్ అని ఎనలిస్టులు సలహాయిస్తున్నారు. కానీ, షార్ట్ టెర్మ్ కోసం చూసుకుంటే మాత్రం గోల్డ్ రేట్లు ఇప్పటిలో పెరిగే అవకాశాలు కనిపించడం లేదంటున్నారు. ఇంటర్నేషనల్‌గా, డొమెస్టిక్‌గా చూసుకుంటే గోల్డ్ అవుట్ లుక్ బేరిష్‌గా ఉందని విశ్లేషిస్తున్నారు. ప్రస్తుతం పది గ్రాముల గోల్డ్ రేటు హైదరాబాద్ బులియన్ మార్కెట్‌లో రూ. 48 వేల వద్ద ట్రేడవుతోంది. ఎంసీఎక్స్‌లో గోల్డ్ అక్టోబర్ ఫ్యూచర్స్ రూ. 46,930 వద్ద క్లోజయ్యింది. ఇంటర్నేషనల్ మార్కెట్‌లో ఔన్సు గోల్డ్ 1,781.55 డాలర్ల వద్ద ట్రేడవుతోంది. కిందటి వారంలో యూఎస్ జాబ్స్ డేటా మెరుగ్గా ఉండడంతో గోల్డ్ ధరలు భారీగా క్రాష్ అవ్వడం చూశాం. మేజర్ కరెన్సీలతో పోలిస్తే డాలర్ బలపడడం కూడా బంగారం రేట్లు పడడానికి కారణమయ్యింది. ఈ నెల 9 న గోల్డ్ ఔన్సు ధర 1,720 డాలర్లకు పతనమయ్యింది. కానీ, తాజాగా గోల్డ్ రేట్లు తిరిగి రీబౌండ్ అవుతున్నాయి. కరోనా డెల్టా వేరియంట్ విస్తరిస్తుండడంతో గోల్డ్ రేట్లు తిరిగి పెరుగుతున్నాయి. కానీ, ఈ ట్రెండ్ ఇలానే కొనసాగుతుందా? గోల్డ్ మరింత పెరుగుతుందని ఎనలిస్టులు అనుకోవడం లేదు. దీనికి కొన్ని కారణాలు కూడా చెబుతున్నారు. గోల్డ్ అవుట్ లుక్ నెగెటివ్‌గానే ఉందని బ్రోకరేజి కంపెనీ జియోజిత్ ఫైనాన్షియల్ సర్వీసెస్ పేర్కొంది. గ్లోబల్‌గా ఔన్సు గోల్డ్ రేటు 1,815 డాలర్లకు దిగువన ట్రేడయ్యేంత వరకు గోల్డ్ అవుట్ లుక్ బేరిష్‌గానే ఉంటుందని తెలిపింది. 1, 680 డాలర్లకు పడిపోతే కొనుగోళ్లు పెరగొచ్చని అంచనావేసింది. యూఎస్ ఇన్‌ఫ్లేషన్ పెరుగుతోంది. దీన్ని కట్టడి చేసేందుకు ఫెడ్ వడ్డీ రేట్లను పెంచే అవకాశం ఉందని ఎనలిస్టులు చెబుతున్నారు. ఈ నిర్ణయం డాలర్ బలపడడానికి కారణమవుతుందని, గోల్డ్ రేట్లు పడతాయని అభిప్రాయపడుతున్నారు. ఇండియన్ మార్కెట్‌లో కూడా 10 గ్రాముల గోల్డ్ రేటు నాలుగు నెలల కనిష్టానికి తగ్గి రూ. 45,800 ను తాకడాన్ని చూశాం. గోల్డ్ రేట్లను ఎక్కువగా ప్రభావితం చేసేది ఇంటర్నేషనల్ అంశాలే. ముఖ్యంగా యూఎస్ ఎకనామిక్ డేటా మెరుగ్గా ఉండడం గోల్డ్‌పై నెగెటివ్ ప్రభావాన్ని చూపుతోంది. ట్రెజరీ ఈల్డ్స్ పడినప్పుడు గోల్డ్ కొనుగోళ్ల వైపు ఇన్వెస్టర్లు చూస్తారు. కానీ, నెల రోజుల నుంచి ఈల్డ్స్ తగ్గుతున్నా, గోల్డ్ రేట్లు పెరగలేదు. గోల్డ్‌పై ఇన్వెస్టర్లు నెగెటివ్ సెంటిమెంట్‌తో ఉన్నారనే విషయం అర్థమవుతోందని ఎనలిస్టులు చెబుతున్నారు. ఈ మెటల్ ధరలు కీలక స్థాయిలను చేరుకోలేకపోతే, మరింత పడుతుందని అంచనావేస్తున్నారు. కాగా, బాండ్లపై వచ్చే రిటర్న్‌ను బాండ్ ఈల్డ్ అంటారు. గోల్డ్ రేట్లు గతేడాది పెరగడంలో గోల్డ్ ఎక్స్ఛేంజ్ ట్రేడెడ్ ఫండ్స్ (ఈటీఎఫ్) లు కీలకంగా ఉన్నాయి. వ్యాక్సినేషన్ ప్రాసెస్ వేగంగా జరుగుతుండడం, పశ్చిమ దేశాలు అనుకున్నదానికంటే వేగంగా కరోనా నుంచి రికవరీ అవ్వడం గోల్డ్‌పై నెగెటివ్ ప్రభావాన్ని చూపుతోంది. దీంతో చిన్న ఇన్వెస్టర్ల నుంచి పెద్ద పెద్ద పెన్షన్ ఫండ్స్ వరకు గోల్డ్ ఈటీఎఫ్‌లలో తమ హోల్డింగ్స్‌ను తగ్గించుకుంటున్నాయి. ముఖ్యంగా ఈ ఏడాది జూన్ క్వార్టర్‌లో గోల్డ్ ఈటీఎఫ్‌లలో ఇన్వెస్ట్‌మెంట్లు తగ్గాయి. ఇండియా వంటి దేశాల్లో గోల్డ్ వాడకం ఎక్కువ. కానీ, మన దగ్గర కూడా ఈ ఏడాది గోల్డ్ డిమాండ్ తగ్గింది. దీంతో ఇంపోర్ట్స్ పడిపోయాయి. ఇది గోల్డ్ ధరలు తగ్గడానికి కారణమవుతోంది. గోల్డ్ ఇన్వెస్టర్లకు మంచి లాభాలనే తెచ్చిపెట్టింది. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత నుంచి ఇప్పటి వరకు గోల్డ్ రేట్లు 54,000 శాతం పెరిగాయి. పది గ్రాముల గోల్డ్ రేటు 1947 లో రూ. 88.62 గా ఉంది. ఆదివారం నాటికి హైదరాబాద్ బులియన్ మార్కెట్‌లో ఈ రేటు రూ. 48 వేలకు చేరుకుంది. ఈక్విటీ, బాండ్ వంటి ఇన్వెస్ట్‌మెంట్లు రిస్క్‌గా మారినప్పుడు గోల్డ్ వైపు ఇన్వెస్టర్లు చూస్తుంటారు. ముఖ్యంగా గ్లోబల్ ఫైనాన్షియల్ క్రైసిస్ (ఆర్థిక మాంద్యం) ?2008 తర్వాత నుంచి గోల్డ్ ధరలు ఎక్కువగా పెరిగాయి. 2008 లో 10 గ్రాముల గోల్డ్ రూ. 12,500 గా ఉంది. ఇండియన్స్‌కు ఇష్టమైన ఇన్వెస్ట్‌మెంట్ అసెట్‌గా గోల్డ్ నిలుస్తూ వస్తోందని ఐఐఎఫ్ఎల్ సెక్యూరిటీస్ ఎనలిస్ట్ అనుజ్ గుప్తా అన్నారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి గోల్డ్ కొనడం పెరుగుతూ వచ్చిందన్నారు.

# బాబుల.. మధ్య వివాదాలకు ఫుల్ స్టాప్ ఎప్పుడు..?

తిరుపతి, ఆగష్టు 17, ప్రజాపాలన ప్రతినిధి: సినిమా రంగంలో మోహన్ బాబు తిరుగులేని నటుడు. ఆయన హీరోగా కెరీర్ మొదలెట్టి ఆ తరువాత విలన్ గా అదరగొట్టారు. తిరిగి హీరోగానూ చేసి కలెక్షన్ కింగ్ అనిపించుకున్నారు. అయితే మోహన్ బాబుకు విలన్ గా ఉన్న మోజు క్రేజు వేరు. ఆయన మ్యానరిజంతో పాటు రూటే సేపరేటు. అలాంటి మోహన్ బాబు నా కంటే పెద్ద విలన్ ఒకరు ఉన్నారు అంటున్నారు. ఆయనని మోసం చేసిన టీడీపీ అధినేత చంద్రబాబే అసలైన విలన్ ట. నా కంటే గొప్ప నటుడు చంద్రబాబు అని సొంత మామ ఎన్టీయార్ నాడు సెటైరికల్ గా కితాబు ఇస్తే ఇపుడు మోహన్ బాబు తన కంటే బాబే భలే విలన్ అంటున్నారు. హెరిటేజ్ ఫుడ్స్ పేరు చెబితే చంద్రబాబు పేరు వేరేగా చెప్పనక్కరలేదు. అలా దశాబ్దాలుగా బాబుతో బంధం వేసుకున్న సంస్థ అది. అలాంటి సంస్థ నాది అని మోహన్ బాబు అంటున్నారు అంటే ఆశ్చర్యమే. నిజానికి హెరిటేజ్ ఐడియా నాది పెట్టుబడులు కూడా నావే ఎక్కువ. షేర్లు కూడా నావే అధికమని మోహన్ బాబు తాజాగా ఒక మీడియా ఇంటర్వ్యూలో అసలు గుట్టు విప్పారు. లాభాల బాటలో ఉన్న హెరిటేజ్ నుంచి తనను బలవంతంగా చంద్రబాబు బయటకు వెళ్ళగొట్టారంటూ మోహన్ బాబు ఆక్రోశించారు కూడా. ఒక విధంగా చంద్రబాబు చేసిన మోసాన్ని తాను ఈ రోజుకీ భరించలేకపోతున్నాను అంటూ తెగ బాధపడ్డారు ఆయన. ఇక రాజ్యసభకు ఎంపీగా తనను ఎన్టీయార్ నమ్మి పంపిస్తే చంద్రబాబు దాన్ని రెన్యువల్ చేయలేదని కూడా మోహన్ బాబు వాపోయారు. తాను సమర్ధుడైన నాయకుడిగా బాబు కళ్ళకు కనిపించలేదేమో అంటూ సెటైర్లు వేశారు. రాజకీయంగా తన ఎదుగుదలకు బ్రేకులు వేసి టీడీపీ నుంచి వెళ్ళగొట్టిన ఘనత కూడా చంద్రబాబుదేనటూ ఫ్లాష్ బ్యాక్ ని మరోమారు కళ్ళకు కట్టినట్లుగా చూపించారు. తాను రాజకీయాల పట్ల విసుకు చెందడానికి కూడా ఆ పరిణామాలే కారణమని ఆయన ఆవేదన చెందారు.నిజం చెప్పాలీ అంటే మోహన్ బాబుదీ చంద్రబాబుదీ ఒకే జిల్లా. ఇద్దరూ దగ్గర బంధువులు కూడా. ఇక మోహన్ బాబుకు ఎన్టీయార్ తో పాటు చంద్రబాబు వద్ద కూడా మంచి చనువు ఉంది. అలాంటి చంద్రబాబుతో వైరం రావడం అంటే చిత్రమే. అయితే రాజకీయాలలో శత్రువులు మిత్రులు ఉండరు. కానీ మోహన్ బాబు మాత్రం తన శత్రుత్వం మరచిపోనిదీ ఈ జన్మకు వీడనిదే అంటున్నారు. చంద్రబాబు చేసిన అన్యాయంతోనే తాను టీడీపీ నుంచి వేరుపడ్డానని, మరే పార్టీలో కూడా ఇప్పటిదాకా చేరలేదని



ఆయన అంటున్నారు. ఇక చంద్రబాబు సీఎం కావడానికి తెర వెనక మోహన్ బాబు కూడా ఎంతో కృషి చేశారు. కానీ అవసరం తీరాక బాబు ఆయన్ని పక్కన పెట్టడంతో ఈ కలెక్షన్ కింగ్ ఈ రోజుకీ దాన్ని జీర్ణించుకోలేకపోతున్నారు. మొత్తానికి ఇద్దరు బాబులూ ఏడు పదుల వయసు దాటేశారు. సినీ రంగాన లబ్ద ప్రతిష్టుడిగా మోహన్ బాబు ఉంటే రాజకీయాల్లో రాటుదేలారు చంద్రబాబు. కానీ జీవిత చరమాంకంలో కూడా ఇలా శత్రువులుగా ఉండడం సాటివారికి కూడా ఆశ్చర్యం కలిగిస్తోంది. మోహన్ బాబు ముక్కుసూటి తనం వల్లనే ఇద్దరూ కలవలేకపోతున్నారు అన్న మాట అయితే ఉంది.

# రెండు సామాజిక వర్గాలకు వెన్ను దన్ను

విజయవాడ, ఆగష్టు 17, ప్రజాపాలన ప్రతినిధి: ఏపీలో కమ్మలు ఒక విధంగా చెప్పాలంటే కొంత కలవరంతోనే ఉన్నారనుకోవాలి. నాలుగు దశాబ్దాలుగా తెలుగుదేశం చల్లని నీడలో అన్ని విధాలుగా ఎదిగిన వారికి ఇపుడు చుక్కలు కనిపిస్తున్నాయి. లెక్కలు తేలుస్తామంటూ జగన్ సర్కార్ దూకుడు చేస్తోంది. గత రెండున్నర ఏళ్ల వైసీపీ పాలనలో కమ్మలు టార్గెట్ అవుతున్నారు అన్న బాధ అయితే ఆ సామాజిక వర్గంలో ఉంది. ఇక తెలుగుదేశం పార్టీని తప్పనిసరిగా నమ్ముకుంటున్నా కూడా వేరే ఇతర మార్గాల కోసం కూడా కమ్మలు అన్వేషిస్తున్నారు.ఏపీలో కమ్మలు టీడీపీ మీద ఒక విధంగా అపనమ్మకంతోనే ఉన్నారు. చంద్రబాబుకు అవుట్ రేట్ గా మద్దతు ఇచ్చినా 2024 ఎన్నికల్లో టీడీపీ అధికారంలోకి వస్తుందా అన్న చింత అయితే ఉంది. ఇక లోకేష్ మీద వారికి పెద్దగా ఆశలు అయితే లేవు. అందుకే జూనియర్ ఎన్టీయార్ కోసం రాయబేరాలు పై స్థాయిలో జరుగుతున్నాయని అంటున్నారు. ఇవన్నీ ఇలా ఉండగా పవన్ కళ్యాణ్ తాజాగా స్వాతంత్ర దినోత్సవ వేళ చేసిన కామెంట్స్ కమ్మలకు గట్టి భరోసా ఇచ్చినట్లుగా ఉందని అంటున్నారు. ఒక సామాజిక వర్గాన్ని కోరి టార్గెట్ చేయడం మంచిది కాదు అంటూ ఆయన జగన్ కి నేరుగానే హెచ్చరికలు పంపించారు.రాజకీయ కక్షలను పాలనలో చూపించి శిక్షలు విధించడం మంచి పరిణామం కాదని కూడా పవన్ కళ్యాణ్ అంటున్నారు.

ఆ విధంగా ఆయన చేసిన ప్రకటన కమ్మలకు పూర్తి స్వాంతన చేకూర్చింది అనే చెబుతున్నారు. కమ్మలు కోరుకునేది కూడా ఇదే. జనంలో విశేష ఆదరణ ఉన్న పవన్ కళ్యాణ్ లాంటి వారు తమకు అండగా ఉంటే రేపటి రోజున రాజకీయంగా మళ్ళీ అద్భుతాలు జరుగుతాయని కూడా వారు అంచనా వేస్తున్నారు. పవన్ సైతం తన రాజకీయాన్ని కేవలం కాపుల వద్దనే ఆపేసి కుల నాయకుడిగా మిగిలిపోదలచుకోలేదు అంటున్నారు. పైగా కమ్మ కాపు కాంబో కోసం ఆయన గట్టిగానే కృషి చేస్తున్నారు అని చెబుతున్నారు.ఏపీలో కమ్మలు, కాపుల మధ్య సామరస్యం ఉంటే 2014 నాటి ఎన్నికల ఫలితాలే 2024లో కూడా రిపీట్ అవుతాయని అంటున్నారు. పవన్ కమ్మల విషయంలో ఇలా వెనకేసుకురావడం వెనక వ్యూహం కూడా అదేనని అంటున్నారు. కమ్మలు కాపుల మధ్య స్నేహ బంధం గట్టిగా ఉంటే రేపటి రోజున టీడీపీ జనసేన పొత్తులు కూడా పూర్తిగా సక్సెస్ అవుతాయని కూడా భావిస్తున్నారు. పవన్ కళ్యాణ్ తన పక్కన కమ్మ సామాజిక వర్గానికి చెందిన నాదెండ్ల మనోహర్ ని ఉంచుకోవడం వెనక కూడా అంతరార్థం ఇదేనని అంటున్నారు. ఇక టీడీపీతో పవన్ చేయి కలిపేందుకు ఈ ప్రకటన తొలి మెట్టుగా కూడా భావిస్తున్నారు. మొత్తానికి రేపటి రోజున టీడీపీతో వెళ్ళినా ఫ్యూచర్ లో ఆ సామాజిక వర్గం మద్దతు దండీగా తనకే దక్కేలా పవన్ ఇప్పటి నుంచే కసరత్తు చేస్తున్నారు అంటున్నారు. చూడాలి మరి ఈ కాంబోను జగన్ ఎలా తట్టుకుని ముందుకు సాగుతారో.

# విశాఖకు మరో ఉపద్రవమా..?

విశాఖపట్టణం, ఆగష్టు 17, ప్రజాపాలన ప్రతినిధి: విశాఖపట్నం ఆసియా ఖండంలోనే వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రాంతం. స్మార్ట్ సిటీ అని దానికి పేరు. ఇక జగన్ సర్కార్ అయితే విశాఖను పాలనా రాజధానిగా కూడా ప్రతిపాదిస్తూ చట్టం చేసింది. అది ప్రస్తుతం న్యాయ సమీక్షలో ఉంది. ఇవన్నీ పక్కన పెడితే విశాఖకు పెను ముప్పు అంటూ తరచూ వార్తలు రావడం జిల్లా వాసులను కలవరపెట్టే అంశంగా ఉంది. ఇందులో శాస్త్రీయత ఎంత ఉందో అన్నది పక్కన పెడితే దానికి మించి రాజకీయమే ఉందని మేధావులు కూడా అనుమానిస్తున్నారు. విశాఖను రాజధానిగా ఎపుడైతే ప్రకటించారో నాటి నుంచి ఈ నగరం భద్రత మీద నీలినీడలు కమ్ముకునేలా వరసబెట్టి వార్తలు వస్తున్నాయి.విశాఖ దేశంలోని అతి ముఖ్య నగరం. ప్రగతి బాటన సాగుతున్న ప్రాంతం. ఈ నగరానికి ముప్పు ఉందని తాజాగా అమెరికాలోని నాసా పరిశోధనలు వెల్లడించాయి. కేవలం విశాఖ మాత్రమే కాదు, ముంబై, చెన్నై, కొచ్చి వంటి పన్నెండు భారతీయ నగరాలకు ముప్పు ఉందని కూడా లెక్క తేల్చారు. అంతే కాదు ఆసియా ఖండంలోని చాలా తీర ప్రాంత నగరాలకు కూడా ఈ ఉపద్రవం పొంచి ఉందని కూడా హెచ్చరించారు. ఇదంతా ఎపుడూ అంటే మరో ఎనభై నుంచి వందేళ్ల లోపు. మరి అప్పటికి కూడా తగిన చర్యలు తీసుకోకపోతేనే ఇలాంటివి ముంచుకొస్తాయని అంటున్నారు. అది కూడా మొత్తం నగరాలకు నగరాలు మునగవు, కొన్ని ముందు ప్రాంతాలు సముద్ర నీటి మట్టం ఎత్తు పెరగడం వల్ల మునుగుతాయని అంటున్నారు.ఏపీలో ఈ రోజుకూ చెప్పుకోదగిన నగరం విశాఖ తప్ప మరేమీ లేదు. అలాంటి నగరం మీద బురద జల్లడానికి ఒక రాజకీయ పార్టీకి అనుకూలంగా ఉండే మీడియా అతి ఉత్సాహం చూపుతోందని విమర్శలు అయితే ఉన్నాయి. విశాఖ పారిశ్రామిక నగరం. మరి రసాయన పరిశ్రమలు ఉంటాయి. వాటి వల్ల ఇబ్బంది వచ్చి ఏ క్షణాన అయినా భస్మీపటలం అయిపోతుందని వార్తలు వండుతారు. సముద్రపు ఒడ్డున సిటీ ఉంది కాబట్టి సాగర గర్భంలో భూ కంపం వచ్చి సిటీ కొట్టుకుపోతుందని కూడా అంటారు. విశాఖకు సునామీ ప్రమాదం అంటారు. మరి అభివృద్ధి



మాటున కొన్ని విపత్తులు కూడా ఉంటాయి. వాటిని సరిచేసుకోవాలి. దానికి తగిన మేనేజ్మెంట్ ని రూపొందించుకోవాలి. అంతే తప్ప మునిగిపోతుందని విష ప్రచారం చేయడం ఎంతవరకూ మంచిది అన్న మాట అయితే ఉంది.విశాఖ అయితే ఇంకా రాజధాని అవలేదు, కాబట్టి మునిగే సిటీకి రాజసం ఎందుకు అంటూ ఒక సెక్షన్ ఆఫ్ మీడియా రాతలు రాస్తోంది. మరి ముంబై, చెన్నై రాజధానులే కదా. అవి మునిగిపోతాయి అంటే ఇప్పటికిపుడు రాజధానులను మార్చేస్తారా. ప్రకృతి విపత్తుల నుంచి తగిన రక్షణకు ఎప్పటికపుడు చర్యలు చేపట్టడం ద్వారా అధిగమించవచ్చు. మరో వందేళ్లలో ఉపద్రవం జరగబోతోంది అని విశాఖను ఖాళీ చేయించే విధంగా భయానకమైన పరిస్థితి సృష్టిస్తే అది రాజకీయంగా బాగుంటుందేమో కానీ ఆంధ్రా భవిష్యత్తుకు మేలు చేసే విషయమేనా అన్నది కూడా ఆలోచించాలి కదా అంటున్నారు మేధావులు. మొత్తానికి విశాఖ రాజధాని అని చెప్పకపోతే ఏ చిక్కూ ఉండేది కాదు కదా అన్నది సగటు జనం మనోగతంగా ఉంది.



# 'అఖండ' తర్వాత డేట్ ఫిక్స్ చేసిన బాలయ్య



నందమూరి బాలకృష్ణ అఖండ సినిమా షూటింగ్ దాదాపుగా ముగిసింది. బోయపాటి.. బాలయ్యల కాంబోలో రూపొందుతున్న అఖండ సినిమా చిత్రీకరణ ముగింపు దశకు వచ్చిన నేపథ్యంలో విడుదల తేదీ విషయమై అభిమానులు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. కాని ఇప్పట్లో అఖండ విడుదల తేదీపై ఒక స్పష్టత వచ్చేలా లేదు అంటూ ఇండస్ట్రీ వర్గాల్లో టాక్ వినిపిస్తుంది. ఆర్ ఆర్ ఆర్ సినిమా విడుదల లేకుంటే దసరా సీజన్ లో ఈ సినిమా వస్తుందేమో అంటూ నెటిజన్స్ మరియు ఇండస్ట్రీ వర్గాల వారు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. అఖండ సినిమా విడుదల విషయంలో స్పష్టత రావడానికి కాస్త సమయం పట్టే అవకాశం ఉంది. ఈ లోపు గోపీచంద్ మలినేని దర్శకత్వంలో సినిమాను బాలయ్య పట్టాలెక్కించేందుకు సిద్దం అవుతున్నట్లుగా సమాచారం అందుతోంది. ఇప్పటికే వీరి కాంబో మూవీ అధికారిక ప్రకటన వచ్చేసింది. సినిమాకు సంబంధించిన మరో ఆసక్తికర విషయం ఒకటి బయటకు వచ్చింది. ఈ సినిమా షూటింగ్ ను అక్టోబర్ 1 న పట్టాలెక్కించే అవకాశం ఉందని తెలుస్తోంది. షూటింగ్ కు సంబంధించి ఇప్పటికే ఏర్పాట్లు చేస్తున్నారు. అక్టోబర్ లో షూటింగ్ ను మొదలు పెట్టి కేవలం నాలుగు నెలల్లోనే షూటింగ్ ను ముగించేయాలని గోపీచంద్ మలినేని భావిస్తున్నాడట. ఈ సినిమా కోసం ఒక రియల్ లైఫ్ సంఘటనను తీసుకున్నట్లుగా తెలుస్తోంది. ఈ ఏడాది ఆరంభంలో వచ్చిన క్రాక్ సినిమా ను కూడా రియల్ లైఫ్ సంఘటనల ఆధారంగా దర్శకుడు గోపీచంద్ మలినేని తెరకెక్కించిన విషయం తెల్సిందే. అందుకే ఈసారి కూడా తప్పకుండా గోపీచంద్ మలినేని తనదైన యాక్షన్ మాస్ సినిమా ను బాలయ్య తో తెరకెక్కించడం ఖాయం అంటూ అభిమానులు నమ్మకంగా ఉన్నారు. గోపీచంద్ మలినేని కాంబోలో ఇప్పటికే బాలయ్య సినిమా రావాల్సి ఉన్నా కూడా కొన్ని కారణాల వల్ల ఆలస్యం అయ్యింది. ఎట్టకేలకు వచ్చిన ఆఫర్ ను దర్శకుడు వినియోగించుకోవాలి. క్రాక్ సక్సెస్ తర్వాత గోపీచంద్ మలినేని నుండి మంచి క్రేజ్ ఉన్న సినిమా రాబోతున్న నేపథ్యంలో అంతా కూడా ఆసక్తి గా ఎదురు చూస్తున్నారు. బాలయ్య ఇమేజ్ కు తగ్గట్లుగా మంచి కథను దర్శకుడు రెడీ చేశాడు. బాలయ్య కు అఖండతో మునుపటి వైభవం రాబోతుంది. వరుసగా ఫ్లాప్ లు పడ్డ నేపథ్యంలో ఆయన కాస్త కథల విషయంలో శ్రద్ద పెట్టి మంచి కథలు ఎంపిక చేస్తున్నాడు. అఖండ తర్వాత గోపీచంద్ మలినేని దర్శకత్వంలో ఒక మంచి యాక్షన్ ఎంటర్ టైనర్ ను చేయబోతున్నాడు. ఆ వెంటనే అనీల్ రావిపూడి దర్శకత్వంలో కూడా బాలయ్య సినిమాను చేయబోతున్న విషయం తెల్సిందే. వీరిద్దరి కాంబోలో రావాల్సిన సినిమాను కొన్ని కారణాల వల్ల కొన్నాళ్లుగా వాయిదా వేస్తూ వస్తున్నారు. ఎట్టకేలకు ఎఫ్ 3 తర్వాత అనీల్ రావిపూడి చేయాల్సిన సినిమా బాలయ్య తో అనే క్లారిటీ వచ్చేసింది. వచ్చే ఏడాదిలోనే సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకు వచ్చేలా అనీల్ రావిపూడి ప్లాన్ చేస్తున్నాడు. బాలకృష్ణ అఖండ సినిమా విడుదల అయిన తర్వాత బ్యాక్ టు బ్యాక్ భారీ యాక్షన్ ఎంటర్ టైన్ మెంట్ సినిమాలు ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాయి. బాలయ్య ఏడాదికి రెండు మూడు సినిమాలు అన్నట్లుగా వరుసగా సినిమాలకు కమిట్ అవుతూనే ఉన్నాడు. అనీల్ రావిపూడి సినిమా తర్వాత మోక్షజ్ఞతో కలిసి ఆదిత్య 369 సీక్వెల్ ను చేయబోతున్నట్లుగా స్వయంగా బాలయ్య ప్రకటించాడు. మొత్తానికి నందమూరి అభిమానులకు ఊపిరి మెసలకుండా బ్యాక్ టు బ్యాక్ ఎంటర్ టైన్ మెంట్ ను బాలయ్య ఇవ్వనున్నాడు. హీరోగా నటించడంతో పాటు ఆదిత్య 369 సీక్వెల్ కు స్వయంగా దర్శకత్వం వహించబోతున్నాడట.

# వెటరన్ నటి టబుని ఫాలో అవుతున్న మిల్కీ



వెటరన్ స్టార్ టబుని షాడోలా ఫాలో చేస్తోంది ఎవరు?... జాతీయ ఉత్తమ నటినే టార్గెట్ చేస్తోందా ఆ షాడో? అంటే వివరాల్లోకి వెళ్లాలి. టాలీవుడ్ లో వెటరన్ హీరోయిన్ టబు చేసింది కొన్ని సినిమాలే అయినా తనదైన మార్క్ వేసి బాలీవుడ్ లో స్థిరపడిన సంగతి తెలిసిందే. తెలుగులోనూ అగ్ర నాయికగా సుపరిచితం. తెలుగు ప్రేక్షకుల గుండెల్లో టబుకి ఉన్న ప్రేమాప్యాయతలు గుర్తింపు ఎంతో ప్రత్యేకమైనవి. నాగార్జున- చిరంజీవి- వెంకటేష్- బాలకృష్ణ లాంటి అగ్ర హీరోల సరసన నటించి ప్రత్యేకమైన స్థానాన్ని సంపాదించుకున్నారు. అందుకే ఇప్పటికీ టబు తెలుగు ప్రేక్షకులకు టచ్ లోనే ఉంటున్నారు. వచ్చిన ఏ అవకాశాన్ని విడిచిపెట్టరు. చిన్న సినిమా.. పెద్ద సినిమా అనే బేధం లేకుండా మంచి పాత్ర అయితే నటిస్తున్నారు. దాదాపు పదేళ్ల తర్వాత మళ్లీ తెలుగులో అలవైకుంఠపురములో చిత్రంతో కంబ్యాక్ అయిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో తెలుగులోనే కాకుండా ఇతర భాషలైన మలయాళ సినిమాలపైనా దృష్టి పెట్టి పని చేస్తున్నారు. ఓ నటి సెకండ్ ఇన్నింగ్స్ లో మూడు భాషలపై ఫోకస్ చేయడం అంటే చిన్న విషయం కాదు. కానీ టబు వాటిని పక్కా ప్రణాళికాబద్ధంగా ప్లాన్ చేసుకుని ముందుకు సాగుతున్నారు. ఆ రకంగా సినిమాల పట్ల తనకున్న ఫ్యాషన్ ని చాటి చెబుతున్నారు. టబులానే అదే మార్గంలో వెళ్తానంటూ మిల్కీబ్యూటీ తమన్నా కూడా చాలాసార్లు మీడియా ఇంటర్వ్యూల్లో వెల్లడించిన సంగతి తెలిసిందే. తమన్నా కూడా టబులానే పక్కా ప్లాన్ తోనే ముందుకెళ్తున్నట్లు తన ప్లానింగ్ చూస్తే అర్థమవుతుంది. అవకాశాలు వచ్చినంత కాలం హీరోయిన్ గా సత్తా చాటుతున్న తమన్నా అటుపై ఎంతమాత్రం ఆలస్యం చేయకుండా ఐటమ్ గాళ్ గానూ ఫోకస్ అయ్యే ప్రయత్నం చేసిన సంగతి తెలిసిందే. కెరీర్ పీక్స్ లో ఉన్న సమయంలో ఐటమ్ పాటల్లో నర్తించి తనలో మరో కోణాన్ని కూడా నటవృత్తిలో భాగంగా బయటకు తెచ్చింది. ప్రస్తుతం యూత్ స్టార్ నితిన్ నటిస్తున్న మాస్ట్రో సినిమాతో క్యారెక్టర్ ఆర్టిస్ట్ గాను ఎంట్రీ ఇస్తోంది.


అలాగే మెగాస్టార్ సరసన సైరా లాంటి పాన్ ఇండియా చిత్రంలో నటించిన తమన్నా.. తదుపరి మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ నటిస్తున్న 15వ చిత్రం లోనూ నటించనుంది. ఇది కూడా పాన్ ఇండియా మూవీ. ఇందులో తనలోని విలనీని కూడా ఆవిష్కరించనుంది. శంకర్ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రంలో మిల్కీబ్యూటీ విలన్ గా కనపించనుంది. అటు బుల్లి తెరపై మాస్టర్ చెఫ్ అనే తెలుగు ప్రోగ్రామ్ కి హోస్ట్ గాను వ్యవహరిస్తూ అలరిస్తోంది. తమన్నా ఇలా తనవైపు వచ్చిన ఏ అవకాశాన్ని వదిలిపెట్టకుండా ముందుకు వెళ్లడం తన పట్టుదలకు నిదర్శనం అని చెప్పాలి. తన ఫేవరెట్ నటి టబు స్ఫూర్తితో మిల్కీ చేస్తున్న ప్రయత్నాలను ప్రశంసించాలి. మునుముందు జాతీయ ఉత్తమ నటి టబు లా గొప్ప అవార్డులు రివార్డులు కూడా తమన్నా కి దక్కాలని ఆ స్థాయి ఎంపికలతో దూసుకెళ్లాలని ఆకాంక్షిద్దాం.

# రెండవ 'ఉప్పెన' పై ఇంట్రెస్టింగ్ అప్డేట్



మెగా హీరో వైష్ణవ్ తేజ్ ఉప్పెన సినిమాతో హీరోగా ఒక్కసారిగా స్టార్ డం దక్కించుకున్నాడు. మొదటి సినిమాతోనే వైష్ణవ్ తేజ్ మంచి విజయాన్ని సొంతం చేసుకున్న కారణంగా ఆయన తదుపరి సినిమా కోసం అభిమానులు మరియు ప్రేక్షకులు చాలా ఇంట్రెస్ట్ గా ఎదురు చూస్తున్నాడు. చాలా నెలల క్రితమే క్రిష్ దర్శకత్వంలో వైష్ణవ్ తేజ్ రెండవ సినిమా పూర్తి అయ్యింది. వైష్ణవ్ తేజ్ సినిమా చిత్రీకరణ మొదలు పెట్టినప్పటి నుండి కరోనా కేసులు విపరీతంగా పెరిగినా కూడా క్రిష్ మాత్రం జాగ్రత్తలు తీసుకుంటూ ఆ సినిమాను పూర్తి చేశాడు. పూర్తిగా అటవి ప్రాంతంలో ఉండే ఈ సినిమా ను కొండ పొలం అనే ఒక ప్రముఖ నవల ఆధారంగా తెరకెక్కించడం జరిగింది. ఈ సినిమాలో వైష్ణవ్ తేజ్ తో పాటు రకుల్ ప్రీత్ సింగ్ నటించింది. వీరిద్దరి మద్య సినిమాలో ఎలాంటి సంబంధం ఉంటుంది.. ఇద్దరు మద్య లవ్ కమ్ రొమాంటిక్ సన్నివేశాలు ఉంటాయా అనేది క్లారిటీ రావాల్సి ఉంది. ఈ సినిమాను క్రిష్ తన సన్నిహితులతో హోమ్ బ్యానర్ లో నిర్మించాడు. ఓటీటీ కోసం ఈ సినిమాను నిర్మించినట్లుగా మొదట వార్తలు వచ్చాయి. కాని ఇప్పటి వరకు విడుదల చేయక పోవడం వల్ల సినిమాను థియేటర్ల ద్వారానే విడుదల చేయాలని భావిస్తున్నట్లుగా క్లారిటీ వచ్చింది. తాజాగా ఈ సినిమా విషయమై మరో విషయం స్పష్టత వచ్చింది. విశ్వసనీయంగా అందుతున్న సమాచారం ప్రకారం ఈ సినిమా ను అక్టోబర్ 8న విడుదల చేసేలా ప్లాన్ చేశారట. సినిమాకు సంబంధించిన షూటింగ్ కార్యక్రమాలు జరుగుతున్న సమయంలోనే పోస్ట్ ప్రొడక్షన్ వర్క్ కూడా దాదాపుగా ముగిసింది. సినిమా మొదటి కాపీ రెడీ అయ్యిందని.. కాని విడుదల కోసం మంచి సమయంను చూస్తున్న మేకర్స్ అక్టోబర్ లో విడుదల చేయాలనే నిర్ణయానికి వచ్చారు. వచ్చే నెలలో సినిమాకు సంబంధించిన ప్రమోషనల్ కార్యక్రమాలను నిర్వహించబోతున్నారు. విశ్వసనీయంగా అందుతున్న సమాచారం ప్రకారం వైష్ణవ్ తేజ్ ను దర్శకుడు క్రిష్ చాలా విభిన్నంగా అందరి దృష్టిని ఆకర్షించేలా చూపించాడు. రకుల్ ప్రీత్ సింగ్ ను కూడా ఈ సినిమాలో విభిన్నమైన గెటప్ లో క్రిష్ చూపించబోతున్నాడట.

# పాత సినిమాపై కొత్తగా వివాదం




ఆర్య ప్రధాన పాత్రలో పా రంజిత్ దర్శకత్వంలో రూపొందిన 'సార్పట్ట పరంపర' సినిమా థియేటర్లు ఓపెన్ లేని కారణంగా ఓటీటీ ద్వారా డైరెక్ట్ రిలీజ్ అయిన విషయం తెల్సిందే. భారీ అంచనాలున్న సార్పట్ట పరంపర అమెజాన్ లో విడుదల అయిన సమయంలో మంచి స్పందన వచ్చింది. తమిళంతో పాటు తెలుగు లో కూడా ఈ సినిమాకు మంచి స్పందన వచ్చింది. తమిళ సాంప్రదాయ ఆటను విభిన్నంగా చూపించడంతో పాటు అందరి దృష్టిని ఆకర్షించేలా మంచి కాన్సెప్ట్ తో సినిమాను తెరకెక్కించడం జరిగింది. ఈ సినిమాలో బాక్సింగ్ ప్రధానంగా కథ సాగుతుంది. సినిమాలో కాస్త రాజకీయ రంగును కూడా పులమడం జరిగింది. సినిమా విడుదల అయ్యి వారాలు గడిచి పాత సినిమా అయ్యింది. ఇలాంటి సమయంలో ఇప్పుడు అన్నాడీఎంకే నాయకుడు డి జయకుమార్ అసంతృప్తి వ్యక్తం చేశాడు. ఈ సినిమాలో ఎంజీఆర్ ను తప్పుగా చూపించారని.. సార్పట్ట సినిమా యూనిట్ సభ్యులు ఈ విషయంలో వివరణ ఇవ్వాల్సిందే అంటూ నోటీసులు పంపించారు. చిత్రంలోని పలు సన్నివేశాల్లో ఎంజీఆర్ ను తప్పుడు ఉద్దేశ్యాలతో చూపించి రాజకీయంగా ఆయనకు తప్పుడు పేరు వచ్చేలా చేశారంటూ ఆయన ఆరోపించాడు. అన్నాడీఎంకే నాయకుడు అయిన ఎంజీఆర్ ఎన్నో క్రీడా కార్యక్రమాలను తన హయాంలో నిర్వహించారని జయకుమార్ అన్నాడు. ఎంజీఆర్ నిజమైన క్రీడాకారుడు. మహ్మద్ అలీ వంటి గొప్ప బాక్సర్లను తీసుకు వచ్చి రాష్ట్రంలో బాక్సింగ్ క్రీడకు మంచి పేరు తెచ్చి పెట్టాడు. సీనియర్ లుగా ఇప్పుడు మంచి పేరు దక్కించుకున్న ఎంతో మందికి ఫిట్ నెస్ విషయంలో ట్రైనింగ్ ఇవ్వడంతో పాటు ఎంతో మందిని ప్రోత్సహించి మంచి భవిష్యత్తును అందించాడు. అలాంటి వ్యక్తి ని ఈ సినిమాలో తప్పుగా చూపించే ప్రయత్నం చేశారు అంటూ అసంతృప్తిని ఆయన వ్యక్తం చేశాడు. ఈ విషయమై చిత్ర యూనిట్ సభ్యులు స్పందించకుంటే చర్యలు తీసుకుంటానంటూ హెచ్చరించాడు.

# వెడ్డింగ్ డే.. గుండెను కదిలించిన కపూర్ డాటర్ నోట్



బాలీవుడ్ స్టార్ హీరో అనీల్ కపూర్ వారసురాలు రియా కపూర్ వివాహ వేడుక నుంచి ఫోటోల బంచ్ అంతర్జాలంలో వైరల్ గా మారింది. ఇందులో ఒక ఛాయాచిత్రం ప్రత్యేకించి వైరల్ గా మారింది. సోమవారం తన అధికారిక ఇన్ స్టాగ్రామ్ ఖాతాలో తన భర్త కరణ్ బూలానీతో మొదటి వివాహ చిత్రాన్ని రియా కపూర్ పంచుకుంది. తన భర్తకు హృదయపూర్వక నోట్ కూడా రాసింది. బెస్ట్ ఫ్రెండ్ అంటూ తన భర్త గురించి పరిచయం చేసింది. ఆగస్టు 14 శనివారం కపూర్ ల జుహు ఇంటిలో ఒక ప్రైవేట్ వేడుకలో ఈ జంట వివాహం జరిగింది. భాగస్వామితో రియా ఫోటో చాలా ప్రత్యేకంగా ఆకర్షించింది. ఇది సాంప్రదాయక పంథాలో సాగిన సింపుల్ వెడ్డింగ్. ఇక పెళ్లి కూతురు దుస్తుల్లో రియా ఎంతో అందంగా కనిపించింది. అలాగే ఈ ఫోటోలో తన భర్త కరణ్ రియా వేలుకి ఉంగరం తొడుగుతుండడం కనిపించింది. ఫోటోకి రాసిన శీర్షికలో రియా తన మనసులోని భావాలను వ్యక్తపరుస్తూ ప్రేమపూర్వకంగా ఇలా పేర్కొంది. 12 సంవత్సరాల తరువాత మీరు నా బెస్ట్ ఫ్రెండ్ .. అత్యుత్తమ వ్యక్తి కాబట్టి నేను భయపడకూడదు లేదా బాధపడకూడదు. కానీ నేను ఏడుస్తూ కదిలిపోయాను.. కడుపు తిప్పింది.. అని ఎమోషన్ అయ్యారు రియా. నా తల్లితండ్రులు నిద్రపోయే ముందు రాత్రి 11 గంటలకు జుహు ఇంటికి రావాల్సిన అమ్మాయిని నేను.. ఇప్పటి వరకు మాత్రమే ఇలా.. మేము ఒక కుటుంబానికి దగ్గరయ్యాం. మా జీవితంలో చాలా ప్రేమలు ఉన్నాయి ...అని ఎమోషనల్ నోట్ రాశారు. అనిల్- సునీతా కపూర్ దంపతులు సహా రియా తోబుట్టువులు సోనమ్ - హర్షవర్ధన్ .. భర్త కరణ్ ఈ పోస్ట్ కు ట్యాగ్ చేసి ఉన్నారు. రియా తన సోదరి సోనమ్ తో కలిసి పలు ఫ్యాషన్ బ్రాండ్ల వ్యాపారంలో ఉన్నారు. ప్రఖ్యాత మైంత్రకు వీరు ప్రమోషన్ చేసిన సంగతి తెలిసిందే.






Printed,Published & Owned by: Sajja Dhananjaya Sarath, Printing at :SEHASAI PRINTERS, D. 3-88, CHANRA TEATRE, GOSALA MAIN ROAD PENAMALURU MANDAL, DIST KRISHNA , ANDHRAPRADESH.,Published at H.No. 5+-61-3,Rajendra Nagar,Seetham peta, Visakha patnam-16,Andhrapradesh,India. Editor: Sajja Dhananjaya Sarath. RNI:APTEL/2008/25531,Permitted for posting under concession rates of postage, Postal Registration No. VJ/189/2017-19,Email.editor.prajapalana@gmail.com